ఏప్రిల్ విడుదల



అతి త్వరలో!
విఠల్ ప్రొడక్షన్స్ వారి
నవగ్రహ
పూజా మహిమ
పూర్ణా రిలీజ్
నిర్మాత-దర్శకుడు: విఠలాచార్య
ARANG

కాగడా

సంపుటి 1 | ఏప్రిల్-1964 | సంచిక 10

డేంజర్ లైట్

తెలుగు సినిమా పరిశ్రమకే కాదు యావద్భారత సినీమారంగానికీ కూడా 1963 ఒక కనువిప్పు. సినిమా పరిశ్రమ పోయే తీరునూ దారినీ స్పష్టంగా పసిగట్టి బుగ్గగిల్లి జోలపాడి హెచ్చరించింది యీ సంవత్సరం ప్రభుత్వం. అభ్యుదయ చిత్రాలూ-జాతి ప్రయోజనాన్ని సాధించగల చిత్రాలూ రావాలనీ-అవసరమనీ-అందుకు పారిశ్రామికులు ముందడుగు వెయ్యాలనీ పదే పదే హెచ్చరించారు ప్రజా-ప్రభుత్వాలూ. కాని ఎక్కడ చూసినా పుక్కిటి పురాణాలూ కాకమ్మ కథలూ అబ్బాయీ అమ్మాయిల చచ్చు చెత్త సెక్సు చిత్రాలే వచ్చాయి. పారిశ్రామికుల్ని వాళ్ళ చేతితోనే వాళ్ళ నెత్తి బాదుకునేలా చెయ్యాలనుకుందోయేమో ప్రభుత్వం యీసారి పూర్తి పౌరాణికాలకూ పాత చారిత్ర్యకాలకే కొంతలో కొంత విలువిచ్చి రాష్ట్రపతి బహుమానాల్ని ముట్టజెప్ప ప్రకటించింది. ముట్టచెబుతోంది.

1963 ఉత్తమ చిత్రాల ఎన్నికలో వచ్చిన యీ మార్పు పారిశ్రామికులలో ఒక విధమైన సంచలనానికీ మొత్తుకోళ్ళకూ కారణం కాగా ''ప్రభుత్వం తగువిధంగా బుద్ధి చెప్పింది'' అని కూడా అనిపించక తప్పదు సదసద్వివేచనాపరులకూ విమర్శకులకూ. రాజ్యంపిక్చర్సువారి నర్తనశాల 1963కు ఆలిండియా ద్వితీయ బహుమానాన్ని ఆర్థిక పారితోషికాన్నికూడా పొందింది. అలాగే లవకుశకు ప్రాంతీయ బహుమానం, మూగ మనసులకూ, జక్కన్నకూ యోగ్యతాపత్రాలూ లభించాయి. యీ ఎన్నికల సలహాదారులూ ప్రభుత్వమూకూడా పారిశ్రామికుల్లో ఏర్పడగల అసంతృప్తినీ సంచలనాన్నీ వూహించకుండా ఎన్నిక జరిపివుండరు. ఈ విధంగానైనా సినిమా పరిశ్రమకు కొంత హితవు గరపాలన్నదే వారి దృక్పథమై వుంటుందని వూహించడం బేసబబు కాదు.

ఏవిధమైన ప్రభుత్వాదరణా బహుమానాలూ లేని రోజుల్లో దేశంలో ఎన్నో

సముజ్వల సందేశాత్మక చిత్రాలు వచ్చేవి. తెలుగు పరిశ్రమ ఆ రోజుల్లో మొత్తం భారత దేశానికే ఆదర్శంగా గలిగింది. ముందడుగు వేయించింది. ప్రజా సమస్యలెరిగిన అభ్యుదయ భావుకులయిన నిర్మాతలూ దర్శకులూ ఆవేశపరులూ వుండేవారు ఆ రోజుల్లో. అంటరానితనం పైశాచిక నృత్యం చేసే రోజుల్లో వీరోచితంగా 'మాలపిల్లను' విడుదల చేసిన నిర్మాతలూ, జమీందారీ తత్వం విశృంఖల విహారం చేసే రోజుల్లో రైతు బిడ్డవంటి విప్లవాత్మక చిత్రాల్ని తీసిన నిర్మాతలూ, వీరేశలింగం ఉద్యమాన్ని బలపరుస్తూ మళ్ళీ పెళ్ళి, సుమంగళి వంటి చిత్రాల్ని తీసి ప్రజల్ని మేల్కొల్పిన నిర్మాతలూ యీరోజున పరిశ్రమలో కలికానికైనా కనిపిస్తున్నారా? జాతిప్రయోజనాల్ని తీర్చి దిద్దగల విప్లవాత్మక భావుకులూ భావాలూ ఆనాటితోనే అంతరించి పోయాయా? ఈనాడు ఆ మాత్రం మగతనం కలవాళ్ళూ, అలాటి సమస్యలూ లేవా? రానురాను పారిశ్రామికులలోనూ—వారి వ్యాపార దృక్పథంలోనూ వచ్చిన అనుసరణ – అల్పాభిరుచులు – కొంతమంది నియంతృత్వాలూ, తారల గిరాకీలు యీ పరిణామాలకు కొంత కారణ మనుకోవచ్చునేమో గాని పూర్తిగా యివే కారణాలని మాత్రం అనలేము. స్వకీయమైన భావాలూ, ప్రజాభ్యుదయ చింతనతో కూడిన ఆవేశాలూ లేని ప్రతి చింతపండు వ్యాపారస్తుడూ రోడ్డు కాంట్రాక్టరూ, మైలరూ, కిళ్ళీ దుకాణదారూ యీ పరిశ్రమలోకి నిర్మాతగా రావడం, అతగాడికి స్వకీయ ప్రతిభా-భావాలూ లేనందున ఎవరో తీసిన ఒక విజయవంతమైన కథలాంటి కథనే తయారు చేసుకుని నిర్మాణానికి పూనుకోవడం, కొన్నాళ్ళకు ఆ అనుకరణలకుకూడా విలువ పోతే మరో అనుకరణలకు సాగడం యీ విధంగానే పరిశ్రమకొక వ్యక్తిత్వం ప్రాభవం లేకుండా చచ్చిపోతూ వచ్చాయి. ఒక రోజుల్లో అనేక కారణాలుగా కె. వి. రెడ్డి తీసిన పాతాళభైరవి అఖండ విజయాన్ని సాధిస్తే చాలామంది ఆలాటి గాథలకే పరుగెత్తడం, శ్రీధర్ నిర్మించిన పెళ్ళి కానుక మహద్విజయాన్ని సాధిస్తే ఆ తర్వాత మరో



1968 లో ఎనలేని ప్రజామోదాన్ని - ప్రభుత్వ మన్ననలనూ సాధించుకున్న మహా నటుడు.

పది పెళ్ళికానుకల కథలే రావడం మనం గమనిస్తున్నదే. స్వంత మేధస్సులేని నిర్మాతలూ, వున్నా ఆలాంటి గాథలేగాని విజయాన్ని సాధించవేమోననుకునే బలహీనులూ ఎక్కువై పోవడమే యీ పరిణామానికి కారణం అనక తప్పదు.

ప్రజల్లో అభ్యుదయ సాంఘికాలమీదా—వారి వారి

సమస్యల్ని తీర్చి దిద్దగల గాథల మీదా మక్కువలేదని ప్రస్తుత పారిశ్రామికుల దృక్పథ మనుకుందామంటే యిటీవల ఆ మాత్రం అత్యుత్తమ చిత్రాన్ని తీసి దెబ్బ తిన్న మొనగాడెవడు? అని ప్రశ్నించక తప్పదు. తప్పు లేదు. ఏ నిర్మాతైనా వ్యక్తిత్వముండి-తన భావాలమీదా ప్రజా సమస్యల మీదా నమ్మకం వుండి ముందడుగు వెయ్యబోయినా గొర్రెదాటు వాటానికి అలవడి పోయిన పరిశ్రమ అతగాణ్ణి ప్రోత్సహించదు. సహాకరించదు. ముందడుగు వెయ్యనియ్యదు. సరిగదా కాళ్ళుపట్టుకుని పడ ద్రోయడానికే ప్రయత్నాలు!

ఇలా చర్చిస్తూపోతే ఉత్తమ సాంఘికాలు రావడానికి ఎన్ని అవకాశాలూ సమస్యలూ వున్నాయో-రాకపోవడానికికూడా అన్ని అవరోధాలూ అక్రమ వాతావరణమూకూడా వుంది. నిర్మాతకు నిర్మాత హోదాలు పోయి తారలకో డిస్ట్రిబ్యూటర్లకో దాసోహమనే ప్రవృత్తి అలవడడం యిందుకొక ముఖ్య కారణం అంటే ప్రత్యక్షర సత్యం.

కాగా ఒకనాడుమహోజ్వలంగా వెలిగిన తెలుగు పరిశ్రమ, ఒక నాడు అనంత భారతానికే ఆదర్శమైన తెలుగు చిత్రాలూ ఒక నాడు దేశాన్నే తీర్చి దిద్ది ముందడుగు వేయించిన దర్శకులూ గాథలూ యీనాడు అంతరించి పోయాయి.

మాయలూ మంత్రాలూ కూడిన జానపదాలతోనూ, అబ్బాయీ అమ్మాయిల పచ్చి బూతు చెత్త గంతుల సెక్సు విషయాలతోనూ వస్తున్న చిత్రాలను గౌరవించి బహుమానించి ప్రోత్సాహించడం కంటే-ఎంతో కొంత నీతీ-కళాగల పౌరాణికాల్నే ప్రోత్సహించడం మంచిదనుకుని



కళామర్మాలెరిగిన సరోజ

వుంటుంది ప్రభుత్వం. తత్ఫలితమే యీ సంవత్సరం రాష్ట్రపతి బహుమానాలలో ఏర్పడిన సంచలనం. ప్రభుత్వపు యీ వైఖరిని అజ్ఞానంతో విమర్శించి దుయ్యబట్టడం కంటె పారిశ్రామికుల కళ్ళు తెరవడానికే యీ డేంజర్ లైటును వెలిగించిందనుకోవడం నమజసం. చచ్చు-కాలెత్తి - గంతులేసే బూతు సాంఘికాల నిర్మాతలకు హితవుగరపడానికే ప్రభుత్వం యీ దృక్పథాన్ని ప్రదర్శించి వుంటుంది గనుక ఆ నిర్ణయాలు శతధా ఆమోదనీయాలే.

— ఎడిటర్.

నిప్పురవ్వలు

తప్పొప్పులు - వ్యక్తిగతాలు

ఈమధ్య ఒక తెలుగు సినిమా నటుడూ, పైకి రాగల యువకుడూ తప్పత్రాగి కారునడుపుతూ పోలీసులకు చిక్కి కోర్టుకెక్కి జుల్మానా చెల్లించిన వార్తలను తెలుగు తమిళ పత్రికలన్నీ ఘనంగా ప్రకటించాయి. ఇది కేవలం వ్యక్తిగతవిషయం కాబట్టీ, పరిశ్రమలో అక్కడక్కడ యిలాంటివి తరచు సంభవాలే కాబట్టీ ఆ వార్తకు కాగడా ప్రాధాన్యత నివ్వలేకపోయింది. అన్నిపత్రికలూ ప్రకటించినవార్తను మీరెందుకు ప్రచురించలేదు? ఎందుకా నటుడికి హితబోధ చెయ్యలేదు? అని కొందరు పాఠకులు కాగడాను ప్రశ్నించడం జరిగింది. అది ప్రచురించకుండా వున్నందుకు ఆ నటుడు మీకేమిచ్చాడు? అనికూడా కొంతమంది పాఠకులు దబాయించడం జరిగింది. అలాటి అవకాశాల్ని తీసుకుని ఆయా వార్తలను ప్రచురించి ఆయా వ్యక్తుల్ని మరింత అల్లరి చెయ్యడంకంటె, ఆ వ్యక్తుల్ని పర్సనల్‌గా కలుసుకున్నప్పుడు మంచిచెడ్డలు చెప్పి దార్లో వుంచడానికి ప్రయత్నించడమే తరచుగా కాగడా అనుసరిస్తోంది. పరిశ్రమలోని అనేకమందికి తమతమ అనుభవాల్లో యిది తెలుసు. అందుకే విమర్శించినా, అభినందించినా ప్రతివారికీ కాగడామీదా దాని సంపాదకులమీదా ఒక ప్రత్యేకమైన గురి అనేది వుంది. పరిస్థితుల్ని అవకాశంగా తీసుకుని అల్లరిచెయ్యడంకంటే ఆ పరిస్థితుల్ని వీలైనంతవరకూ సరిదిద్దగల ధర్మంకూడా వ్యక్తిగతంగా సంపాదకులకు వుండడం వుచితం. ఆదేమార్గంలో సదరు నటుణ్ణికూడా లోగడ కాగడాశర్మ అనేకసార్లు హెచ్చరించాడు. తిరిగి హెచ్చరించాడు. పోతే ఆ నటుడు చేసిన తప్పు పరిశ్రమలో యెవరూ చెయ్యనిదికాదు. చాలామంది చేసేదే. కాని వాళ్ళందరూ పట్టుబడడం లేదు. అతడు పట్టుబడ్డాడు. "పరిశ్రమలో చాలామంది చేస్తున్నతప్పే నేనూ చేశాను. కాని నాకు పెద్దరికమూ, ఆర్థికస్తోమతా, పలుకుబడీ లేనందున చిక్కిపోయాను" అని ఆ నటుడు అనుకునేకంటే — ఆయా పలుకుబడులు వున్నవారిని ఉపయోగించుకునైనా తనుకూడా ఒక పర్మిట్టు సంపాదించుకుని వుండవలసింది. త్రాగడానికి పర్మిట్టువుండి త్రాగిననాడు పోలీసులకు పట్టుకునే అర్హతవుండదు. ఆ నటుడు చెప్పినట్టుగా చాలామంది తప్పత్రాగి తిరుగుతూకూడా పట్టుబడకుండా తిరగడానికి అదే కారణం. కాగా యీ విషయం కేవలం వ్యక్తిగతమైనదీ-వ్యక్తి సమరతమీద ఆధారపడ్డదీ గనుక ఆ వార్తకు కాగడా అంత ప్రాధాన్యత నివ్వలేదు. ప్రొహిబిషన్ అమలులో ప్రభుత్వం పకడ్బందీ విధానాలను అనుసరించలేనంతవరకూ యిలాటి నటులు బయటపడిపోక తప్పదు. వ్యక్తిగత విషయాల ప్రచురణకు విముఖత చూపే అనేకమంది పారిశ్రామికులు ఆ నటుడిపై వచ్చిన వ్యక్తిగతవార్తలకు ప్రాధాన్యతనిచ్చి 'చెడిపోయాడు' అనడంలోనే వుంది తమాషా! ఎవరు చెడిపోలేదు? ఎందరు బాగుండలేదు!!

× × ×

పునస్సంధానం!

ఒక హీరో ఒక హీరోయిన్‌కు శారీరకంగా లొంగిపోతే అందులో విశేషంలేదు. వ్యామోహం యెంతపనైనా చేస్తుంది. అలాగే ఒక హీరోయిన్ విజయవంతమైనచిత్రాల హీరోను యెలాగైనా కబళిద్దామనుకుని కృత్రిమప్రణయాన్నీ, శృంగారాన్నీ ఒలికించడంలోనూ విశేషం లేదు. ఆమె దృష్టిలో ఏది తన వ్యాపారాభివృద్ధికి మూలమో ఆ మార్గాన్ని అనుసరించడం సహజం. ఈ విధంగా హీరో హీరోయిన్సు యిద్దరూపరస్పరంఆకర్షించుకుంటూ నటించడంవల్ల వారు నటిస్తున్న చిత్రాల నిర్మాతలకూ బాధ లేదు. కాని వచ్చినచిక్కల్లా ఆ యిద్దరిప్రేమలూ ఒక ఘట్టంలో బెడిసి ఎడముఖం పెడముఖం అయినప్పుడే. అప్పుడే ఆ నిర్మాత నరకం యొక్కడుందో ప్రత్యక్షంగా అనుభవిస్తాడు. మూడునాలుగు చిత్రాల్ని అఖండ విజయగంతంగా తీసిన ఒక ప్రముఖ నిర్మాత తదుపరి చిత్రం గత సంవత్సరం బాక్సాఫీసుదగ్గర చావుదెబ్బ తిందంటే అందుకు కారణాలేమిటో ఆ నిర్మాతకూ ఆ చిత్రంలో పాల్గొన్న తక్కిన బృందానికీకూడా తెలుసు. చిత్రం మధ్యభాగంలో హీరోహీరోయిన్స్ మధ్య లేచిన సంకుల సమరంలో నిర్మాత తలకు గుడ్డచుట్టుకుని కొన్నాళ్ళు మేడదిగి రాలేకపోవడంలోనే యీ చిత్రానికి దెబ్బతప్పదని నిర్ణయించారు అభిజ్ఞులు. అలాగే జరిగిందికూడా.

"నా వెనకాల పడింది. నన్ను ఆకర్షించింది. నమ్మించింది. నేను ఎంగేజ్ చేశాను. గనుకనే యీ దశకు వచ్చింది. నాకు తెలియదనుకుని దర్శకుడితోకూడా ప్రారంభించింది వ్యాపారం — ఛీ! ఛీ!" అంటూ హీరో భరతనాట్యం ప్రారంభించాడు. "నాది వ్యాపా



కళకు సంబంధించిన అనంత రహస్యాలన్నీ ఆ హస్తముద్రికల మధ్య నేవున్నాయి. ఆడదాని కళావిన్యాసాల మీద ఆధారపడి వుంది సృష్టి యేనాడూ. రాజసులోచన సహజ సోయగాల్లోని కళలకు వేరే కళలు జోడైనప్పుడు యిక వేరే చెప్పాలా! ''కళాకారిణి''గా బ్రతికే తారకాదు రాజసులోచన. కళను పోషిస్తూ బ్రతుకుతున్న ఆచరణశీలి ఆమె! కూచిపూడి నాట్యంలో ఆమెకు గల ఆసక్తి అభిరుచీ తీర్చుకుందుకు ఎన్ని వేలైనా ఖర్చుపెడుతోంది.

రం. అదీగాక నాకు యిదివరకే ఒకడున్నాడు. వాణ్ణికాదని తన దగ్గరకు వచ్చినట్టే తనను కాదని నాకు అవసరమైన మరొకరితో కూడా పోతాను. అడగడానికీ, అల్లరిచెయ్యడానికీ యితగాడెవరు? నాకు పుస్తెకట్టాడా!'' అని హీరో యిన్ కనిపించినవాళ్ళందరిదగ్గరా చాటుగా కక్కడం ప్రారంభించింది. దర్శకుడు హీరోయిన్‌కు వ్రాసిన ప్రేమలేఖలు హీరోకి దొరికాయట. హీరో వాటిని నిర్మాత మొగంమీద పడేసి సంజాయిషీ చెప్పమన్నాడట! లేకపోతే ఆదర్శకుణ్ణి చిత్రం మధ్యలో తొలగించి అసిస్టెంట్ డైరెక్టర్ను డైరెక్టరుగా నియమించమన్నాడట. హీరో ప్రాభవానికి ఝడిసి దర్శకుడూ హీరోయినూ తమ పరిచయాన్ని తగ్గించుకుని చిత్రాన్ని పూర్తిచేయడానికి హామీ యిచ్చారట నిర్మాతకు. హైదరాబాద్‌లో ప్రారంభమైన యీ న్యూసెన్స్ మద్రాసులోకూడా గుబాళించగా కాగడాశర్మ ఆ హీరో హీరోయిన్స్‌ను కలసి మందలించడం కూడా జరిగింది. ఇకముందు యీ ముగ్గురూ (హీరో - హీరోయినూ - దర్శకుడూ) కలసి ఒకచిత్రంలో పనిచెయ్యడం జరగదనీ, పనిచేసే యిలాటి గొడవలే వచ్చి తిరిగి రభస ప్రారంభం కావచ్చుననీ సన్నిహితులకు హీరో హీరోయిన్స్ వాగ్దానాలు యిచ్చారు. ఎప్పుడూ చిరునవ్వుతో కలకలలాడే లక్ష్మీకటాక్షంగల నిర్మాతముఖం ఆ చిత్రం దెబ్బతినడంతో కొంత మార్పు చెందింది.

తిరిగి యీ సంవత్సరంలో యే వాతావరణం యేర్పడిందో—హీరోయిన్ ఏ హామీ యిచ్చిందో తెలియదుగాని అదే హీరోయినూ - హీరో - దర్శకుడూ ఆ నిర్మాత తీయనున్న తదుపరి చిత్రానికికూడా పనిచేయనున్నట్లు ఆంధ్రప్రభలో యిటీవల వార్త వచ్చింది. హీరోకు గల వ్యామోహాన్నిగాని, హీరోయిన్‌కు గల వ్యాపారదృష్టినిగాని, దర్శకుని స్థానాన్నిగాని యీ సందర్భంలో మనం ప్రశ్నించరాదు. అవి వారివారి వ్యక్తిగతవిషయాలు. వారివారి జ్ఞానాన్ని తెలివితేటల్నీ వారు ఆ విధంగా ఉపయోగించుకోవడం యెవరికీ బాధా కాదు, అభ్యంతరమూ కాదు. హీరోయిన్ శీలవతిగా బ్రతకాలని గాని, హీరో ఉదాత్తంగా మెలగాలనిగాని, దర్శకుడు యీ విధంగా అభివృద్ధిని చెడగొట్టుకోరాదనిగాని యెవరూ తెలివితక్కువగా చెప్పరు. ఎవరికీ అవసరం కాదు కూడా. రాగా పోగా యిలాటి పరిస్థితులవల్ల బంగారంవంటి నిర్మాతలు పటలుకొట్టి పాడౌతున్నారన్నదే యెవరి బాధైనా. అయితే తన మంచిచెడ్డల్నీ తన సంస్థ పరువునూ, తన చిత్రాల స్థాయినీ తాను నిలుపుకోవలసిన 'గట్స్' ను ప్రదర్శించవలసిన ఆర్థిక స్తోమతుగల నిర్మాతే అన్ని పరిస్థితులకూ ఎడ్జస్టు అయిపోతుండగా కందకులేని దురద బచ్చలికా అన్నట్టు యితర్లు అందును

గురించి బాధపడడం అనవసరం. ఎవరి కర్మకూ ఎవరూ కర్తలు కారు. ఎవరి శీలానికీ యెవరూ రక్షకులు కారు. ఉన్న నలుగురు పెద్దనిర్మాతలూ యిలా ఒక్కొక్కరే ఒక్కొక్క కారణంగా అసమర్థులై నష్టపోతుంటే చూసి బాధపడడం తప్ప యెవరు చేసేదీ యేమీ లేదు. ఇలా రాసినందుకు కృష్ణకుమారిగాని మరొకరుగాని భుజాలు తడుముకుని వీధిని పడడంలో వింత లేదు. ఆ వింతే ఏర్పడితే యిలాంటి పరిస్థితుల అంతు తేల్చగల గట్స్ యెవరికి లేకపోయినా కాగడాకుంటాయి!

× × ×

గొడౌన్సులో కథలు

తెలుగు సినిమా పరిశ్రమలో కొంతమందికి కొన్నికొన్ని అలవాట్లు వున్నాయి. కొందరు తెలుగు చిత్రాల్ని తీసినా తియ్యకపోయినా కనుపించిన ప్రతి మంచికథనూ రైట్స్ కొనేసి కూర్చుంటారు. లేదా ఛాంబర్‌లో రిజిష్టరు చేసి కూర్చుంటారు. అంతే తప్ప యెన్ని సంవత్సరాలు గడచినా ఆయా కథల్ని వారు నిర్మించరు. ఇతర్లకు యివ్వరు. ఇదీ ఒకరకపు వ్యాపారంగానే కనిపిస్తుంది కొన్ని సందర్భాల్లో. ఉదాహరణలు చెప్పాలంటే బోలెడున్నాయి. మొల్ల రామాయణాన్ని రచించిన కుమ్మరిమొల్ల జీవితం వెండితెరకెక్క చక్కని గాథ. ఇది తెరకు పనికివచ్చే గాథ అని తెలిసిన వెంటనే శ్రీ ఎల్. వి. ప్రసాద్ ఆ కథను రచించిన శ్రీ ఇంటూరినుంచి అతి కొద్దిమొత్తానికి దాన్ని కొనేసి కూర్చున్నారు. ఆ కథను యిన్నేళ్ళుగా ఆయన తియ్యలేదు. ఇంకొకళ్ళకివ్వలేదు. ఎంతో మంది ఆయన్ను అడిగి విఫలమయ్యారుకూడా. ఒక నిర్మాత గట్స్‌తో యెలాగైనా సరే దాన్ని చిత్రంగా తీయదల్చి పత్రికల్లో ప్రకటనలివ్వడం — శ్రీ ప్రసాద్ ఆ నిర్మాతకూ, రచయిత యింటూరికీ నోటీసులు యివ్వడమూ వరకూ రావడంతో ఆ ప్రయత్నం అంతటితో నిల్చిపోయింది. పోనీ— శ్రీ ప్రసాద్ యిప్పట్లో దాన్ని తెలుగులో తీయబోతున్నారా అంటే ఆ దేమీ కనబడదు. ఆయన దశ హిందీ ఫీల్డులో జ్వాజ్వల్యంగా వెలుగుతోంది. హిందీలో అఖండ విజయాల్ని సాధించే చిత్రాల్ని తీస్తున్న ప్రసాద్‌కు తెలుగుచిత్రం తియ్యాలనే కుతూహలం వుండకపోవడం సహజం. ఈ పరిస్థితుల దృష్ట్యానైనా ఒక తెలుగునిర్మాతకు శ్రీ ప్రసాద్ ఆ కథను యివ్వాలన్న సత్సంకల్పానికి యిప్పటికీ రాకపోవడం విచారకరం. అసలే మంచి కథలు లభించక తెలుగునిర్మాతలు అనేకమంది కటకటపడుతుంటే వున్నకథల్ని శ్రీ ప్రసాద్‌వంటివారు యీ విధంగా ఆఫీసుల్లో సమాధి చేస్తూ కూర్చోవడం బాగుండలేదు. ఇటీవల ఆయన మరికొంతమంది రచయితలనుంచి మరికొన్ని కథలను కూడా రైట్స్‌కొన్నట్టు తెలుస్తోంది. తెలుగులో చిత్రనిర్మాణాన్ని తగ్గించుకున్న శ్రీ ప్రసాద్‌కు యీ కథల ఆకలి యేమిటో అర్థంకాదు. ఏది యేమైనా ఆయనకున్న యీ ఆకలి తెలుగు పరిశ్రమకు అనారోగ్యంగానే పరిణమించింది. తనకు హిందీ మార్కెట్‌కు పనికివస్తాయన్న కథలనే వుంచుకుని ఆయన తక్కిన కథలను వ్యాపారదృష్టితో గాని, వుచితంగా గాని తెలుగు జాతికి విడుదలచేయడం జరిగితే ఆనందించవలసిన విషయం. కాని ఆయన ఆ ఆనందాన్ని యెవరికీ కలిగిస్తారన్న నమ్మకంకూడా చూపుమేరలో కనుపించడంలేదు. శ్రీ ఇంటూరి ఆ రోజుల్లో అతి కొద్దిమొత్తానికి కుమ్మరిమొల్లను శ్రీ ప్రసాద్‌కు అమ్మారు. దానికి పదింతలు యిచ్చి శ్రీ ప్రసాద్‌నుంచి కొనుక్కొందుకు ప్రిన్సిపుల్స్‌రీత్యా తక్కిన నిర్మాతలు సందేహించడం సహజం. కావాలంటే ఇంటూరికే మరో పదో పాతికో యిస్తే అందంగాని శ్రీ ప్రసాద్‌కు యిచ్చి కొనుక్కోవడంలో అర్థం లేదు అన్నాడొక నిర్మాత! కాగా శ్రీ ప్రసాద్ యిప్పటికైనా ఆ రచయిత యింటూరి అభ్యుదయంకోసమైనా ఆ కథను విడుదలచేయగలిగితే అటువంటి దృక్పథం శ్లాఘాపాత్ర మౌతుంది.

ప్రస్తుతం మహత్తర సైంటిఫిక్ సాంఘికాన్ని నిర్మిస్తున్న శ్రీ డి. ఎల్. నారాయణ అమధ్య శ్రీ నండూరి సుబ్బారావు వ్రాసిన ''ఎంకిపాటలు'' ఆధారంగా ఒక చక్కని కథ అల్లుకుని ''ఎంకి'' చిత్రాన్ని తీయాలనుకున్నారు. తీరా చూస్తే శ్రీ నండూరి వ్రాసిన ఆ పాటల రైట్స్‌ను ఏనాడో యీ పరిశ్రమలోని మరో బుద్ధిమంతుడు కొనుక్కుని కూర్చున్నాడు. ఆ బుద్ధిమంతుడు ఆ పాటల్ని ఎంతకు రైట్స్ కొన్నాడో తెలియదుగాని యిప్పుడాయన సామాన్యపరిస్థితుల్లో వాటిని అమ్మేలా కనిపించలేదు. చేసేదిలేక శ్రీ డి. ఎల్. ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. శ్రీ డి. ఎల్. కు ''అల్లూరి సీతారామరాజు'' కథను మంచిస్థాయిలో తెరకెక్కించాలన్న సంకల్పం అప్పటికీ, యిప్పటికీ తీవ్రంగానే వుంది. కాని శ్రీ రామారావు దాన్ని తాను తీయ సమకట్టినందువల్ల ఆయన ప్రయత్నాలు ఆగిపోయాయి. కాని అప్ప

టికీ, యిప్పటికీ ఆ చిత్రం ఎస్. ఏ. టీ. నుంచి రాలేదు. మరొకర్నుంచి రాగల అవకాశమూ యివ్వలేదు వారు. ఈ విధంగా సమర్థులైన నిర్మాతలు వుండికూడా కొన్నికొన్ని ఉజ్వలగాథలు యెవరికీ అందుబాటు గాక — బందిఖానాల్లో మూలుగుతూ వుండడం సిగ్గుపడవలసిన విషయం. ఇప్పటికైనా తెలుగుపరిశ్రమ అభ్యుదయాన్నీ, తెలుగుతనపు విశ్రాంతినీ కాంక్షించైనా సదరు కథలుగల వ్యక్తులు వాటిని సమర్థులైన తీసుకోగల నిర్మాతలకు ఒదిలిపెడితే ఆంధ్ర ప్రజ యెంతైనా ఆనందిస్తుంది.

\+ \+ \+

ఎన్ని దేవదాసులు!

ఎన్ని పెళ్ళికానుకలు!!

ఆనాటి దేవదాసూ, యిటీవలి పెళ్ళికానుకా తెలుగులో వచ్చిన అత్యుత్తమ ప్రణయగాథలు. బాగా విజయాన్ని సాధించాయి. ఆ నిర్మాతలకు విశేషమైన పేరుకీర్తుల్ని తెచ్చాయి. కాని వీటి నిర్మాణం ద్వారా ఆ నిర్మాతలూ, దర్శకులూ తెలుగు సినిమాపరిశ్రమకే చెప్పరాని అపరాధం చేశారు! అనర్థాలకు కారణమయారు! అనుకరణవిద్యల మీద బ్రతకడంతప్ప స్వంత మెదడు లేని అనేకమంది నిర్మాతలు దేవదాసు విజయంతర్వాత అలాటి కథలనే అనేకంగా తెరకెక్కించి బోల్తాపడి లక్షల్ని గంగలో కలిపారు. అలాగే పెళ్ళికానుక విజయం కారణంగా "ట్రయాంగులర్ లౌ ఫైట్" గాథలు విపరీతంగా వచ్చాయి. ఒకమ్మాయీ, యిద్దరబ్బాయీలూ కథలోవుంటే సక్సెస్ అనుకున్నారు. ఇంకాకొంతమంది యింకా కొంచెం మార్పులతో ఇద్దరమ్మాయిలూ, యిద్దరబ్బాయిలూ వుండాలనుకున్నారు. మరో బుద్ధిమంతుడు ఇద్దరమ్మాయిలూ, ఒకబ్బాయీ చాలనుకున్నాడు. ఇలా అనుకరణగా వచ్చిన పెళ్ళికానుక వారసత్వపు ప్రణయగాథలన్నీ దెబ్బతిన్నాయి. "ఇంటికి దీపం యిల్లాలే", "పూజాఫలం", "గుడిగంటలు", "ఆత్మబలం" రానున్న మరికొన్ని చిత్రాలూ అన్నీకూడా అంతో యింతో పెళ్ళికానుకను బోలిన కథలే. ఇద్దరు ఒకర్ని ప్రేమించడం, ఒకరు త్యాగం చెయ్యడమో, చచ్చిపోవడమో ప్రధానంగా గల కథలకింకా విలువుందనుకునే అజ్ఞానాన్ని ఏమనాలో అర్థంకాదు. ఏ చిత్రాన్ని యే భాషనుంచి తెచ్చి తెలుగులో తీసినా ఆ మాదిరి చిత్రం మనకి యింతవరకూ వచ్చిందా లేదా అని ఒక్కసారి ఆలోచించుకోగల మెదడుగల నిర్మాతలెవరూ యిలాటి చర్విత చర్వణ గాథల్ని తెరకెక్కించరు.

× × ×

స్టార్ క్రేజ్ రచయితలు

సామాన్య సినిమా ప్రేక్షకుల్లో తారలమీద ఒక విచిత్రమైన గ్లామరూ మోజూ వుంటుంది. ఒకరికి ఒక నటుడు అభిమాన నటుడైతే మరొకడికి యింకో నటుడు అభిమానుడు. ఈ రెండు తరగతుల ప్రేక్షకులూ ఒకొక్కప్పుడు ఒకొక్కచోట సమావేశమైనప్పుడు వారి వాగ్వాదాలు చిత్రంగా వుంటాయి. తమ తమ అభిమాన నటుల్నిగురించి పొగుడుకుంటే బాధలేదు గాని "నీ అభిమాన నటుడు ఒట్టి చవట" అంటే "నీ అభిమాన నటుడే ఒట్టి దద్దమ్మ" అని తిట్టుకునేవరకూ సాగి ఆ తర్వాత కొట్టుకోవడంకూడా కద్దు. నిజానికి ఆ ప్రేక్షకులకు యీ నటులలో ఏ ఒక్కరితోనూ పరిచయం వుండదు. ఆ నటుల పాత్రల్ని మాత్రమే తెరమీద చూసి ఆ పాత్రలలాగే ఆ నటుల జీవితాలూ మనస్సులూకూడా వుంటాయని ఊహిస్తారు. దానితో అభిమానాల్ని పెంచుకుంటారు. అవి కొట్లాటలకు కూడా దారితీస్తాయి. సామాన్య ప్రేక్షకులసంగతే కాదిది. చాలా మంది పత్రికలవారిలోకూడా పూర్వం యిలాటి "స్టార్ క్రేజ్" వున్నవాళ్ళుండేవారు. కేవలం "స్టార్స్"ను పత్రికలవంకతో చూడవచ్చుగదా అన్న క్రేజ్‌తో పత్రికలు పెట్టిన ప్రబుద్ధులుకూడా అడపా తడపా కనిపిస్తూనే వున్నారు. రానురాను సినీ పత్రికలలో యీ స్టార్ క్రేజ్ అంతరించింది. మద్రాసులో సంవత్సరాలుగా వుంటూ తారల నిత్యజీవితాల్ని ప్రత్యక్షంగా చూస్తున్న సినీ జర్నల్స్‌వారికి ఆ క్రేజ్ యేనాడో నచ్చిపోయింది. అటువంటప్పుడే పాత్రికేయులు నిస్సంకోచంగా జర్నలిజంలోని ప్రిన్సిపుల్స్‌ను కాపాడగలుగుతారు. గలుగుతున్నారు. కాని రానురాను ప్రముఖ దినపత్రిక అయిన ఆంధ్రపత్రికలో "స్టార్ క్రేజ్" గల సరిక్రొత్త ప్రేక్షకులు సినిమాసెక్షన్ రచయితలుగా రావడంవల్లనో యేమోగాని దాని రాతలకూ, విమర్శలకూ ఒక అర్థంలేకుండా పోతోంది. ప్రస్తుతం ఆంధ్రపత్రిక దినపత్రికలో సినీ సెక్షన్ చూస్తున్న డి. కె. ఎం., వారపత్రికను చూస్తున్న వీరాజీ కొంత సరుకుగలవారే.

ఇందులో వీరాజీ రాసిన యిటీవలి తారలపరిచయాలు కుదకాకాగా కనుపించాయి. ఆంధ్రపత్రికకు తారల కాలకృత్యాలూ, నిత్యకృత్యాలూ కల్పించి ప్రచురించుకోవలసిన దుస్థితి యెందుకు పట్టిందో అర్థంకాదు. అంతటితో ఆగాడు వీరాజీ. అది కొంత నయం.

మరేమైనా... క్రిటిక్స్ కూడా ప్రకటిస్తారేమోనన్న భయం కలిగింది పరిశ్రమలోని చాలామందికి. ఇలాంటి శీర్షికలూ తారల వ్యాపారానికి పనికివచ్చే సెక్సు ప్రచురిస్తే తప్ప పత్రికకు అభివృద్ధి లేదనుకున్నారేమో నిర్వాహకులు కూడా. వీరాజీ పరిచయాల్ని అలా వదిలేస్తే పత్రిక డైలీకీ వీక్లీకీ — అందులో సినిమా రాతలు రాసేవారికీ, యిందులో రాసేవారికీ ఏవో కక్షలున్నాయనిపిస్తోంది రాను రాను. డి. కె. ఎం. శాస్త్ర సరుకున్న మనిషి. ఉన్నంతలో సద్విమర్శకుడు. ఆయన రివ్యూలకు ఒక స్థాయి కనిపిస్తోంది. వచ్చిన చిక్కేమిటంటే దినపత్రికలో వచ్చిన రివ్యూకు పూర్తి భిన్నమైన రివ్యూ నాలుగురోజులు తిరక్కుండానే వస్తుంది వీక్లీలో! దినపత్రిక డి.కె.ఎం కూ వారపత్రిక ప్రబుద్ధుడు వాసిరాజు ప్రకాశానికీ వున్న గలాటా ఏమిటో యెవరికీ తెలియదు గాని ఆయన ప్రశంసించి రాసిన విషయాన్ని యీయన విమర్శిస్తాడు. ఆయన విమర్శించినదాన్ని యీయన ప్రశంసిస్తాడు. డి. కె. ఎం. కు ఒక చిత్రం బాగుంటే ప్రకాశానికి బాగుండదు. డి. కె. ఎం. దృష్టిలో 'కలవారి కోడలు' లో రామారావు అద్భుతంగా నటిస్తే వాసిరాజు దృష్టిలో కేవలం 'నటించాడు''. డి. కె. ఎం. దృష్టిలో కృష్ణకుమారి నటనలో నైపుణి - ప్రతిభాద్యోతకం కాకపోతే, వాసిరాజు దృష్టిలో 'కృష్ణకుమారి చక్కగా నటించింది!' ఇద్దరు సామాన్య ప్రేక్షకులు కీచులాడుకున్నట్టుగా ఒకే సంస్థ నడుపుతున్న దినపత్రికకూ, వారపత్రికకూ యీ కీచులాట ఏమిటో అర్థంకాదు! ఈ తరహా రివ్యూలు ప్రచురించడం బదులు ఆ పత్రిక ఆయా చిత్రాల మీద ప్రజల అభిప్రాయాలే ప్రచురించేస్తే బాగుంటుంది.



నటీమణి ఎక్స్‌పీరియన్స్ కళ్ళని పెదవుల్నిబట్టి వూహించవచ్చు. ఎక్స్‌పీరియన్స్‌లో ఢక్కా మొక్కీలు తిన్న తారలు యీమధ్య ప్రేక్షకుల నిరసనకు గురికాగా కొత్త నిగారింపులు పలికే వాసంతి వంటి నూతనుల కాహ్వానం యిస్తున్నారు. విఠలాచార్య నిర్మించిన రానున్న నూరు రోజుల చిత్రం "నవగ్రహపూజా మహిమ"లో వాసంతి ఎక్స్‌పీరియన్స్‌లో ఒక ప్రత్యేకత వుంది.

కొత్తముఖాలు!
కొన్ని విషయాలు!!

"మూగ మనసులు" తో ఆదుర్తి సుబ్బారావు చాలామందికంటె మెదడుగల దర్శకుడుగానూ, అనన్య ప్రజ్ఞగల టెక్నీషియన్‌గానూ ఎస్టాబ్లిష్ అయి కూర్చున్నాడు. "మంచి మనసులూ", "మూగ మనసులూ" బాబూ మూవీస్‌కు కనకవర్షాన్ని కురిపించి, ఆదుర్తిని ఆకాశవీధిలో కూర్చోబెట్టాయి. నాగేశ్వరావు అమెరికా వెళ్ళినకాలంలో ఆయన పూరికే కూర్చోకుండా కొత్త తారాగణంతో ఒకచిత్రాన్ని తీయ సంకల్పించి పత్రికల్లో ప్రకటనలిచ్చాడు. చాలామంది అమ్మాయిలూ, అబ్బాయిలూ ఆదుర్తి యింటిముందు ఆ ప్రకటన నాటినుంచీ తీర్థప్రజగా వుంటున్నారు. కొత్తవారి ఎన్నిక విషయంలో మాట్లాడుతూ ఆదుర్తి "హీరో హీరోయిన్స్ మినహాగా తక్కినపాత్రలకు సమర్థులైన కొత్తవాళ్ళు లభిస్తున్నారు" అన్నారు! దినపత్రికలలో అంతంత ప్రకటనలిచ్చినా అర్హతలుగల అమ్మాయిగాని, అబ్బాయిగాని దొరకడం లేదన్నారు. దీన్నిబట్టి ఆంధ్రదేశం అందమైన యువతులకూ, యువకులకూ గొడ్డుపోయిందనే అనుకోవాలా? లేక సినిమాపరిశ్రమపట్ల, సినిమాల్లో చేరడంపట్లా గౌరవ కుటుంబాలవారికి ఏవగింపు వుందనే అనుకోవాలా? ఆంధ్రదేశం అందగత్తెలకూ, అందగాళ్ళకూ గొడ్డుపోలేదు. ఉన్నదల్లా సినిమాపరిశ్రమపట్ల ప్రజలకున్న ఒకరకపు అభిప్రాయమే. ఈ పరిశ్రమలో యెవరెంత పైకివచ్చినా, యెవరెంత గడించినా, యెవరెంత కీర్తి సంపాదించినా వీరిపట్ల ప్రజలకెంత గ్లామరు వున్నా అంతర్గతంగా వారికొక అగౌరవభావమే వున్నదనడం సత్యం. కాకపోతే ఆదుర్తి ప్రకటనలకు విలువ లేకుండాపోతుందా?

ఆదుర్తే కాదు — లోగడకూడా యీ పరిశ్రమలోని పలువురు గౌరవ కుటుంబాలనుంచి కొత్తముఖాలు పరిశ్రమకు రావాలని ఉద్బోధించారు. ప్రకటించారు. కాని అప్పటికీ, యిప్పటికీకూడా ఫలితం కనుపించడం లేదంటే పరిశ్రమపట్ల ప్రజాకోటిలో గల అభిప్రాయం యెటువంటిదో ఊహించవచ్చు. పోతే యెక్కడైనా ఒకరకం బ్రతుకుకే అలవాటుపడ్డవాళ్ళూ, అలవాటు పడడానికి సిద్ధపడ్డవాళ్లూ మాత్రమే ఈ పరిశ్రమకు వస్తున్నారు. వస్తారు. అంతకుమించి ఏ గౌరవకుటుంబాల నుంచీ యెవరూ అలవాటులేని యీ పరిశ్రమకు తెగించి రారు. రాలేరు. వచ్చినా నిలబడి పైకి రాలేరు.


"చెడిపోయేవాళ్లు ఎక్కడున్నా చెడిపోతారు. సినిమా పరిశ్రమకు వస్తేనే చెడిపోరు" అని కొంతమంది విమర్శిస్తూండడంకూడా వింటున్నదే. అది నిజమే. చెడిపోయేవాళ్లు ఎక్కడున్నా చెడిపోతారు. అక్కడ చెడిపోవడానికి సిద్ధపడ్డవాళ్ళూ, చెడిపోయినవాళ్ళూ యిక్కడకు రావడానికి విముఖత చూపరు. ఎక్కడున్నా చెడిపోవడం అంటే భయంగలవాళ్ళే యిక్కడకు రారు. ఎక్కడికీ రారు! ఇది గమనిస్తే పారిశ్రామికుల శుష్కవాదం నిలవదు. పేరు గడించిన తారలూ లక్షలార్జించిన తారలే కొందరు యింకా గడించాలనీ, ఆర్జించాలనీ అవినీతిపథాల్లో సాగుతున్న యీ పరిశ్రమకు "గౌరవ కుటుంబాల యువతులు" రావాలని ఆశించడం ఆచరణలో సాగేదికాదు. ఆదుర్తి ఆవేశం, కళాభినివేశం, ఉత్సాహం గమనించదగినవీ, హర్షించదగినవే. కాని ఆదుర్తి గుండెలమీద చెయ్యివేసుకుని ఆలోచిస్తే యీ పరిశ్రమకు ప్రజల్లో అంత గౌరవం యెందుకు లభించడం లేదో గ్రహించగలరు. ఆదుర్తి అభిమాన నటుడైన నాగేశ్వరావూ, కాగడాశర్మకు అభిమానపాత్రురాలైన కృష్ణకుమారీ మనస్సాక్షిగా "యీ పరిశ్రమకు కొత్తవారు వస్తే శీలం నిలబెట్టుకోవచ్చు"నని భరోసా ప్రకటించగలిగితే కాగడాకూడా వారిని తప్పక అభినందిస్తుంది!

× × ×

ఎందుకీ ఊరేగింపులు?

గత సంవత్సరం నాగేశ్వరావు నటించగా వచ్చిన 'చదువుకున్న అమ్మాయిలూ', 'పునర్జన్మ' ఆయన గ్లామర్ను నిలబెట్టలేకపోయాయి. నటుడుగాకూడా ఆ చిత్రాల్లో ఆయన సాధించిందేమీ లేదు. ఆర్థిక సంతృప్తికూడా అంతగా లభించలేదు వాటికి.

పోతే యీ సంవత్సరం వచ్చిన నాలుగు చిత్రాల్లోనూ జక్కన్న విషయం యింకా తేలలేదు. మూగ మనసులు బాగా నిలబడింది. 'ఆత్మబలం', 'పూజాఫలం' అసంతృప్తినే కలిగించాయి. జక్కన్నలో ఏమోగాని తక్కిన మూడింటిలోనూ ఆయన అప్రతిమానంగా నటించాడనదగ్గది ఏదీ లేదు. కాని యీ సంవత్సరం ఎందుకోగాని హీరోయిన్స్‌తో యెక్కువగా గంతులు వెయ్యడం — వారి సెక్సుమీద తన పేరు నిలుపుకోబూనడమే గోచరించింది. ఈ విధంగా ఆయన యీ సంవత్సరం తనపేరు నిలుపుకున్నాడంటే యెవరూ కాదనరు. ఆడపిల్లలతో శృంగారాలు విచ్చలవిడిగా సాగించడంలోనూ సెక్సుఘట్టాలలో ఉత్సాహం తెచ్చుకుని కేరింతలు కొట్టడంలోనూ ఆయన తక్కిన



పరువంపు నిగారింపులూ ప్రతిభాప్రాభవాలూ మాత్రమే సాధనాలు కావు తారాపథానికీ - అక్కడ నిలబడడానికి. తెరమీదకంటె నిత్యజీవితంలో నటిగా రాణించి పదిమందిని పల్టీలు కొట్టించగలవారికే తారాపథం కరతలామలకం. వయస్సు వచ్చినా ఛైల్డిష్ నేచరు పోలేదు నిన్నటివరకూ జమునకు. యిప్పుడిప్పుడే కొందర్ని చూసైనా నేర్చుకుంటూ ముందుకుసాగుతోంది. ఎంత నేర్చుకున్నా కొందరికున్న లౌకికాలు యీమెకీ జన్మకిరావు!

నటులకంటే ప్రజ్ఞ కనబర్చాడనే అనక తప్పదు. ఆత్మబలంలోని ఆయనా సరోజాదేవీ ఘట్టాలను ప్రజలెలా ఏవగించుకున్నారో అందరికీ తెలిసినదే. అందుకే ఆయన్నూ, ఆయనా సతీమణినీ నగరాలవీథుల్లో ఊరేగింపులు జరిపివుంటే అదీ ఆనందించదగినదే! గత సంవత్సరం, యీ సంవత్సరం నటుడుగా ఆయన ఏమి గొప్పదనాన్ని సాధించుకున్నాడని యీ ఊరేగింపులో పరిశ్రమలోని చాలామందికి అర్థంకాలేదు? అజరామరమైన ఒకపాత్రను పోషించాడనా? లేక జాతిప్రతిష్టను నిలబెట్టగల ఒక మహత్తరచిత్రాన్ని నిర్మించాడనా? లేక ఆంధ్రుల సంస్కృతిని ప్రతిబింబించిన కళను సృష్టించాడనా? దేనికి నగరవీథుల్లో ఎండల్లో సతీమణితో ఆ ఊరేగింపులు? తెలుగు సినిమాపరిశ్రమలో ప్రస్తుతకాలంలో ఒక మహత్తర విప్లవాత్మక ఘట్టాన్ని దేన్ని సాధించాడని ఆయనకు కొందరు అలాటి ఊరేగింపులూ, సన్మానాలూ జరుపుతున్నారో దురూహ్యం. పోతే ఆయన అమెరికా వెడుతున్నాడు గనుక ఆనందాన్ని పట్టలేక చేస్తున్నామనేవాళ్ళుంటే—ఏటా ఉత్తరాదినుంచీ, దక్షిణాదినుంచీ వివిధ పరిశ్రమలకు చెందిన యెంతమంది వెళ్ళి రావడంలేదు? ఈ కాలంలో అమెరికాకు వెళ్ళిరావడమే ఘనకార్యమని మనం అనుకుంటే, అమెరికానుంచి ఆహ్వానాన్ని సాధించుకోవడమే ప్రతిభ అని మనం అనుకుంటే డబ్బుంటే ప్రతిఒక్కరికీ ఆ అవకాశం లభిస్తుందే!

రాజ్‌కపూర్, శశికపూర్, మెహబూబ్‌ఖాన్ చివరికి డబ్బాతార జబిన్‌జలీల్, కొరడాతార లీలానాయుడు కూడా అమెరికా వెళ్ళి వచ్చారే? వారెవరైనా ముందు ఎండలో యిలా వూరేగారా? వూరేగించారా? నాగేశ్వరరావుకు తొలినుంచీ యిలాటి సన్మానాలూ వూరేగింపులూ యావవున్నదే గనుక దీన్ని గురించి పట్టించుకోవలసింది లేకపోయినా అనవసరంగా అన్నపూర్ణను కూడా ఎండలో ఎందుకు తిప్పాలన్న బాధే మాకున్నది.

ఇంకా ఏ కృష్ణకుమారినో కూర్చోబెట్టుకుని వూరేగితే పరిశ్రమలాగే ప్రజలు కూడా ఆ ప్రేమ జంటను చూసి చరితార్థులయే వారు. దానివల్ల ఆయనకు కాకపోయినా ఆమెకైనా వ్యాపారాభివృద్ధి వుండేది మరింతగా! నాగేశ్వరరావు పరిశ్రమకు వచ్చి 19 ఏళ్ళు అయింది. ఇప్పుడాయన వయస్సు ఆయనకూ తెలుసూ. ఇంతవయస్సు వచ్చాక యిప్పుడాయనలో వచ్చిన కొత్త విశేషాలు రాగా పాతవి యిక తగ్గవు అని వూరుకోవడం తప్పితే విమర్శించి చేసేదిలేదు. విమర్శలు ఆయన్ను మార్చవు కూడా!

\+ + +

బిరుదులకోసం వేట

సన్మానాలు వూరేగింపులతో తృప్తిలేదు నాగేశ్వరరావుకు. సన్మానం పొందిన చోటల్లా యిచ్చిన వాడి దగ్గరల్లా బిరుదులు పుచ్చుకున్నాడు. రానురాను యీ బిరుదులు పుచ్చుకునే వారి సంగతి అటుంచి యిచ్చే వారి అర్హతలేమిటో గ్రాహ్యం కావడం లేదు. నాగేశ్వరరావుకు

నటసామ్రాట్ బిరుదునిచ్చారు ఎవరో. అదే బిరుదును శ్రీ ఎస్. వి. రంగారావుకు కూడా యిచ్చారు మరెవరో! కృష్ణకుమారికి నటసామ్రాజ్ఞి బిరుదివ్వడానికి నాగేశ్వరరావు ప్రోద్బలం తిరుగుతున్నారట యింకెవరో? సావిత్రిని హైద్రాబాద్‌లో ఏనుగెక్కించి నటీశిరోమణిబిరుదిచ్చారట! సావిత్రి నటీశిరోమణి అయితే కృష్ణకుమారి నటసామ్రాజ్ఞి కాబోతోంది. దీన్నిబట్టి తక్కిన తారలు కూడా ఎగబడే అవకాశం లేకపోలేదు. ఈ బిరుదుల పిచ్చి భారతదేశంలో ఏ పరిశ్రమలోనూ కనబడదు. ఇలా బిరుదులు పుచ్చుకుని వూరేగాలనుకుంటే దిలీప్ కుమార్ రాజకపూర్ వగైరా మగతారలూ మాలాసిన్హా మీనాకుమారి వగైరా ఆడతారలూ ఎన్నిచోట్ల వూరేగలేరు? ఎన్ని బిరుదులు ప్రతి కిళ్ళీ బడ్డీ దగ్గరా లభించవు? రానురాను బొత్తిగా చిల్లర వ్యాపారంగా మారిపోయిన యీ బిరుదుల వ్యాపారం, ఆ బిరుదు నిశానీలతో నిర్మాతలు ప్రకటిస్తున్న తమ చిత్రాల ప్రకటనలూ హాస్యాస్పదంగా వుంటున్నాయి.

తెలుగు సినిమా పరిశ్రమలో బిరుదులందినా సన్మానాలందినా వూరేగినా మహోత్సరంభం జరిగినా అవి నాగయ్యా, రామారావు, రంగారావు, జి. వరలక్ష్మి, కన్నాంబ, వంటి కొంతమందికి మాత్రమే అర్హతమైనవి. అలాగే గుమ్మడివిషయంలో కూడా కొంత అర్థముంది. పదండి ముందుకు వంటి చిత్రాన్ని జాతీయావేశంతో తీసిన జగ్గయ్యను జాతిగౌరవించినా అర్థముంది. అంతేగాని గ్లామర్ మీదా సెక్స్ మీదా ఆధారపడి సాగుతున్న అనేకమందికి యీ సన్మానాలూ బిరుదులూ చూస్తుంటే ఎవరైనా అవహేళన చేస్తారంటే ఎందుకు చెయ్యరు! క్రమంగా యీ సన్మానాలంటే - బిరుదులంటే అర్హతగల కేరెక్టర్ యాక్టర్లకు కూడా సిగ్గుకలుగుతోంది. ఇటీవల ఆంధ్రా ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ వారు శ్రీ నాగయ్యను ఆయన షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగా సన్మానించదల్చి వెడితే ఆయన తిరస్కరించడం జరిగిందంటే అందులో ఎంతైనా అర్థముంది. మహామహులందరికీ యీ సన్మానాల మీద ఎంతటి అగౌరవ అభిప్రాయం ఏర్పడిందో గ్రహించవచ్చు. ఇటీవల ఒక ఆంధ్ర నగరానికి చెందిన పెద్దలు వచ్చి జమునను సన్మానానికి తరలిరమ్మనగా ఆమె ఆవిషయాన్ని ఒకనిర్మాతతో అనగా ఆ నిర్మాత యిలా అన్నాడు. "నువ్వింకా చిన్నదానివి. నీకు సన్మానం దేనికి? మహామహులైన పెద్దలుండగా నువ్వు సన్మానం జరిపించుకుంటూ కూర్చుంటే నీకే సిగ్గు వేస్తుంది. కాదంటావా? అటువంటి సిగ్గూ - ఆత్మ పరిశీలనా నీలో వుంటే ఆ పనికి ఒప్పుకోకు!" అని సలహా యిచ్చాడు. జమున తనకు సన్మానాలు అవసరం లేదని చెప్పేసింది. ఎవరో ఒకరికి సన్మానాలు చేసి తీరాలి గనుక ఆ అవకాశాన్ని కృష్ణకుమారికి రుద్ది తీసుకు వెళ్ళారు తర్వాత ఆ పెద్దలు! సన్మానానికి ఒక అర్హత అనేది అక్కర్లేదని అర్హత వున్నవాళ్ళకి సన్మానాలు అవసరం కావనీ కృష్ణకుమారి నాగేశ్వరరావు సాంగత్యంలో గ్రహించింది గనుక ఆమెకూ సన్మానార్హత వున్నదేమో! బి. సరోజాదేవి మన పరిశ్రమలోని చాలామంది తారలకంటె నాజూకుగా కాలెత్తి సెక్స్ చూపగలదన్నది ఆత్మబలంలో స్పష్టపడింది. తెలుగుతనం - తెలుగు దేశాభిమానం మూర్తీభవించిన నాగేశ్వరరావుకు కన్నడతార సరోజాదేవి అంటే చాలా మోజు. తనూ ఆమే కలిస్తే ఆ చిత్రం సక్సెస్ అని ఆయన నమ్మకం. అందుకే తెలుగు నిర్మాతలు ఆమెను బుక్ చేయాలని ఆదేశిస్తాడు. త్వరలో ఆమె సెక్సప్పీల్ సౌందర్యానికి కూడా ఒక సన్మానం ఏ విజయవాడలోనో చేయించి ఆమెకు కూడా ఒక ఘనమైన బిరుదును ప్రసాదింపజేస్తే తెలుగు జాతీ - దాని సంస్కృతీ కూడా పునీతమౌతాయి!!

\+ + +

ఉత్తమ నటుడు

గత సంవత్సరం చిత్రాలలో నర్తనశాల అవకశా విపరీతంగా విజయాన్ని సాధించి నటుడుగా రామారావు ఖ్యాతిని వియత్పథానికి తీసుకువెళ్ళాయి. యీ చిత్రాలకు ప్రజామోదమే కాకుండా ప్రభుత్వామోదం బహుమానాలూ కూడా లభించాయి. కేరక్టర్ యాక్టర్ అనిపించుకున్నాడు. ఆంధ్రపత్రిక బేలట్‌లో ఉత్తమ నటుడుగా ఎన్నుకోబడ్డాడు. యీ సంవత్సరం వచ్చిన చిత్రాలన్నిటిలోనూ పేర్కొనదగిన నటుడు గుడిగంటలులో రామారావే. మహారథి కర్ణలో కృష్ణుడుగా నటించి ఆయన దక్షిణాదిలో తెలుగుజాతి ప్రతిష్టకే కారకుడయాడు. కాగా అర్హత అనేది సహజంగా వున్నచోట సన్మానాలూ వూరేగింపులూ అవసరంకావన్నది తేలింది. ఏ వూరేగింపులూ సన్మానాలూ లేకపోయినా పబ్లిసిటీ బాకాలు లేకపోయినా ప్రజలూ ప్రభుత్వమూ అర్హతను ఒక కంటితో గమనిస్తునే వుంటాయన్నది కూడా తేలింది. రామారావు సంపాదించుకున్న యీ అభిమానమే ఆయనకు

సన్మానం. యీ ప్రభుత్వ మన్ననలే ఆయనకు బిరుదు నీరాజనాలు. వేరే ఏవీ అవసరం కావు. కనకాభిషేకాలనే తిరస్కరించిన మహానటుడికి మరేమి అవసరం గనుక! రామారావు యీ అఖండ విజయాలకు కారణం ఆయనలోని సునిశితదృక్పథమూ - ఆడంబరంలేని నడవడికలే. ఇటు ప్రజల - అటు ప్రభుత్వాల - మరోవైపున విమర్శకుల అనన్యాభిమానాన్ని సాధించుకున్న మహానటుడు శ్రీ రామారావు యిదే హృదయంతో - యిదే నిరాడంబరతతో - యిదే ఆత్మసంతృప్తితో మరో అడుగు ముందుకు సాగాలని ఆశిస్తారు ఆయనలోని మంచినిగ్రహించినవారు.

× × ×

ఉత్తమ నటి
ఉత్తమ సహాయనటుడు

కొంతకాలంగా ఆనందించవలసిన మరో పరిణామం ఏర్పడింది. చిన్నతనపు - తెలివితక్కువ ప్రవృత్తికారణంగా గత రెండేళ్ళు హీరోలకు దూరమై తెలుగుచిత్రాలను కోల్పోయిన జమున అనుభవాలద్వారా కొంతసంస్కారాన్నీ ఔన్నత్యాన్నీ పుంజుకుని బాధ్యతతో ముందడుగు వెయ్యాలనుకుంది. వేసింది. హీరోలిద్దరితోనూ నమ్రతగా - పరిశ్రమకు తిరిగి ఆశాజనకంగా చిత్రాల్లో నటించడం ప్రారంభించింది. 'మురళీకృష్ణ ఎలానడిచినా నటిగా చాలా బాగా చేసిందనిపించుకుంది. "మూగమనసులు"లో ఆ చిత్రంలో నటించిన మొత్తం తారాగణాన్నే తినికూర్చొంది. కక్షతో నటించింది. ఇంతటినటి వెనుకబడిపోయిందా? అని దిగ్భ్రమకలిగించింది. గతంలో ఆమెమీద అనేక కారణాలుగా ఏవగింపుకలిగిన వాళ్ళుకూడా ఆ చిత్రంలో ఆమె ప్రతిభకు జోహారు చేశారు. నాగేశ్వరరావూ, సావిత్రీ వంటి నాయక నాయకీమణులు జమున ముందు నిలబడలేక పోయారు. ఆమెను గత రెండుసంవత్సరాలూ ఆవేశించిన 'శని' గతసంవత్సరం చివరిభాగంలో ఒదిలిపోయాడు. "మూగమనసులు" ఆమెకు అఖండకీర్తిని అభిషేకించింది. మంచిమనసుతో ముందుకు సాగాలేగాని నటిగా ఆమె అతిత్వరలోనే మరింత మరింత ఖ్యాతిని సాధించుకోవడం సంభవం. కాగా యీ సంవత్సరం యింతవరకూవచ్చిన చిత్రాలలో ఉత్తమనటుడు రామారావు అన్నట్లుగానే వుత్తమనటి జమున అన్నవిషయాన్ని ఆంధ్రదేశమే ఆమోదించింది. అదేవిధంగా యీ యేడు యింతవరకూ వచ్చిన చిత్రాలలో సహాయ నటుడుగా - హాస్యనటుడుగా - హాస్యంలో విలన్‌గా "మూగమనసులు" అల్లు రామలింగయ్యకు కిరీటాన్ని పెట్టింది. రామారావూ జమునా అల్లు రామలింగయ్యా యీ సంవత్సరపు ఉత్తమ నటులన్నది యింతవరకూ తేలింది.

+ × ×

భయభక్తులులేని ప్రజలు

ఈ వాక్యాలురాయడం మొదలుపెట్టేముందే 'అమరశిల్పిజక్కన్న'ను గూర్చిన రిపోర్టులు చేరాయి కాగడా కార్యాలయానికి. చిత్రం అంతగా బాగుండలేదనీ, కలర్ ఒకమాదిరిగా వుందనీ, ఎవరూ పెద్దగా ప్రేక్షకుల్ని ఆకర్షించలేక పోయారనీ, చిత్రం ఏవరేజిగా పోవచ్చుననీ ఆ రిపోర్టులసారం. 'జక్కన్న'లో "నటసామ్రాట్టుశిల్పి సామ్రాట్టుగా నటించాడు." జక్కన్న నిర్మాణంలో నిర్మాతలు విశేష వ్యయప్రయాసలు పడ్డారనీ, తాను తనపాత్రకూ చిత్రానికీ న్యాయంచేయడానికి ఎంతైనా కృషిచేశాననీ, ఆంధ్రప్రజలు ఆ చిత్రాన్ని ఆదరించి ఆశీర్వదించాలనీ నటసామ్రాట్టు దినపత్రికలలో ప్రకటనలు యిచ్చి మరీ అమెరికా వెళ్ళాడు. అయినప్పటికీ ప్రజలాయన మాటను అంతగా ఖాతరుచెయ్యలేదు. నటసామ్రాట్టుపట్ల ఆంధ్రప్రజానీకం యింత భక్తిప్రపత్తులు లేకుండా వ్యవహరించడం శోచనీయం. నటసామ్రాట్టును ఏనుగునెక్కించీ కనకాభిషేకాలు చేయించీ - నగరాలు పువ్వులకు కరువువాచేలా మొత్తం పూలతోటల్నే ఆయనమీద గుమ్మరించీ ఏకైక నటుడుగా కీర్తించీ - ఆయన కాస్తా అమెరికా వెళ్ళగానే ఆయన నటించిన చిత్రాన్ని యింత అగౌరవించడం ప్రజలకు ఉచితంకాదు. ఆయన గత సంవత్సరం యీ సంవత్సరం కలిసి మొత్తం ఆరుచిత్రాల్లో నటించగా అదుర్తి అసామాన్య సాంకేతిక ప్రజ్ఞ కారణంగానూ జమున అప్రతిమానప్రతిభ కారణంగానూ ఒక్క మూగమనసులు మాత్రమే విజయాన్ని సాధించగా 'జక్కన్నను కూడా ఆదరించమ'ని ఆయన అభ్యర్థించినా పెడచెవిని పెట్టిన ఆంధ్రుల్ని ఏమనాలో అర్థంకాదు! రేపు నాగేశ్వరరావు అమెరికానుంచివచ్చి ఏమంటాడోఅన్నైనా భయంలేకుండాపోయింది ఆంధ్రజాతికి! ఇది విచారకరమే!

+ + +

ప్రజాబలంలేని తారాబలం

గత సంవత్సరం, ఈ సంవత్సరం ప్రముఖ తారాగణంతో వచ్చిన అత్తలు ఖర్చయిన చిత్రాలకు శనిపట్టింది. పుల్లయ్యగారి చిత్రమూ పూజాఫలమూ పునర్జన్మ చదువుకున్న అమ్మాయిలూ ఆత్మబలం గుడిగంటలూ కల

వారిపోడులూ వగైరా అన్నీ దెబ్బ తిన్నాయి. చిన్న తారాగణంతో వచ్చిన విఠలాచార్య 'గురువునుమించిన శిష్యుడు' 100 రోజులు నడిస్తే మరీ చిన్న తారాగణంతో వచ్చిన "బంగారు తిమ్మరాజు" 50 రోజులు గ్యారంటీ అనిపించుకుంది. యీ యిద్దరు నిర్మాతలూ అంతోయింతో లాభాలార్జించుకోగా పైన పేర్కొన్న చిత్రాలనిర్మాతలందరూ అంతోయింతో నెత్తిన కొంగేసుకున్నారు. కాగా ముందటేడూ యీ యేడూ ఒకవిధంగా పరిశ్రమకు చాలా మంచికాలం. సినిమాకు కావలసిందీ - ముఖ్యమైనదీ కథాబలం, నిర్మాత ఆత్మబలం తప్పితే తారాబలం కాదన్నది తేలింది. తారాబలంలేని - కథాబలం కూడా అంతగాలేని చిత్రాలనైనా ప్రజలు చూస్తున్నారుగాని తారాబలంవుండి కథాబలం లోపించిన చిత్రాలను మరీ ఏవగించుకోవడం జరుగుతోంది. గత యేడూ యీ యేడూ యింతటి మంచి సందేశానికి కారకులైన పై చిత్రాల ప్రముఖ నిర్మాతలతో పాటుగా విఠలాచార్యనూ భావనారాయణనూ కూడా మెచ్చుకోక తప్పదు!

× × ×



శ్రీధర్ తమిళంలో నిర్మించిన "కాదలిక్క నేరమిల్లై" (ప్రేమించడానికి టైమ్‌లేదు) కలర్ చిత్రంతో హీరోయిన్‌గా రాజశ్రీ తారాపథాన్ని అందుకుంది. ఇక హాస్యపాత్రలకూ చిన్న వేషాలకూ స్వస్తిచెప్పావని ప్రకటిస్తోంది తెలుగు నిర్మాతలకు.

పి. ఎ. పి. అధినేత

పి.ఎ.పి. అధినేత శ్రీ అనుమోలు వెంకటసుబ్బారావు బహు పెద్ద మనిషి. అతి మంచివాడు. కలుపుగోలు తనానికీ స్నేహ వాత్సల్యాలకూ యీ పరిశ్రమలో ఆయన్ను పేర్కొని మరొకర్ని పేర్కొన వచ్చు. ఎప్పుడూ చిరునవ్వునవ్వుతూ పచ్చగా కలకలలాడుతూ వుంటాడు. లక్ష్మి - బుద్ధభగవానుడూ ఆయనలో పీఠం వేసుకుని కూర్చున్నారా అనిపిస్తాడు చూపరులకు. పెద్దా చిన్నా అనే భేదం లేకుండా ఎవరి కష్టసుఖాలనైనా తనవిగా చూసుకుని ఆదరణతో వీపు చరిచే అతి సుకుమారమైనది ఆమనస్సు. ఇల్లరికానికి ముందు ఆ చిత్రాన్ని పూర్తి చెయ్యడానికి ఆయన కొన్ని కష్టాలు పడకపోలేదు. ఇల్లరికమూ, తర్వాత వచ్చిన రెండు చిత్రాలూకూడా ఆయన్ను ఆర్థికంగా చాలా పైకి తీసుకువెళ్ళాయి. డబ్బుతోపాటు హృదయంకూడా పెరిగిన సంస్కారి ఆయన. పరిశ్రమలోన ఏ పోలిటిక్సూ ఆయనకు అక్కర్లేదు. అందరికీ మంచి యిచ్చిపుచ్చుకుంటూ వుండడమే ఆయన తత్వం. ఆయన చిత్రంలో వేషం లభించినా లభించకపోయినా, ఆయనతో అవసరాలు వున్నా లేకపోయినా ప్రతీవారూ ఆయన్ను బాగుండాలని కోరుకుంటారు. పత్రికలవారికి ఆయన హితైషీ ఆత్మీయుడూ. అటువంటి శ్రీ సుబ్బారావు యిటీవలి చిత్రం పునర్జన్మ అంత ఆశావహంగా నడవలేదంటే ఎవరికైనా విచారంగానే వుంటుంది. గత చిత్రాలవలెనే అఖండ విజయాన్ని సాధించ వలసిన ఆ కథా కథనం పూర్తి కావచ్చేసరికి ఆదోలా తయారయిందంటే అందుకు కారణాలు ఆ చిత్రంలో నటించినవారికీ, పరిశ్రమలోని కొంతమందికి బాగా తెలుసు. ఆ చిత్రం అనుకున్న విధంగా గత చిత్రాలలాగే ప్రశాంతంగా షూటింగ్ సాగలేదంటే అందుకు కారకులైన యిద్దరార్టిస్టులూ దర్శకుడూ కూడా గుండెలమీద చెయ్యివేసుకుని ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇందులో ఏ ఒకర్నీ నిందించవలసినపని ఎవరికీ వుండదు. నిర్మాత శ్రేయస్సు కోరవలసిన వ్యక్తులు నిర్మాత నష్టపోవడానికి కారకులయారన్న విచారం తప్ప

(తరువాయి 17వ పేజీలో)

హైదరాబాద్‌లో ఫిలిం పరిశ్రమ

ఆంధ్ర ప్రభుత్వానికి హైదరాబాద్ మూవీస్ మహజరు....

శ్రీ పి. గంగాధరరావు
నిర్మాత
హైదరాబాద్ మూవీస్

హైదరాబాదులో నిర్మించే చలనచిత్రాలకు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థికసహాయం చేయబోతున్న వార్త విని సంతోషించే వాళ్ళల్లో నేను ప్రప్రథముణ్ణి. ఎందుకంటే మన రాజధానిలో ఆరేళ్ళ క్రిందట మొట్టమొదటి తెలుగు చిత్రం "మా యింటి మహాలక్ష్మిని" నేను నిర్మించాను. ఆ చిత్రానికి నేటి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి గారే ప్రారంభోత్సవం జరిపారు. వారి చేతి చలువతో, ఆశీస్సులతో మన రాజధానీనగరంలో నిర్మించిన మొదటి తెలుగుచిత్రం ప్రేక్షకుల మన్ననలకు, పత్రికల ప్రశంసలతో పాటు కేంద్రప్రభుత్వ బహుమానానికీ కూడా నోచుకొంది.

ఆరేళ్ళ క్రిందట హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్రరాష్ట్రము అవతరించి మూడుకోట్ల ఆంధ్రులొక్కటై మూడుప్రాంతాలూ ఏకమైనాక తెలుగువాళ్ళ వివిధ వృత్తి వ్యాపారాలకు ఆంధ్ర ముఖ్యపట్టణమే కేంద్రమవుతుందనే నమ్మకంతో ఏనాటికైనా తెలుగు చిత్రపరిశ్రమ మదరాసునుంచి తెలుగుగడ్డమీదకు కదలి వెళుతుందనే అచంచల విశ్వాసంతో మన రాజధానిలో నా సహచరులతోబాటు చిత్రనిర్మాణం ప్రారంభించాను.

సౌకర్యాలు తక్కువైనా ఆశలకూ, ఆశయాలకు కొదవలేదు కనుక హైదరాబాదులోనే ఇప్పటికి మూడు తెలుగుచిత్రాలను నిర్మించగలిగాను ('మా యింటి మహాలక్ష్మి, జల్సారాయుడు, పెళ్ళికాని పిల్లలు). తెలుగు రాజధానిలో చిత్రనిర్మాణానికి పూనుకుంటే వచ్చే సాధకబాధకాలలో ప్రత్యక్ష అనుభవం గల నిర్మాతగా నా అభిప్రాయాలను పాఠకులకు, ప్రభుత్వానికి విన్నవించాలనే ఉద్దేశంతోనే నన్ను నేను ఇంతగా పరిచయం చేసుకోవలసి వచ్చింది.

ఒక చలనచిత్ర నిర్మాణంలో ప్రత్యేక సాంకేతిక నిపుణులే కాక, దుస్తులు, కుర్చీలు, సోఫాలు మొదలైనవి సరఫరా చేసే కంపెనీలవారూ, కాగితంపువ్వులు దగ్గర్నుంచి కాలసర్పాలదాకా కావలసినవాటిని అద్దెకిచ్చేవాళ్ళూ మొదలైన కొన్నివందల వృత్తులవాళ్ళతోడ్పాటు కావాలి. వీళ్ళేకాక ముడిఫిల్ము, మేకప్ సామానులు, సెట్టులకు కావలసిన కలప మొదలైనవి విక్రయించే వ్యాపారస్తులూ అందుబాటులో వుండాలి. ఇటువంటి అనుబంధ వ్యాపార సంస్థలన్నీ మద్రాసులోని చిత్రనిర్మాతకు అతి చేరువలోనే వుంటాయి, హైదరాబాదులో చిత్రనిర్మాణం చేసే నిర్మాత నటీనటులతోబాటు అన్నీ మద్రాసునుండి దిగుమతి చేసుకోవాలి. హైదరాబాదులో నిర్మాణవ్యయం తగ్గుతుందనుకున్నా అన్నీ దిగుమతి చేసుకోవలసినందువల్ల "లంకమేత-గోదావరి ఈత" సామెతగా అధికవ్యయం ఎప్పుడూ వుండనేవుంటుంది.

ఈ అదనపు ఖర్చులను వెనువెంటనే భర్తీచేయడానికే కాకపోయినా ఉత్తరోత్తరా కాస్త సంతృప్తినివ్వగలిగే పద్ధతిలో హైదరాబాదులో చిత్రాలు నిర్మించడానికి ముందంజవేసేటట్లు ప్రభుత్వం కొన్ని ఆర్థిక సహాయాలను ప్రకటించింది.

రాగల రెండేళ్ళలో హైదరాబాదులో నిర్మించే ప్రతి చిత్రానికీ ప్రభుత్వం 50,000 ల రూపాయలు విరాళ మివ్వబోతున్నందుకు సంతోషమే. అయితే ఈ ప్రోత్సాహాన్ని, సౌకర్యాన్నీ యెంతమంది నిర్మాతలు వినియోగించుకోగలరు? నేడు ఆంధ్ర రాజధానిలో వున్న దొక్కటే స్టుడియో. అందులో వున్న నిర్మాణ పరికరాలూ, యంత్రాలూ ఏక కాలంలో రెండుమూడు చిత్రాలకు తప్ప యెక్కువవాటికి ఉపయోగించుకోలేనంత స్వల్పసంఖ్యలో వున్నాయి. అందుచేత ఆ స్టుడియో వాడుక కాతాదార్లలో కొలదిమందే ఈ ప్రభుత్వసహాయాన్ని గుత్తకుబుచ్చుకొని ఇతర చిత్రనిర్మాతలు యెంత ఉత్సాహపడినా నిర్మాణసౌకర్యాలు లేనందువల్ల ప్రభుత్వ సహాయాన్ని పొందలేకపోయే అవకాశం వుంది. ఇటువంటి శోచనీయమైన పరిస్థితిని

16వ పేజీ తరువాయి)

మరేదీ లేదు. నిర్మాత కొంగమాటస్తుడు గనుక ఏమీ చెయ్యలేకపోవచ్చు. ఎవర్నీ ఏమీ అనలేకపోవచ్చు. కొందరి ప్రాబల్యాలు కారణంగా ఎవర్నీ తీసెయ్యలేకపోవచ్చు. కనుక భవిష్యత్తులోనైనా అటువంటి వాతావరణం తిరిగి యేర్పడకుండావుంటే మంచిదన్న ఆశయమే యీ నాలుగు వాక్యాలకూ కారణం. ✱

తప్పించడానికే హైదరాబాదులో చిత్రనిర్మాణంతో బాటు స్టూడియో నిర్మాణానికికూడా ప్రభుత్వం సహాయం చేయ సంకల్పించింది అక్కడ కట్టే ఫిలిం స్టుడియోలకు తలాక అయిదులక్షల మూలధనాన్ని ప్రభుత్వం అప్పుగా ఇవ్వబోతోంది. ఇది చాలా ముదావహమే. అయితే ఇందులోకూడా చాలా ఇక్కట్లున్నాయి.

చిత్రాలకు యాభై వేలరూపాయల సహాయాన్ని ప్రభుత్వం రెండేళ్ళపాటు మాత్రమే చేస్తుందట. ఈ పరిమితికాలంలో యెన్ని స్టుడియో నిర్మాణాలు సాగుతాయి? పునాదులు వేసినా, స్టుడియో సౌకర్యాలన్నీ నిర్మాతలకు అందుబాటులోనికి వచ్చేసరికి పుణ్యకాలం కాస్తా దాటిపోతుంది. రెండేళ్ళ గడువు మించిపోతుంది. యాభై వేల సహాయం అక్కడ హైదరాబాదులోని కొద్దిమంది గుత్తనిర్మాతలకే సంక్రమిస్తుంది. మనకెందుకని ఇతర చిత్రనిర్మాతలు ప్రభుత్వ సదుద్దేశాన్నే శంకించే పరిస్థితి రావచ్చును.


ప్రభుత్వానికి పక్షపాతం లేదు. కొద్దిమందిని ప్రోత్సహించడానికే కాక ఆంధ్ర రాజధానికి తెలుగు చలనచిత్రరంగాన్ని తరలించే ఉద్దేశ్యంతోనే ఈ ఆర్థికసహాయ కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టిందని ఋజావు చేయాలంటే హైదరాబాదులో మరో రెండు స్టుడియోలు నిర్మించాకనే చిత్రాలకు ఆర్థిక సహాయం చేయడమనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించాలి. స్టుడియో సౌకర్యాలు లేనిదే చిత్రాలకు ఆర్థికసహాయం చేస్తామనడం నేలవిడచి సాము చేసినవాడికే సహాయం చేస్తామనడం వంటిది. కాబట్టి నిష్పక్షపాతంగా నిర్మాతలకు ఆర్థికసహాయం లభించే పద్ధతిలో ప్రభుత్వం తన సహాయ సౌకర్యాలను మార్పు చేయాలి. అప్పుడే తెలుగు చిత్ర నిర్మాతలందరూ హైదరాబాదువైపు మహాప్రస్థానం మొదలుపెడతారు. *



కృష్ణకుమారి ఎన్నో వేషాలు వేసింది. ఇలాటి బరువులెన్నో మోసింది. నాగేశ్వరావుతో జంట కలిశాక యిలాటి పైబరువులకు తెరమీద స్వస్తి చెప్పింది. ఆయనతో కలిసి "ప్రేమ" నటించడంలో విజయాన్ని సాధించింది. మరి కొందరి ప్రక్కనకూడా ఆమె విజయాల్ని సాధిస్తూనే వచ్చినా ఆమె ఆశయం సఫలీకృతమై రెట్టికి రెట్టింపు రేటు పెరిగింది నాగేశ్వరావు అండవల్ల నేనట! ఆ కృతజ్ఞత ఆమెలో వుంది గనుకనే 4 రోజుల పనికి 22 రోజులు గడపి వచ్చింది యీమధ్య హైదరాబాద్‌లో జరిగిన నాగేశ్వరావు ఫంక్షన్స్‌లో! మద్రాసులో వుండే 20 చిత్రాలకన్న నాగేశ్వరావుతో ఒక్క చిత్రం వచ్చినా ఆ కళ్ళలో తేజస్సు ప్రజ్వలిస్తుంది!

విజయవంతంగా నడుస్తోంది!

3-4-64



అహో! ఆంధ్ర దేశోద్ధారకా!! అభినవ విశ్వదాతా!!!

మరి "బ్లాక్ మనీ" త్యాగంచేయరాదూ?

—'' ఝంఝామారుతం''

మద్రాసు నుంచి హైద్రాబాదుకు తరలివెళ్ళేముందు నాగేశ్వర్రావు ఆంధ్ర మంత్రివర్గ సభ్యుల్నీ సంజీవరెడ్డినీ ఏ విధంగా ఆకట్టుకున్నాడో తెలియదుగాని ఆయన హైద్రాబాద్‌లో అడుగు పెట్టినప్పటి నుంచీ ప్రభుత్వ పరంగా తను అనుకున్న వాటినీ- తన అభిమతాల్నీ సాధించుకు వస్తూనే వున్నాడు.

తెలుగు దేశంలో తెలుగు సినిమా పరిశ్రమ నెలకొల్పి మొత్తం పరిశ్రమను అక్కడకు తరలించడమే తన సత్సంకల్పంగా ఆంధ్ర మంత్రివర్గాన్నీ - శ్రీ సంజీవరెడ్డినీ ఆయన ఆకర్షించాడు. తెలుగు పరిశ్రమ తెలుగు దేశంలోనే నెలకొంటే వుండే లాభాలేవో ఆయన అంకెలూ గీతలూ గీసి ఆంధ్ర ప్రభుత్వాన్ని నమ్మించాడు.

గత మూడు నాలుగేళ్ళ క్రితం - హైద్రాబాద్‌లో సాహసించి తొలిసారిగా చిత్ర నిర్మాణానికి ఉపక్రమించి - అనేక శ్రమదమాదులతో అక్కడ చిత్రాలనునిర్మించిన నిర్మాతల మొరలనూ - వారి అంకెలనూ గీతలనూ అప్పట్లో ఆంధ్ర ప్రభుత్వం ఖాతరు చేయలేకపోగా సానుభూతిని కూడా చూపలేదంతగా. అదే ప్రయత్నానికి తన స్వంతవ్యక్తులనదగిన నలుగురు నిర్మాతలతో నాగేశ్వర్రావు వుపక్రమించగానే యిదేదో గొప్ప జాతీయోద్యమంగా భుజాన వేసుకుని ఆంధ్ర ప్రభుత్వం ముందుకు దూకడం ప్రారంభించింది. సినిమా పరిశ్రమకుమూలస్తంభాలనదగిననిర్మాతల మొరలకూ అభ్యర్ధనలకూ ఏనాడూ విలువివ్వని ప్రభుత్వాలు నాగేశ్వర్రావు వంటి తారలు కదలగానే ఎలా ముందుకు నడుస్తాయో దీన్ని బట్టి గ్రహించవచ్చు. మొత్తం మీద స్టార్ వేల్యూలో నిర్మాతలే కాకుండా ప్రభుత్వాలు కూడా పడి కొట్టుకుంటున్నాయనడానికి యిదే నిదర్శనం.

సినిమా పరిశ్రమ అంటే నాగేశ్వర్రావేననీ - నాగేశ్వర్రావంటేనే సినిమా పరిశ్రమ అనీ భ్రమించింది ఆంధ్ర ప్రభుత్వం. అందుకే నాగేశ్వర్రావు మాటలను పరిపూర్ణ విశ్వాసంతో స్వీకరించి ఆంధ్ర ప్రభుత్వం ప్రజల్లో ఆయనపట్ల గల స్టార్ క్రేజ్‌ను మరింత ప్రోత్సహించింది. మంత్రివర్గ సభ్యులు కొందరిలో నాగేశ్వర్రావు సాధించుకున్న పరపతిమేరకూ - ఆయన చూపిన అంకెల గారడీ మేరకూ ప్రభుత్వం ఆయన కోరిన అభ్యర్ధనలను నెరవేర్చడాన్ని ప్రకటించింది. హైద్రాబాద్‌లో చిత్రాలు తీసే నిర్మాతలకు చిత్రానికి 50000 రూ. లను రెండేళ్ళపాటు సబ్సిడీలు యివ్వ నామోదించింది. అక్కడ రెండు స్టూడియోలు కట్టుకోగల యిద్దరికి చెరి 5 లక్షలూ రెండేళ్ళపాటు వడ్డీలేని అప్పుగా యివ్వడానికి ముందుకు వచ్చింది. అక్కడ తయారయే చిత్రాలలో ఏటా ఒక ఉత్తమ చిత్రానికి 50000 నగదు బహుమానం యిస్తామని ప్రకటించింది.

నాగేశ్వర్రావు ప్రయత్నాల సారాంశంగా ప్రభుత్వం చూపిన యీ ఔదార్యం ప్రశంసార్హం కాదని పరిశ్రమలోని ఏ ఒకడూ అనడు. కాని వచ్చిందల్లా ప్రభుత్వం తీసుకున్న యీ నిర్ణయాలు సినిమా పరిశ్రమ హితానికి ఎంత ఉపయోగపడతాయి? ఇందులో రాగల - ఏర్పడగల పరిస్థితులూ పరిణామాలూ యెట్టివి? అన్నవే. ప్రభుత్వదృక్పథంలోని మంచి చెడ్డల్ని తర్వాత పరిశీలించవచ్చుననుకుంటే - అసలు ప్రభుత్వం కేవలం ఏ ఒకరి మాటలు నమ్మి యిటువంటి నిర్ణయాలకు వచ్చిందో ఆవ్యక్తివ్యక్తిత్వాన్ని కొంత పరిశీలించక తప్పదు. యీ పరిశీలనలో నాగేశ్వర్రావు తెలుగుతనమూ - తెలుగు దేశంలోనే తెలుగు పరిశ్రమవుండాలన్న ఆయన తపనా - అందులోని ఆంతర్యమూ బోధపడతాయి.

ఈ నాడు తెలుగుగడ్డమీదనే తెలుగుపరిశ్రమ వుండాలన్న జాతీయ నినాదాన్ని లేవదీసి - తద్వారా ప్రజల్లో మరింత అభిమానాన్ని సాధించుకోవాలని తపనపడుతున్న నాగేశ్వర్రావు మద్రాసులో వుండగా చూపిన ఆంధ్రాభిమానం యేమిటో మద్రాసులో వేదిక ఎక్కి వివరించగలడా?

యిటీవలి ఒకటి రెండు చిత్రాలు మినహాగా తక్కిన - తన సంస్థ (అన్నపూర్ణా) నిర్మించిన చిత్రాలన్నిటినీ ఆయన మద్రాసులో తమిళంలో నిర్మించలేదా? అవీ తెలుగులోలాగే తమిళంలోకూడా ఘన విజయాల్ని సాధించగా ఆయన 'యికముందు తమిళ - తెలుగు (డబుల్ వెర్షన్) చిత్రాలలోనే తప్ప కేవలం తెలుగు చిత్రాలలో పనిచెయ్య'ననీ 'తెలుగు నిర్మాత యిచ్చే డబ్బు కంటె తమిళ చిత్రానికి వచ్చే డబ్బే

ఎక్కువ గనుక డబుల్ పెర్సన్ తీసే వారి చిత్రాలలోతప్ప నటించనని వ్యవహరించలేదా? ఆవిధంగా ప్రతి డబుల్ పెర్సన్‌కూ ఆయన లక్ష రూపాయలకు రేటు పెంచి నటిస్తూ కేవలం తెలుగు చిత్రంలో నటించమని అర్థించిన నిర్మాతల్ని తిరస్కరించలేదా? కేవలం తెలుగులో చిత్రాన్ని నిర్మించుకుందుకు వచ్చిన అమాయకుల్ని కొందర్ని తమిళ రంగంలోకి దింపి వారిచేత తమిళ చిత్రాలు తీయించలేదా? ఈ విధంగా తనకు తమిళ చిత్రాల మీదా - అందులో వచ్చే లాభాల మీదా మోజు పెరిగి ఎంతమంది నిర్మాతలచేత ఎన్ని లక్షలు తమిళ చిత్ర నిర్మాణంకోసం ఖర్చుపెట్టించలేదు? తద్వారానూ - తన సంస్థ ద్వారానూ ఎందరు తమిళ నటులూ తమిళ టెక్నీషియన్సూ తెలుగువారి లక్షల్ని తినేలా చెయ్యలేదూ? తమిళంలో తన గిరాకీ పడిపోగానే - తమిళులు అనేక కారణాలుగా తనను విసర్జించుకోగానే యీనాడు అమాంతంగా గత చర్యలన్నీ గాలికిపోయి ఆంధ్రత్వం ఆవేశించిందా యీయనను?

తమిళంలో శివాజీ గణేశన్ జెమినీ గణేశన్ వగైరా హీరోలు ఉధృతస్థాయికి వచ్చేవరకూ నాగేశ్వరరావు గౌరవానికి మద్రాసులో ఏలోటూ కలుగలేదు. వారు పైకి వచ్చినా ఆయనమీద వారి గౌరవం చల్లారలేదు. కాని వారు పైకి రావడమే - వారికి మద్రాసు ప్రజా-ప్రభుత్వ రంగాల్లో కొంత పలుకుబడి ఏర్పడడమే తన ఘనతకు లోటు అనుకోవడం వరకూ రాగానే వారు నాగేశ్వరరావును అల్పస్థాయి కలవాడుగా చూడడం మొదలుపెట్టి వుండచ్చు. తమిళ నటులు ఎంత గొప్ప నటులైనా



రొమేన్స్ తొలిఘట్టాన్ని దాటివుంటుంది! - సాధారణంగా మగవాడు ఆవేశపరుడూ క్షణికోద్రేకి! అమ్మాయిలో కాంక్షలు రగిలేవరకూ కూడా ఆగలేడు. అబ్బాయి నడుం వాల్చేటప్పటికి అమ్మాయికి కాంక్ష పుడుతుంది. కాగా పై దృశ్యం రెండో ఘట్టానికి నాంది అనుకోవచ్చునేమో! మూలమూలల్లో కులుకుతూ దోబూచులాడుతోంది జమున యౌవనం. సురేష్‌వారి 'రాముడు-భీముడు'లో రామారావుతో ఆమె కొత్త శృంగారాలను సృష్టిస్తోంది.

తెలుగులో రాణించ లేనట్టే క్రమంగా నాగేశ్వరరావు కూడా తమిళ తెరమీద తమిళ హీరోలతో పోటీపడలేక వీగిపోవడమే జరిగింది గాని మరొకటికాదు. కాగా నాగేశ్వరరావు తన వ్యక్తిత్వం దెబ్బతినిపోయిందని - మరే తెలుగునటుడూ పడని బాధపడి - మద్రాసును ఒదిలెయ్యడానికి సంకల్పించాడు. నాగేశ్వరరావుకిచ్చిన వీడ్కోలు సభలో శ్రీ పి. పుల్లయ్య అన్నట్టు "ప్రభుత్వ ఆహ్వానాల్లో తన పేరు వుండడం లేదని హైదరాబాద్‌కు పారిపోవలసిన అగత్యంలేదు" అనేక వ్యక్తిగత మానసిక కారణాలుగానూ - మద్రాసులో తన మనస్తత్వం కారణంగానూ నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తన నలుగురు నిర్మాతలతోనూ వెళ్ళిపోయి ప్రశాంతంగా వుండదల్చాడనుకున్నారే గాని మద్రాసు తెలుగు పరిశ్రమలోని ఏ ఒక్కరూ ఆయనలో అమాంతంగా యింత ఆంధ్రత్వం ముంచుకు వస్తుందని వూహించలేకపోయారు.

మద్రాసునుంచి వెళ్ళిపోయేముందైనా నాగేశ్వరరావు మద్రాసులోని తెలుగువారికి గాని - తెలుగు పారిశ్రామికులకుగాని - కనీసం తన సహనట నటీమణులకుగాని తన ఉద్దేశాన్ని వెల్లడించాడా? వెల్లడించకపోయినా వూరుకున్నాడా?

తానేదో సాధించబోయ్యే ఘనకార్యంలో వాటా మరొకరికి దక్కకూడదనుకున్నాడో యేమో గాని కొన్ని అబద్ధాలు మాట్లాడి వెళ్ళాడు. ఇలాంటి అబద్ధాలూ అత్మవంచనలూ తక్కువ తరహా గుణాలే అయన్ను క్రమంగా సినిమా పరిశ్రమలోని పలువురికి దూరం చేస్తూ వచ్చాయి!

మద్రాసునుంచి మకాం మార్చే ముందు ఆయన తెలుగు తమిళ పత్రికల వాళ్ళని యింటికి 'టీ' కి పిల్చి - అనవసర వృద్ధ ప్రసంగాలు కొన్ని చేసి - ఆ తర్వాత తమిళదేశంలో ఆ పత్రికల వ్రాతల్లో నీచమైన నిందలకు గురి అయాడు, ఆ సభలో మాట్లాడుతూ ఆయన తెలుగు పత్రికలవారితో "నేను కేవలం పిల్లల తెలుగు చదువు నిమిత్తం వెడుతున్నాను, హైద్రాబాద్‌లోనూ ఏలూరులోనూ మరోచోటా వేరే పరిశ్రమలు పెట్టుకున్నాను గనుక దగ్గరవుండి చూసుకుందుకుగాను హైద్రాబాద్‌కు తరలిపోతున్నాను. ఇంతకంటే మరో ప్రయోజనమూ కారణమూ ఏదీలేదు. నేను ఏడాదికి 4 చిత్రాల్లో కంటె పని చెయ్యలేను. నాకు ఎక్కువ విశ్రాంతి అవసరం. నా నలుగురు నిర్మాతలూ అక్కడ స్టూడియోకే వచ్చి నాపని చేసుకుంటారు" అని ప్రకటించాడు.

ఆ ప్రకటనమీద కొన్ని పత్రికలు "కాదు. నువ్వు అక్కడకు ఏదోమిషమేదే వెడుతున్నావు. అదేదో మాకు అంతగా తెలియకపోయినా నువ్వు సామాన్యుడవు కావన్నది మాత్రం తెలుసు" అని వ్యాఖ్యానించగా "ఛా! ఛా! అంతకు మించి మరే వుద్దేశమూ లేదు." అన్నాడు.

"సినిమా పరిశ్రమను హైద్రాబాద్‌కు తరలించే ఉద్దేశం ఏమైనా వుందా?" అని ప్రశ్నించగా నాకంత ఓపికలేదు. అంత సమర్థతే వుంటే యింకేం కావాలి? అయినా నేనెవర్ని ఆ ప్రయత్నం చెయ్యడానికి! అందుకు పరిశ్రమలోని మహామహులంతా ఆలోచించవలసిందే" అన్నాడు ఛలోక్తిగా!

మద్రాసులో యీ విధంగా మాట్లాడిన నాగేశ్వర్రావు హైద్రాబాద్‌కు వెళ్ళిచేసినదేమిటి? ఎందుకా అబద్ధాలు అనవసరంగా మాట్లాడాలి? "అవును. నేను ఆ ప్రయత్నం మీదే వెడుతున్నాను" అని అంటే ఆయనకు రాగల నష్టమేమిటి? ఎవడైనా కాదంటాడా?

మద్రాసులో వున్న నలుగురు మహామహుల్ని సంప్రదించి వార్ని కూడగట్టుకుని సంయుక్తంగా ఆ ప్రయత్నంచేస్తే వ్యక్తిగతంగా తన ఒక్కడికి రాగల కీర్తిని వాళ్ళుకూడా కూడా పంచుకుని పోతారన్నదేగాదా ఆయన తపన! ప్రతి చిన్న విషయంలోనూ ప్రతి పెద్ద విషయంలోనూ కూడా ఆయనకు ఎంత వ్యక్తిగత స్వార్థం ప్రలోభం వున్నాయో యింతకంటె మరో ఉదాహరణ దేనికి! పోతే - ఆంధ్రత్వం మూర్తీభవించిన నాగేశ్వర్రావు నటుడుగా తప్పితే సినిమా పరిశ్రమకు ఒనగూర్చిన ప్రత్యేకమైనమేలేమిటి? ఏ పరిశ్రమలో ఆయన యింతటివాడైనాడో - ఏపరిశ్రమలో ఆయన యిన్ని లక్షలార్జించాడో ఆ పరిశ్రమకు ఆయన చూపిన కృతజ్ఞతా - యిచ్చిన బలమూ ఏమిటి? నాగిరెడ్డి ఎన్ని లక్షలార్జించినా ఎన్ని లక్షలు ఖర్చుపెట్టినా యీ పరిశ్రమలో నే ఖర్చుపెడుతున్నాడు. వాసన్ కూడా అంతే. యీ పరిశ్రమలోని ప్రతి నిర్మాతా అంతే. ప్రతి టెక్నీషియనూ అంతే. చివరికి శ్రీ ఎన్. టి. రామారావు కూడా తాను ఆర్జించిన లక్షల్ని ధియేటర్ల నిర్మాణం ద్వారా యీ పరిశ్రమలో నే ఖర్చుపెడుతున్నారు. యీ పరిశ్రమలోని ప్రతివారూ తమ లక్షల్ని కోట్లనూ యీ పరిశ్రమలో నే ఖర్చుచేస్తూ లక్షలాది ప్రజలజీవితాలకు ఆధారభూతులవుతుండగా నాగేశ్వర్రావుచేస్తున్నదేమిటి? యీ పరిశ్రమలో సంపాదించిన ధనాన్ని పల్వరైజింగ్ మిల్స్‌కూ ఎరువుల ఫాక్టరీలకూ ఉపయోగిస్తున్నాడు. తన పేరు ప్రతిష్ఠించగల విద్యాలయాలకిస్తున్నాడు. యదార్థం ఆలోచిస్తే ఏ పరిశ్రమలో తాను యింతవాడైనాడో ఆ పరిశ్రమను పూర్తిగా విస్మరించి —ఏదో నాడు తప్పుకో దల్చడం కాదా యిది? పరిశ్రమపట్ల ఆయన ప్రేమకు నిదర్శనమనే అనాలా దీనిని? కాగా పైవిషయాల్ని బట్టి నాగేశ్వర్రావుకు సినిమా పరిశ్రమపట్లఎంత కృతజ్ఞతాభావమున్నదీ - ఆంధ్రదేశంపట్ల యెంత మోజున్నదీ నగ్నంగా గోచరిస్తూనే వున్నది. కంటికి కనుపించే సత్యాలకు వేరే అర్థమక్కరలేదు.

అసలు విషయానికివస్తే యిప్పుడు మద్రాసులోని అసంఖ్యాక తెలుగు పారిశ్రామికుల్ని సంప్రదించకుండా మంచీ చెడూ ఆలోచించకుండా నాగేశ్వర్రావు ఆకర్షణలకు లొంగి ఆంధ్ర మంత్రి వర్గం చేసిన నిర్ణయాలలో ఎంత మంచివున్నదీ పరిశీలించడం అవసరం.

హైద్రాబాద్‌లో చిత్రాలు తియ్యడంవల్ల తెలుగువారి డబ్బూ - ఆదాయమూ అక్కడే ఖర్చు జరిగే అవకాశమున్నదని నాగేశ్వర్రావు ఆంధ్ర ప్రభుత్వాన్ని నమ్మించాడు. కనుక హైద్రాబాద్‌లో నాగేశ్వర్రావు మాట మేరకు చిత్రాల్ని తీస్తున్న నిర్మాతలు హైద్రాబాద్‌కు తమ డబ్బుతో పాటు మకాం మార్చకుండా యింకా మద్రాసులోనే వున్నారెందుకు? వీరికి యీ

సంవత్సరం ప్రభుత్వం యిచ్చే సబ్సిడీలు కూడా ముట్టనున్నాయిగదా!

హైద్రాబాద్‌లో చిత్రాలు తీసి ఆదాయాల్ని మద్రాసులోనే ఖర్చుపెట్టుకునే నిర్మాతలే తన నలుగురూ అయినప్పుడు తెలుగు నిర్మాతలడబ్బు తెలుగు దేశంలోనే ఖర్చవుతుందని ఆయన చెప్పింది అబద్ధం కాదా?

ఇది యిలావుండగా ఆంధ్రత్వంతో ఒక జాతీయోద్యమాన్ని వ్యక్తిగతంగా భుజస్కంధాల మీద ధరించిన నాగేశ్వర్రావు హైద్రాబాద్‌లో ఫిలిం పరిశ్రమాభివృద్ధికిగాను, తాను చేస్తున్న త్యాగమేమిటి? హైద్రాబాద్‌కు వెళ్ళాకా - ప్రభుత్వం సబ్సిడీలు ప్రకటించాకా తను తీసుకునే రెమ్యూనరేషన్ రెట్టికి రెట్టింపు పెంచేశాడనే వినిపిస్తోంది గాని 'నేను మద్రాసులో వున్నప్పుడు తీసుకునేదే తీసుకుంటాను' అనిగాని- 'బ్లాకుమనీ తీసుకోను' అనిగాని ప్రకటించ గలిగాడా?

కనీసం తాను బ్లాకు మనీ ఒదులుకుంటున్నాననకపోగా రేటు పెంచుకోవడమే నిజమైతే ఆయనలో ఆంధ్రత్వమున్నదనుకునేవాళ్ళు మూర్ఖులుగాని ఆయనను అనవలసిందేమిటి? తాను ఎట్టి త్యాగానికీ కించిత్తుకూడా సిద్ధపడకుండానే ఆయన ఆంధ్ర మంత్రుల్ని జాతీయోద్యమంలోకి దింపినట్టుగా దింపగలిగాడంటే ఆ ప్రతిభ ఎటువంటిదో వూహించుకోవలసిందే!

అనుక్షణం కేంద్ర మంత్రుల నుంచి రాష్ట్ర మంత్రులవరకూ తారలు బ్లాక్ మనీ తీసుకుంటూ పన్నులకు పంగనామాలు పెడుతున్నారని గోడుపెట్టడం తప్పితే ఆచరణలో వారినే ప్రోత్సహిస్తున్నారనడానికి యిది నిదర్శనం కాదా?

'నువ్వు ఒక చిత్రానికి తీసుకునే



గ్రహాల ప్రభావం సకల జీవరాసులమీదా అజేయంగా పనిచేస్తుంది. ప్రాణుల లాభనష్టాలకుగాని కష్టసుఖాలకుగాని ఆరోగ్యానారోగ్యాలకుగాని భీభత్సానికిగాని శాంతికిగాని దేనికైనాసరే గ్రహాల ప్రభావమే కారణం. అపకారాలూ ఉపకారాలూ గ్రహబలాలు. తక్కిన కారణాలు నిమిత్తాలు అని సందేశమిచ్చే 'నవగ్రహాపూజా మహిమ'లోని ఒక దృశ్యం.

డబ్బెంత? అందులో బ్లాకులో తీసుకునేదెంత? పరిశ్రమ అభివృద్ధికోసం ప్రభుత్వం ముందుకు వస్తుంది. కాని నువ్వు చేయగల త్యాగమేమిటి' అని శ్రీ సంజీవరెడ్డిగాని బ్రహ్మానందరెడ్డిగాని నాగేశ్వర్రావును ఒక్క ప్రశ్న కూడా వెయ్యకుండానే బుడుంగుమంటే గేలం వేసినట్టుగా వ్యవహరించారెందు చేత? ఇందులోవున్న పరస్పర అర్థాలూ అంతరార్థాలూ అంతర్యాలూ ఏమిటి? ఆంధ్ర మంత్రులు యీ ప్రశ్నను తమలో తాము వేసుకుంటే బాగుంటుంది!

ఆంధ్ర పరిశ్రమ ఆంధ్రదేశంలో వర్ధిల్లాలనడంలో ఎట్టి వివాదుకూ ఆస్కారంలేదు. ఎవరూ కాదనరు. కాని నాగేశ్వర్రావు వ్యక్తిగతలాభం కోసం, ఆయన కీర్తికోసం, ఆయన తాలూకు నలుగురు నిర్మాతలూ సబ్సిడీలు పొందడంకోసం యింత డ్రామా అనవసరం. ప్రభుత్వం ప్రకటించిన రెండేళ్ళలోపుగా ఆ సబ్సిడీలు ఆయన నలుగురు నిర్మాతలకూ తప్ప మరెవరికీ రావు. మరెవరికీ ఆ స్టూడియోలో చోటులేదు. తొలినుంచీ అక్కడ చిత్రాలు తీసుకున్నవారూ తీసుకుంటున్నవారూ మద్రాసుకు వెళ్ళగొట్టబడ్డారు. పోరబాటున యింకో రెండు స్టూడియోలు లేచినా మద్రాసులోనే అంతంతమాత్రంగా బ్రతుకుతున్న వేలాది తెలుగు పారిశ్రామికులు ఏమి నమ్ముకుని దేన్ని నమ్ముకుని పరుగుపెడతారు? పెట్టగలరు! కాగా మద్రాసులోని అశేష పారిశ్రామికలోకపు ఏకీకృతిలేని - ఆచరణసాధ్యంకాని యీ అక్కినేనివారి ఆంధ్రోద్యమం ఆయన వ్యక్తిగత కీర్తికాంక్షకూ ప్రభుత్వ నష్టానికీ తద్వారా ప్రజాద్రవ్య దుర్వినియోగానికీ తప్పితే మరి దేనికీ దోహదకారికాదు యిప్పట్లో!

నా కథా ప్రారంభాలు

శ్రీ కె. వి. ఆర్. ఆచార్య

(శ్రీ ఆచార్య సుప్రసిద్ధ సినిమా, నవలా రచయితలు. కథాకల్పనలో గడితేరినవారు. ఈ క్రిందనున్న కథనం ఆయన వూహించిన ఒక బ్రహ్మాండమైన కథకు ప్రారంభం మాత్రమే. అసలు కథాప్రారంభాలు ఎలా వుండాలో - ఎంత సస్పెన్స్‌తో సాగాలో వారు యీ 'ప్రారంభం'లో స్పష్టీకరించారు. మా పాఠకుల ఆనందం కోసం ప్రచురిస్తున్నాము. దీన్ని ముగింపు చేయమని పాఠకులు గట్టిగా కోరిననాడు వారి అభీష్టాన్ని మేము ఆచార్య గారికి తెలియజేయగలం.
—ఎడిటర్)

మేడగదిలో గోడగడియారం పదకొండున్నర కొట్టింది.. చిన్న టేబిల్ ముందు నిష్టతో ఓ కుర్రాడు చదువుకుంటున్నాడు. ఊరంతా ప్రశాంతంగా నిద్రపోతున్నా యీ కుర్రాడి అక్కర మరునాటి పరీక్షకు తయారీలో లగ్నమైంది.

మరోగదిలోంచి ఓ ముసలావిడ ప్రవేసించి, 'పదకొండున్నరైనా, యింకా పడుకోకుండా ఇదేమిట్రా రామూ! ఒళ్ళు పాడైపోదూ?' అని కుర్రాడి బల్లమీదున్న పాలగ్లాసు చూచి "అయ్యో నీచదువు బంగారంగానూ, పాలు చల్లారి పోలేదట్రా అలాగే వుంచావేం?' అన్నది.

'మరిచానవ్వా' అని ఆ పాలు తాగి మరలా చదవడంలో లీనమైనాడు.

'తెల్లవారకట్ల లేచి చదువుకోవాలిగానీ - ఇలా నిశిరాత్రిదాకా కుర్రాళ్లు చదువుకుంటే కళ్ళు పాడవుతాయి నాన్నా!. లేపడుకో' అంటూ రామం చేతిలో పుస్తకం అవిడే మూసేసింది. రామాన్ని జబ్బ పట్టుకొని, అతని మంచంమీద పడుకో పెట్టి, తను తన మంచం మీద పడుకుంటూ, 'అన్నట్లు రామం! ఆ గోడ దీపం వెలిగించి, ఈ పెద్ద దీపం ఆర్పి పడుకో బాబూ' అన్నది.

అవ్వ చెప్పినట్లే రామం గోడ దీపం వెలిగించి, పెద్ద దీపం స్విచ్ నొక్కాడు. దీపం ఆరగానే ఆగదం కాచీకటయింది.

ఉన్నట్టుండీ 'ఆకలీ!' అని దిగ్గరగా అరచిన శబ్దం విని రామం అదిరిపడి 'అవ్వా' అని వెఱ్ఱికేకతో పరుగునపోయి అవ్వ మీద పడ్డాడు.

'భయపడ్డావా బాబూ!' అంటూ అవ్వ రామాన్ని తన చేతుల్లోకి తీసుకొని వీపు తట్టింది.

'ఎవరవ్వా ఆ కేక పెట్టింది?' అని భయకంపిత కంఠంతో అడిగాడు రామం.

'ఎవరో పిచ్చాడు - అలానే రాత్రిళ్ళు అరుస్తూ తిరుగుతుంటాడు నువ్వెళ్ళి పడుకో' అన్నది.

'యెందుకలా అరుస్తాడు?,

'పిచ్చెక్కి—'

'పిచ్చాళ్లకి ఆకలీ అని అరిస్తే ఎవరైనా అన్నం పెట్తారా'"

'పెట్టరు'

'ఏం?'

'ఏమో!... వాకేం తెలును?'

"ఆ అబ్బికి మనం అన్నం పెడ్తే.?"

"అన్నం లేదు- గిన్నంలేదు - నువ్వెళ్ళి పడుకో. రేపు పరీక్షలో ఇదేరాస్తావా?" అని లేవదీసింది రామాన్ని...

"నాకు భయమేస్తోంది. ఇక్కడే పడుకుంటా" అని ఆమె పక్కనే పడుకున్నాడు.

ఒక నిముషం ఇద్దరూ మౌనంగా పడుకున్నారు...

'అవ్వా!'

'ఏం బాబూ!'

'పెద్ద దీపం వెలిగించవూ?

'భయం వేస్తోందా?'

'చీకటిగావుంటే ఆ అబ్బి ఇంట్లోకొస్తాదేమో?

'రాడులే పడుకో'

'నువ్వెప్పుడన్నా చూచావా ఆ అబ్బిని?'

'లేదు'

'యేం?'

'కనుపించడు'

'అంటే—?'

'వాడు మనిషి కాదురా'

"మనిషి కాడూ - ?!'

'.........'

'మనిషి కాకపోతే— ! ...మనిషిలా అరిచాడేం?"

"రాత్రిపూట వాడి గోడెందుకురా?'

'వాడెవడో చెప్పకపోతే నాకు నిద్దరపట్టదవ్వా'

'వాడు - '

'దెయ్యమా ?'

'కాదు...ఘూలి'

'అంటే ?'

'వాడి ప్రాణం అలా అరుస్తూ తిరుగుతుంటుంది'

'ప్రాణమా?...అంటే ఆ అబ్బి చచ్చిపోయాడా?'

'బస్సుకిందపడి చచ్చిపోయాడు పాపం"

'బస్సతన్ని పోలీసులు కొట్లో పెట్టలా?'

'పెట్టారు'

'ఆ బస్సు తోలినవాడ్నిగూడా

యింకో బస్సు కింద పడేయకూడదూ ?'

'వాడిమీద కేసుపెట్టి విచారించి జైల్లోతోశారు'

'భలేగా తిక్క కుదిరింది ... తరువాతేమైంది ?'

'పాపం ఈ అబ్బి చచ్చిపోయాడు'

'చచ్చిపోయాడా ?' అని రామం యెక్కడో శూన్యంలోకి అమాయికంగా చూచాడు...

'అయితే అవ్వా ! చచ్చినవాళ్ళంతా ఇలా ఆకలీ అని అరుస్తూ తిరుగుతారా? ... అయినా చచ్చినవాళ్ళు ఎలా మాట్లాడుతారు ?'

'అదే - వాడి ప్రాణం, ఇంకా ఈ ప్రాంతాల్లోనే తిరుగుతోందన్నమాట ... అలవాటుచొప్పున ఆ ప్రాణం ఆకలీ, ఆకలీ అంటూ తిరుగుతూంటుంది.

'అయితే ఆ ప్రాణాన్ని పిలిచి అన్నంపెట్తే తింటుందా ?

'ఎవరుపెడ్తార్రా పిచ్చివాడా?... భయంకదూ ?' 'పైగా, ఆ ప్రాణం గాలిలా ఎవరికీ కనుపించదు...ఉత్తకేకమాత్రం వినిపిస్తుంది'

'అవ్వా ! —నాకేమిటో భయంగావుందవ్వా! ఆ దీపం వెలిగించు.'' అన్నాడు ఏడుపుగొంతుతో.

అవ్వ లేచి దీపం వెలిగించి, రామానికో దుప్పటికప్పి జోకొట్టూ ప్రక్కనే పడుకుంది.

ఆలా పడుకునిపోయాడు రామం- అవ్వగూడా మరోఅయిదునిమిషాల్లో గురకపెట్టింది...అంతా ప్రశాంతం - గోడమీది గడియారంమాత్రం ఆ ప్రశాంతానికి తాళంవేస్తున్నట్లు, టిక్కు టిక్కుమంటూ ... కాస్సేపటికి 12 కొట్టింది...

దూరాన కుక్కలు మొరుగుతున్నాయి - కీచురాయి పిట్టలు కీచుమంటంమాత్రంతో రాత్రి ప్రశాంతత ఎంతగావుందో బోధపడుతోంది.

ఎక్కడో దూరాన!!...... అల్లంత దూరాన!!... గాలిలో తేలియాడుతూ, ... కీలగా ... మళ్ళా!! ...... అదే! ......అదే గొంతు!!...ఇందాకటిలాగే!!...... ''ఆకలీ!'' అని అరచినధ్వని, అతి కీలగా వినవచ్చింది గాలివాలున...

చటుక్కున రామం మేలుకొన్నాడు కాబోలు దుప్పటి తొలగించి, మంచంమీద లేచికూర్చుని గదిలో వెలుగుతున్న దీపం వైపు అలా చూస్తో వుండిపోయాడు. ఇంకోసారి ఆ ''ఆకలీ'' అన్న శబ్దం వినవస్తుందేమోనని కాబోలు, చెవులు నిక్కపొడుచుకొని తదేక ధ్యానంతో ఉన్నాడు......

ఎంత దూరంలోనో ఆకలీ అన్న కంఠం... గాలిపాటున వాలుగా; ఇందాక వినిపించిన దానికన్నా కాస్త బిగ్గరగా, దగ్గరగా వినిపించింది. ఏమిటో అనుకొని కదలిక కలిగింది రామంలో. అవ్వను పలుకరించకుండా, లేపకుండా, దొంగలా నెమ్మదిగా లేచి కిటికీ దగ్గరకు వెళ్ళి, యింకా వినాలనే భావంతో నిలబడ్డాడు. కాని, ఆకంఠం అలా అరుస్తూ దూరమైపోతోంది...... ఆధ్వని దూరమైపోవటం, రామానికి యేదో తనకు కాకుండా పోతున్నట్లు బాధ కలిగింది...అడుగులు చప్పుడు కాకుండా, తలుపు దగ్గరకు వెళ్ళి ఆగాడు...అవ్వ కదులుతుందేమో అని గమనించాడు. ఆవిడ నిశ్చలంగా పడుకునివుంది.,. అయితే ఇప్పుడేమిటి చేయటం??!!...అలా స్తబ్దై ఆయోమయంలోకి కళ్ళప్పగించాడు..హృదయంయేదో హెచ్చరించింది...అంతే గబుక్కున తలుపు తెరచాడు... మేడ మీది గదిలో దీపపు వెలుతురు మెట్లమీద పడింది. ఆ వెలుతురులో రామం నీడే చాలా పొడవుగా కనుపించింది. యింకో ఆలస్యం దేనికి?'' అన్నట్లనిపించింది. చకచకా మెట్లు దిగి వీధిలోకి వెళ్ళాడు...

అంత ధైర్యంగా మేడ దిగివచ్చినా వీధిలోకి రాగానే ఇకముందుకు సాగటానికి యెందుకో జంకాడు...ఏమిటో భయం?...... అలా రోడ్డుమీదకోసారి తలెత్తి చూచాడు... అంతా నిర్మానుష్యంగా వుంది. రోడ్డుకు ఇరువైపులా వెలుగుతున్న మునిసిపల్ దీపస్తంభాలు మాత్రం ఆరోడ్డుకు రెండు తోరణాల్లా ముచ్చటగా కనుపించాయి!. కాని అంతా చీకటి!.. నిశిరాత్రి!- ఎక్కడికో దూరంగా వెళ్ళిపోతున్న ఆ కంఠధ్వని! ఎలా వెళ్ళటం''... యెందుకు?? - ఏమో!!?? రామానికే తెలియదు... కాని. నిబ్బరం చేసుకొన్నాడు గుండెను... పయనం సాగించాడు శబ్దం వెళుతున్న వైపు...

రామం షుమారు ఇరవై గజాలు నడవగానే, అతని వెనుక ఒక ఇంటిలోంచి దీపం వెలుతురు రోడ్డుమీద పడ్డది. ఆ వెలుతురులోంచి, రామంలాంటి కుర్రాడొకడు నడుస్తున్న రామాన్ని చూచి వెనుక వెంబడించాడు. కాని, రామానికి వెనుకవస్తున్న కుర్రాడి సంగతి తెలియదు.

ఇలానే రెండో కుర్రాడు ఒక ఇరవై గజాలు పోగానే, మరో కుర్రాడు ఇంకో ఇంట్లోంచి బయటికొచ్చి ముందు వెళుతున్న ఇద్దర్ని వెంబడించాడు... ఇలా సుమారు ఒకరి వెనుక ఒకరికి తెలియకుండా ఇంకొరుచొప్పున 20 మందికుర్రాళ్ళు రామాన్ని అనుసరించి నడుస్తున్నారు...ఆ నిశీధిలో నిర్మానుష్య అగమ్యస్థానానికి....,.

రామం ''ఆకలీ'' అని అరచ్చిన

శబ్దం ఎక్కడిదో ఆ అరుస్తున్న వ్యక్తి ఎలా ఉంటాడో - అవ్వ చెప్పిన గాలి అన్నమాట నిజమో, అబద్ధమో తెలుసుకోవాలనే భావంతో ఇల్లు కదలాడని మనం ఊహించ కలుగుతాం.....మరి ఈ మిగతా 20 మంది??...వాళ్ళు కూడా రామంలాగే "ఆకలీ" అనే కంఠం విన్నారా?.....బహుశా... రామంలో ఉద్భవించిన ఊహాలే మిగతా వారిలో కూడా అంకురించి వుండాలి.

అలా...వెనుక తన్నెవరు వెంబడిస్తున్నారోనన్న వెనుక చూపు లేకుండా, రామం తను నడుస్తున్న రోడ్డు ననుసరించి, ఊరి చివరిదాకా వచ్చాడు...ఆ రోడ్డు అక్కడితో ఆగిపోయింది...తను విన్న ఆకలీ కంఠం యీదిశగుండానే ఎక్కడికో వెళ్ళినట్లు అతనికి గుర్తు...ఇహ ఎటూ దార్లు లేవు...ఆ అబ్బి ఎటు పోయాడో!!...గాలికి దార్లెందుకు? అలా ఎగిరిపోయిందేమో!!... అని ఏవేవో ఊహిస్తూ నలుదిశలా చూచాడు. ఎదురుగా ఓ పెద్ద రెల్లుపొద, చాలా ఎత్తుగా, చాలా వెడల్పున, ఎంతో దూరందాకా వుంది.. ఆ రెల్లుపొదకు అవలివైపు ఒక ఎత్తాటి దిబ్బ—ఆ దిబ్బమీద ఒక మూలగా చాలా ఎత్తైన రావిచెట్టు. ఆకులు రాలిపోయి ఎండిపోయిన మోడులావుంది. ఆ చెట్టు క్రింద యేదో మండుతున్న వెలుతురు కనుపించింది రామానికి...రామంలాగే, మిగిలిన కుర్రాళ్లూ ఆ మంటను చూచారు...

ఆ మంట వెలుతురులో ఒక మనిషి నీడ కదలుతున్నట్లు చెట్టు బోదెమీద పడుతోంది... ఉన్నట్లుండి కుర్రాడున్నచోట కిలకిలమని, వెఱ్ఱిగా ఎవరో నవ్వారు...

బహుశా ఆ నవ్వుతున్న వ్యక్తే ఆ పిచ్చబ్బని ఊహించుకొని, ఈ కుర్రాళ్ళను చూచి, మీదకొచ్చి పడతాడేమోనన్న భయంతో, కుర్రాళ్లు కాస్త తత్తర పడ్డారు,.. కాని ప్రతివాడికీ, వాడి ముందున్న కుర్రాడు ధైర్యంగా వుంటే వెనుక వాడికీ ధైర్యంగానే ఉన్నట్లుండేది.. అందరికన్నా ముందున్న రామం అంత ధైర్యంగా ఉన్నప్పుడు, వాడికి రానికీడు మిగతా వాళ్ళకా అన్న నిబ్బరం అందర్నీ అలా ఆపింది.

ఆ రెల్లు దుబ్బుదాటి పోవటం ఎలా?...ఎలాగేమిటి?... ఇంత దూరం వచ్చిన వాళ్ళకు రెల్లుపొద అడ్డొస్తుందా?...ఎలాగైనా ఆమంటముందు కూర్చొని నవ్వుతున్న పిచ్చబ్బిని చూడాలనే కుతూహలం రామాన్ని ముందుకు నెట్టింది..రెల్లుపొదలోకి జొరబడ్డాడు...

అంత దట్టమైన చీకట్లో, కీకారణ్యంలా తనకంటే రెండింతలు ఎత్తుగావున్న రెల్లుపొదల్లో.ఏ పాములుంటాయో, ఏ విషపురుగులుంటాయో, యే జంతువు లుంటాయోనన్న యోచనకూడా వదలి చరచర సాగిపోతున్నాడు రామం. అతని వెంట మిగతా కుర్రాళ్ళూ...

అలా రెండునిముషాలపాటు, ఏ అవాంతరంలేకుండా నడచి, రెల్లుపొదదాటి దిబ్బమీదకెక్కారు.

అనుకున్నట్లు, ఎండిపోయిన రావిచెట్టుక్రింద ఒక ముసలతను, పోచలు పోచలుగా చిరిగి, మాసిపోయిన పాతగుడ్డ కట్టుకొన్నాడు... పెరిగిన గడ్డం. చింతకాయలు కట్టిన తలజుట్టు, ఎండిపోయి కేవలం ఎముకలే కనుపిస్తున్న అతని శరీరం, ముందుకు పొడుచుకొని చూస్తున్నట్లున్న ఆ ఎర్రనిగుడ్లు, చూట్టానికి అతను మనిషి కాదేమో అనే భీతికలుగుతుంది.

అతన్ని చూడగానే రామానికి అవ్వ చెప్పినవన్నీ ఒక్కసారిగా గుర్తుకొచ్చినయ్ ... ... ఆకలీ అని అరుస్తూ తిరిగే బిచ్చగాడు ఇతనే కాబోలు! కాని గాలిలా కంటికి కనుపించకుండా తిరుగుతాడన్నది అవ్వ!...ఇతను మనిషిలాగే కనిపిస్తున్నాడే! ... లేక ఇతనెవరో ఇంకోమనిషా?...అయినా చూద్దామని రామం ఆ మంటను సమీపించటానికి ముందుకు నడచాడు. అతని వెంట మిగతాకుర్రాళ్లూ...

ఈసారి రామం ఆగగానే, మిగిలినవాళ్ళు రైలుబండిలా ఒకరివెనుక ఒకరుగా ఆగకుండా, ముందు మంట దగ్గర కూర్చున్న ముసలతన్ని దగ్గరగా చూడాలనికాబోలు, రామానికి దగ్గరగా, అటూ ఇటూ గుమిగూడటంలో, ఆఖరికుర్రాడు పొరపాటున ముందు కుర్రాడి భుజాన చెయ్యి వేశాడు...

అంతవరకూ తన వెనుకవస్తున్న వాళ్లెవరో చూడకుండావున్న ఆ కుర్రాడుమీద చెయ్యిపడగానే అదిరిపడి కెవ్వున కేక పెట్టాడు ... ఆ కేకతో అందరూ ఒక్కసారిగా భయంతో కెవ్వుమన్నారు...

అంతా ఒక త్రుటిలో జరిగింది...

"యేయ్ !" అని లేచాడా ముసలి.

చిందరవందరగా భయంతో పరుగెత్తుతున్న కుర్రాళ్ళు ముసలతని కంఠం విని ఆగి ముసలతనివైపు చూచారు...

చురచురా చూస్తున్నాడు ముసలతను...ఆ చూపులో ఏదో చెప్పలేని తీవ్రత కనుపించింది. విచిత్రమైన వెలుగు తళుక్కుమన్నది.

"యెవరు మీరు ?" అన్నారతను...

రామం ముందు ఆ గంభీరకంఠం విని బెదరినా, ధైర్యంగా ఆగి రెండడుగులు ముందుకు వేస్తూ

మద్రాసును కాదనుకుంటే నష్టమెవరికి? మాతృదేశంపై మమతలేనివారెవరు?

శ్రీ మాగాపురామన్

నాగేశ్వరరావు విజ్ఞుడు. ఆవేశాన్ని సమయాసమయాలెరిగి ప్రదర్శించేవాడు. సహృదయంతో విమర్శలను అర్థం చేసుకోగలవాడు. విమర్శల అంతర్యాన్ని గ్రహించగలవాడు. మాయలోకం చిత్రంలో శాంతకుమారి ప్రక్కన తెల్లముఖం వేసి నటించినవాడు యీ రోజున తన ప్రక్కన నటించే మేటి నటీనటులు తెల్లముఖం వేసేట్టు చేయగలుగుతున్నాడు

నాగేశ్వరరావుకు ప్రజలను ఆకట్టుకోగల కిటుకులు తెలుసు. ఆయన శరీరాకృతిలో పెద్ద విశేషమేమీ లేదు. మనిషి గొప్ప అందగాడేమీ కాడు. అయినా ఆంధ్రప్రదేశ్‌లో ఆయనకుగల ప్రాబల్యం అనన్యమైనదే! తన ప్రాబల్యం అభివృద్ధి చెందేందుకు ఏ తరుణంలో ఏమి చేస్తే బావుంటుందో అది చేసి "శహభాష్" అనిపించుకుంటాడు!

నాగేశ్వరరావును అమెరికా పర్యటించేందుకు ఆహ్వానించిన స్టేట్ డిపార్ట్‌మెంటు ప్రజల్లో అతనికి గల ప్రాబల్యాన్ని గమనించిన మీదటనే అట్టి నిర్ణయానికి వచ్చియుంటుంది.

మద్రాసులో నాగేశ్వరరావు అప్పుడప్పుడు సంచలనాన్ని కలిగించే పనులు చేస్తూనే వచ్చాడు. యూనివర్సిటీకి విరాళమివ్వడం అతనికి పుట్టిన బుద్ధే. నిర్మాతలకు కృతజ్ఞత ప్రకటిస్తూ చిత్ర సష్టిపూర్తి నాడు వారిని గౌరవించేందుకు సభ చేయడం కూడా ఆయనకు కలిగిన ఆలోచనే!

అలాగే హైద్రాబాద్‌లో ఒక ఫిలిం నిర్మాణకేంద్రాన్ని నెలకొల్పాలని ఆయన అనుకున్నాడు. హైద్రాబాద్‌కు వెళ్ళేటప్పుడు ఆ ఆలోచన ఆయనకు యుండి యుండదు ఆనాటికి. వెళ్ళిన పిమ్మట ప్రభుత్వపరంగా సినిమా పరిశ్రమకు సహాయం వచ్చేట్టు చేస్తే కొంతమంది అయినా హైదరాబాద్ వైపుకు మొగ్గగలరనే ఆలోచన వచ్చియుంటుంది.

హైదరాబాద్‌కు తాను మకాం మార్చానని, తాను యితర పరిశ్రమలలో తలదూర్చినందువల్ల తన పావరం హైదరాబాద్‌లో యుంటే ఆ పనులు చూసుకునేందుకు సౌలభ్యంగా వుంటుందనే ఆశతో తానక్కడకు పోతున్నాననీ ఆయన ప్రకటించాడు. తన సౌకర్యం కోసం తాను నటించే చిత్రాల షూటింగులు ఆ పిమ్మట హైదరాబాద్‌లోనే జరుగగలవన్నారు - అప్పటికి తాను నటిస్తూన్న చిత్రాలలో తన పని పూర్తి చేసేందుకు ఈ నిర్ణయం వర్తించదన్నారు.

చదువుకున్న అమ్మాయిలు, పునర్జన్మ, ఆత్మబలం మురళీకృష్ణ ఆదిగాగల చిత్రాలు హైదరాబాదు

"తాతా! ఆకలీ! ఆకలీ! అని అరుస్తూ తిరిగేది నువ్వేనా?" అని ప్రశ్నించాడు...

"అవును" అని ఆతనూ ఒక అడుగుముందుకు వేసి "ఏం? నా ఆకలి తీరుస్తావా?" అన్నాడు...

కుర్రాళ్ళంతా ఒక రొకరుగా, రామాన్ని సమీపించారు.

"ఏం కావాలి నీకు?" అన్నాడు రామం.

"నాక్కావలసింది నువ్విస్తావా?" అంటూ మరో రెండడుగులు ముందుకొచ్చాడు ఆ అబ్బి.

రామం మంత్రముగ్ధుడిలా ఆ తాత ముఖంలోకి అలా చూస్తూ చూస్తూ "మా ఇంటికిరా నీకేం కావాలన్నా ఇస్తాను" అన్నాడు

"పెద్దగా నవ్వాడా ముసలి".

"యెందుకు నవ్వుతావ్?. నీ ఆకలికి అన్నం పెడ్తా.రా" అన్నాడు రామం.

"పిచ్చివాడా నాకు అన్నంతో ఆకలి తీరదు"

"మరేం కావాలి?"

"నువ్వు" అనిఆతని ఎముకలాంటి చేతిని ముందుకు చాచాడు.

ఆ చేతులోంచి, రివ్వున సుడిగాలి బయలు దేరింది... ఆ గాలికి మండుతున్న పందు టాకులు ఎగిరి గగనంలోకి పోయి ఆరి పోయినాయి...

కుర్రాళ్ళు మళ్ళా ఘొల్లుమన్నారు...

ఆ ముసలతను ఆమాంతంగా రామాన్ని ముందుకు లాక్కొని భుజాన వేసుకొని, అలా చీకట్లోకి అంతర్ధానమయ్యాడు.

కుర్రాళ్లంతా "రామూ! రామూ! అని పిలుస్తూనే వున్నారు... ఆముసలతను పెద్దగా, ఆకలీ! ఆకలీ! అని నవ్వుకుంటూ, చీకట్లో ఎక్కడకో పోయాడు. ఎవరా ముసలతను?... రామం ఏమైనాడు... *

లోనే నిర్మించ బడినవి. 'మూగ మనసులు'' చాలా వరకూ ఔట్ డోర్స్‌లోనే తీయబడింది. వారంతా నాగేశ్వరరావు సౌకర్యం కోసం తమ మకాం తరలించినవాళ్లే - పోతే యిప్పుడు అక్కినేని వారి "సుమంగళి'' చిత్రం షూటింగు జరుగుతూంది. ఆ చిత్ర నిర్మాణ సంస్థలో కొందరు భాగస్తులకు మద్రాసులో లీజ్‌కు తీసుకున్న ఒక స్టుడియోతో సంబంధ మున్నది. అయినా వారు హైదరాబాద్‌లోనే షూటింగు జరుపుతున్నారు.

రామకృష్ణ ప్రసాదుగారు కష్ట నిష్టురాల కోర్చి హైదరాబాద్‌లో ఒక స్టూడియో నిర్మించి కొంతకాలం పాటు నిర్వహించారు. ఆయన ఏకాకిగా అక్కడ మన లేక తన బాధ్యత లేకుండా మరొకరు దానిని నిర్వహించేందుకు ముందుకు రాగా వారికి అప్పగించి వైదొల గారు. అన్నపూర్ణా సంస్థా నాగేశ్వర రావూ ఆ స్టుడియో వైభవంగా నడిచేందుకు తగిన మద్దతు నిచ్చారు. అందుకు కారణం అప్పట్లో వాహినీ స్టుడియో మూత పడడమే—

గంగాధరరావు అంతకుముందే హైదరాబాద్‌లో స్థావర మేర్పరచుకుని యున్నవాడు. హైదరాబాద్ మూవీస్ అనే సంస్థను నెలకొల్పి కొన్ని చిత్రాలను సారథీ స్టూడియోలోనే నిర్మించాడు. నాగేశ్వరరావు నటించే చిత్రాల నిర్మాతలు అచటికి తరలి వెళ్ళడంతో గంగాధరరావు వంటి సామాన్య నిర్మాతలకు అచట నిలవనీడ లేక పోయింది. వారు వేరేగత్యంతరం లేక తిరిగి మద్రాసుకు రావలసివచ్చింది.

జగ్గయ్యకు హైదరాబాద్‌లో నిర్మించిన చాలా చిత్రాలలో నటించే సందర్భం తగలడంవల్ల అక్కడ కష్టసుఖాలను బాగా అక లింపు చేసుకున్నాడు. సారథి స్టూడియోలోనే ఆయన తన చిత్రాన్ని నిర్మించాడు. అగ్రోజుల్లో ప్రభుత్వ పరంగా సహాయము లభిస్తుందన్న ఆశ లేక పోయినా వీరంతా ప్రవాహాని కెదురీదారు.

'పదండి ముందుకు' ప్రబోధాత్మక చిత్రం దానికి ప్రభుత్వం వినోదపు పన్ను రద్దుచేసి మార్గదర్శకంగా వ్యవహరించాలి అని అన్నివర్గాలనించీ ఒత్తిడి వచ్చింది. ఇంతలో 'ఎమర్జెన్సీ' వచ్చి ప్రభుత్వం ఉపేక్షాభావం వహించే పరిస్థితి తెచ్చిపెట్టింది.

ఈరోజున ఆ 'ఎమెర్జెన్సీ' యింకా తొలగలేదు. కన్నడ ప్రాంతంలో ఫిలిం పరిశ్రమకు సహాయ సంపత్తుల నందచేసేందుకు శ్రీ నిజలింగప్ప ఒక పథకం తయారు చేసారు. కన్నడప్రజ విపరీతంగా ఆందోళన చేయడం అందుకు కారణం. కాని ఆ పథకం అమలు జరిగేలోగానే ప్రభుత్వ ప్రమేయం లేకుండానే కన్నడ చిత్రాల నిర్మాణం వృద్ధిగాంచింది. వ్యాపారస్థులకు లాభాలు ప్రధానం. కాన తెలుగు నిర్మాతలే అనేకమంది కన్నడంలో చిత్రాలు నిర్మించేందుకు పూనుకున్నారు. తక్కువ మూలధనంతో స్వల్పకాలంలో చిత్రాన్ని నిర్మించే అవకాశమున్నదన్న ఆశ నిర్మాతలను ప్రేరేపించడంవల్ల కన్నడ చిత్రాల నిర్మాణం వైపుకు అందరూ మొగ్గారు. అలాగే భారీ ఎత్తున తమిళ చిత్రాలను నిర్మించేవారు గత రెండు సంవత్సరాలలోనూ మళయాళ చిత్రాలను నిర్మించేందుకు పూనుకున్నారు. బొంబాయిలో భోజపురిలో చిత్రాలను నిర్మించే వారు, మరాఠీలో చిత్రాలను నిర్మించే వారు ఎక్కువయారు 'భక్తజయదేవ్' చిత్రం నిర్మించిన, నారాయణరావు తెలుగులో ప్రదర్శించబడ్డ 'దాసి' చిత్రాన్ని 'గౌరి' పేరుతో కన్నడంలో పునర్నిర్మించారు. పెండ్లి పిలుపు నిర్మించిన డి. బి. నారాయణ కన్యారత్న చిత్రాన్ని నిర్మించాడు. ఎన్. ఆర్. ప్రొడక్షన్సువారు శివరాత్రి మహాత్మ్యం చిత్రాన్ని కన్నడంలో నిర్మించారు. ఇలా ఎందరినో పేర్కొనవచ్చు.


పోతే నాగేశ్వరరావు తన ప్రాబల్యంతో తన సౌకర్యార్థం తనకోసం వచ్చే నిర్మాతలతోనే హైదరాబాద్‌లో చిత్ర నిర్మాణ కేంద్ర మేర్పడడం అసాధ్యమని భావించాడు. తారల ప్రాబల్యం బుద్బుద ప్రాయమైనది. పది చిత్రాలు రజతోత్సవాలు చేసుకుంటే నిర్మాతలు ఎగబడతారు. నాలుగు చిత్రాలు వరసగా దెబ్బతింటే ఆదెసకూడా మూడరు. అది నాగేశ్వరరావుకు తెలియని విషయంకాదు. అందువల్ల రాష్ట్రాభిమానాన్ని రెచ్చగొట్టాలనుకున్నాడు. ప్రభుత్వానికి ఆయన ఒక మెమోరాండం సమర్పించేందుకు నిర్ణయించుకున్నాడు. ఆయన ఫిలిం పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక స్థావరం వుండవలసిన ఆవశ్యకత గురించి విశదపరస్తూ, అందువల్ల ప్రభుత్వానికి వచ్చే లాభాల నెత్తి చూపించాడు. ప్రభుత్వరథం కదిలింది. అంతకుముందే గంగాధరరావు ప్రభుత్వానికి యిటువంటి మెమోరాండం ఒకటి పంపియున్నాడు. దానికి ప్రభుత్వం బదులు కూడా యిచ్చింది కాదు. ఏ చర్యా తీసుకోలేదు. నాగేశ్వరరావుది మొండి పట్టుదల. ఆయన తన మెమోరాండం బహిరంగంగా ప్రకటించి ప్రజాభిప్రాయం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేట్టు చేయాలనుకున్నాడు. కాని కొందరు విజ్ఞులు అయనను వారించారు. ప్రభుత్వం మంచి చెడ్డ

లను విచారించి తగు సూచనలను చేసేందుకు ఒక కమిటీని నియోగించింది. ఆ కమిటీలో సభ్యులుగా కొంతమంది వ్యవహరించారు. పి. పుల్లయ్య, బి. ఎన్. రెడ్డి, జగ్గయ్య యిత్యాదులు కూడా అందులో సభ్యులే— కోనా ప్రభాకరరావు కూడా ఈ కమిటీకి ఒక మెమోరాండం సమర్పించుకున్నాడు. అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించిన పిమ్మట ఈ కమిటీ కొన్ని సూచనలను ప్రభుత్వానికి చేసింది. ఆటుపిమ్మట ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను చేసింది.

హైదరాబాద్‌లో నిర్మించే ప్రతి చిత్రానికి 50 వేల రూపాయల నగదు నివ్వడం, రెండు స్టూడియోల నిర్మాణానికి అప్పు మంజూరు చేయడం, సారథిస్టుడియో లభివృద్ధికి కొంత అప్పు నివ్వడం ఆంధ్రప్రభుత్వ నిర్ణయాలలో ప్రధానాంశాలు.

ప్రభుత్వ పరంగా యిటువంటి సహాయ సంపత్తులు లభించినందుకు హర్షాన్ని ప్రకటించని వారుండరు. ఇది దేశానికంతటికి మార్గదర్శకమైనపని. ఏ రాష్ట్ర ప్రభుత్వమూ యింత వరకూ సాహసించి చేయని పని ఫిలింపరిశ్రమకు. యింతటిప్రాధాన్యత నిచ్చి ఆంధ్ర ప్రభుత్వం వ్యవహరించినందుకు అభినందించ వలసినదే!

నాగేశ్వరరావు హైదరాబాద్ వెళ్ళి అక్కడ పరిస్థితులను అవలోకించి ఒక పథకాన్ని రూపొందించుకున్న తరువాత మద్రాసులో తన సాటివారినందరినీ సమావేశపరచి ఆ పథకాన్ని వారికి తెలియ పరచి వారి ఆమోదాన్ని పొంది ఆబలంతో తాను ప్రభుత్వాన్ని కదలించేందుకు పూనుకున్నట్టయితే ఎవరికీ ఏ బాధా వుండేదికాదు. ఆఖరి క్షణం వరకూ గుువరికీ ప్రభుత్వం ఒక ఎడ్వైజరీకమిటీని నియోగించదలచినట్టుగా కూడా తెలియదు. అంతా గూడుపుతాణీలాగే రిగింది.



పతితపావనమైన ఫిలిం పరిశ్రమలో హరనాథ్ 'చెడిపోయా'డన్నారు యీమధ్య చాలామంది. 'చెడిపోయిన' తర్వాత అతని పరిస్థితి చాలా బాగుంది. శ్రీ వాణీఫిలిమ్స్‌లో చక్కని పాత్ర దొరికింది జమున ప్రక్కన. ఫిలిమ్‌స్తాన్ హిందీ చిత్రంలో నటిస్తున్నాడు. భరణీ అంజలీవంటి సంస్థల్లో పనిచేస్తున్నాడు. 'చెడిపోయాక' నే జక్కన్నలో 'బాగాచేశాడ'నిపించుకున్నాడు! ప్రజల్లో గ్లామరు పెరిగిందిప్పుడు! విజిటర్స్‌మధ్య నలిగిపోతున్నాడు!

ప్రభుత్వం తన నిర్ణయాలను ప్రకటిస్తూ ప్రజాభిప్రాయాన్ని స్వీకరించి ఆ మీదట ఆమోద యోగ్యమైనట్టి వాటినే అమలు జరిపియుంటే విమర్శలకు అతీతమైన నిర్ణయాలు జరిగియుండేవి -

చిత్ర నిర్మాతకు కావలసినవి నిర్మాణ సౌకర్యాలు. చిత్ర నిర్మాణ సమయంలో నిర్మాతకు డబ్బుతో అవసరం వుంటుంది. ఆ డబ్బు నిచ్చే వడ్డీ వ్యాపారస్థులు వుంటేనే చిత్ర నిర్మాత తన కార్యకలాపాలను కొనసాగించ గలుగుతాడు. కొంత మూలధనంతో తన చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించిన నిర్మాత కొంత వరకూ తన డబ్బుతో చిత్ర నిర్మాణాన్ని జరుప గలుగుతాడు. ఆ మీదట డిస్ట్రిబ్యూటర్సు పంపించే దానిపై ఆధారపడతాడు. డిస్ట్రిబ్యూటర్ ఇన్ని కాల్ షీట్లు పనిచేస్తే యింత డబ్బు యిస్తాననో, యిన్ని రీళ్ళు తీస్తే యింత డబ్బు యిస్తాననో అగ్రిమెంటు వ్రాస్తాడు: డిస్ట్రిబ్యూటర్‌ను సంతృప్తి పరచాలంటే పని చేయాలి. అందుకు డబ్బు అవసరం. ఎక్కడో ఒకచోట డబ్బు పుట్టించాలి. 25 సంవత్సరాలుగా మద్రాసులో సినిమా పరిశ్రమ యుండటం వల్ల యిక్కడ కొంత మంది నిర్మాతల అవసరాలకు డబ్బు సర్దుతూ ఆకష్టనష్టాలను భరిస్తున్న వారున్నారు ఆటువంటి వారు హైదరాబాద్‌లో కూడా వుంటే ప్రభుత్వ సహాయం లేకున్నా నిర్మాతలు తమ కార్యకలాపాలను కొనసాగించగలుగుతారు.

తెలుగు చిత్రాలు మొదట నిర్మించినది బొంబాయిలో - తరువాత కలకత్తాలోనూ కొల్హాపూర్‌లోనూ కూడా తెలుగు చిత్రాలు నిర్మించారు. కోయంబత్తూరులోనూ సేలంలోనూ కూడా తెలుగు చిత్రాలను నిర్మించారు. ఆయా నిర్మాతల సౌకర్యాన్నిబట్టి ఆయా చిత్రాల నిర్మాణం జరిగింది. హైదరాబాద్‌లో చిత్రాలు నిర్మించినవారు కూడా అప్పట్లో సారథీ స్టూడియోలో తమకు కొన్ని సౌకర్యాలుంటాయన్న నమ్మకంతోనే వెళ్ళారు.

ప్రభుత్వ సహాయంతో నిర్మించే స్టూడియోలు మద్రాసులో వుండే స్టూడియోలకంటె తక్కువ స్టూడియో హైర్ వసూలుచేస్తే, తారలు హైదరాబాద్‌లో నిర్మించే చిత్రాలలో నటించేందుకు బ్లాక్ మనీ అడగకుండాను తక్కువ పారితోషికాలకు సమ్మతిస్తేనూ నిర్మాతలు అచటికే ఎగబడతారు.

ఈరోజున ప్రభుత్వం సహాయపడదలిచి కొన్ని నిర్ణయాలను చేసింది. ఇవి కేబినెట్ నిర్ణయాలు మాత్రమే - యిప్పట్లో చాలా కొద్దిమంది నిర్మాతలు మాత్రమే ఆ నిర్ణయాలవల్ల లాభాన్ని పొందగలరు. ఉత్తరోత్తరో స్టూడియోల నిర్మాణం జరిగి ఎక్కువమంది నిర్మాతలు తమ కార్యకలాపాల నచట ప్రారంభిస్తే ప్రభుత్వపరంగా నిర్మాతలకు లభించే సహాయం లభిస్తుందో లేదోయని కొంతమందికిసందేహం కలుగుతోంది.

తరువాత వచ్చే మంత్రివర్గం అలక్ష్యం చేస్తే నిర్మాతల బ్రతుకు అధ్వాన్నమవుతుంది. మనువును నమ్ముకుని మొగనాలకెక్కినట్టే వుంటుంది - అందువల్ల ఈ ప్రభుత్వం ఒక బిల్లును ప్రవేశపెట్టి అస్సెంబ్లీలో పాస్ చేయించి యాక్టుగా రూపొందించి ఫిలిం పరిశ్రమ పటిష్టమై చిత్ర నిర్మాణం వృద్ధిగాంచేవరకూ అమలులో వుండేట్టుగా నిర్ణయిస్తేనే అందరికీ సందేహనివృత్తి కలుగుతుంది.

మద్రాసులోని తెలుగువారందరికీ తమ రాష్ట్రంయెడల గౌరవప్రపత్తులున్నాయి. ఆంధ్ర ప్రభుత్వం ఆంధ్రాభ్యున్నతికి ఏమి చేసినా అందరూ కలిసివస్తారు. అటువంటప్పుడు ప్రముఖులనందరనూ సంప్రతించకుండా ఆంధ్ర ప్రభుత్వం వ్యవహరించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్నప్పుడు నాగేశ్వరరావు వంటి బాధ్యతనెరిగినవాడు ఎందుకు ఉపేక్షాభావంతో వ్యవహరించాడాయనే కినుక కొందరికి కలుగడం అసహజమైన విషయమేమీ కాదు.

మద్రాసులో మనవారికి ఆస్తిపాస్తులున్నాయి. కొంతకాలం పాటు మద్రాసు మనదేనని మనం అలజడి చేసిన సంగతి యెప్పటికీ మనం మరువరాదు. సైమన్ కమిషన్ వచ్చినప్పుడు ప్రకాశం పంతులు తన గుండెలను తుపాకీల ఎదుట పెట్టినది యిచ్చటే! శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసినది కూడా యిచటనే. మద్రాసులో తెలుగు సినిమా పరిశ్రమ పాతుకుపోయింది. మనవారు యితర భాషలలో తీసే చిత్రాలలో ప్రధాన బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రాబల్యాన్ని సంపాదించుకున్నారు. ఆదుర్తి, యోగానంద్, సి. ఎస్. రావు తాతినేని ప్రకాశరావు, కోవెలమూడి ప్రకాశరావు ప్రసాద్, వై. వి. రావు ఆమంచర్ల, కమలాకర కామేశ్వరరావు తాపీచాణుక్య ఆదిగా గలవారు తమిళంలోను యితర భాషలలోనూ చిత్రాలకు దర్శకత్వం చేసి పేరు ప్రఖ్యాతుల నార్జించుకున్నారు. కన్నాంబ, సావిత్రి, జానకి, సూర్యకళ, ఎస్. వరలక్ష్మి. జి. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు, శ్రీరంజని పుష్పవల్లి, శారద, జయంతి, వాసంతి మున్నగువారంతా తమిళ చిత్రాలలో నటించి ప్రఖ్యాతి నార్జించుకున్నారు. తమిళ చిత్ర రంగంనుండి మనకెంతో పైకం వస్తోంది. మళయాళంలోనూ కన్నడంలోనూ తీసే చిత్రాలలో కూడా మనవారు పాల్గొంటున్నారు. ఈ సౌకర్యాల నన్నిటిని కోల్పోయి హైదరాబాద్‌లో ఆంధ్రలో చిత్ర పరిశ్రమకు స్థావరం మేర్పరచేందుకు మనవారంతా అచటికి తరలిపోతే నష్టపడేది ఎవరు —

ఆంధ్రులు విశేష ప్రతిభా సంపన్నులు. అయినా ఉన్నవూరి నుండి కదలక తమ ప్రాబల్యాన్ని కోల్పోతారు. అరవదేశం మనదేశంకంటె బీదది. అయినా పరప్రాంతాలకైనా పోయివారు సొమ్ముచేసుకుని తమ ప్రాంతాన్ని అభివృద్ధి పరచుకుంటున్నారు. ఢిల్లీలో ప్రాబల్యం అరవవారిది. కేంద్రసెక్రటేరియట్‌లోనే కాదు ఆంధ్ర సెక్రటేరియట్‌లో కూడా అరవవారి ప్రాధాన్యత తీసిపారవేయ దగ్గదికాదు.

'ఏదేశ మేగినా ఎందుకాలిడినా పొగడరా నీతల్లి భూమి భారతిని'' అని రాయప్రోలు సుబ్బారావుగారు అన్నారు ''దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని శ్రీ గురుజాడ అన్నాడు. మనది భారతదేశంలో ఆంధ్రరాష్ట్రమొక అంతర్భాగం. భారతదేశ సంపదనంతటినీ అనుభవించే హక్కు మనకందరికీ యున్నది. ఆంధ్రలో లిగ్నైట్ లేదు. అది నైవేలీలోనే లభ్యమవుతుంది. హైదరాబాద్‌లో దొరికే ద్రాక్షపళ్ళు మరే ప్రాంతంలోనూ దొరకవు. ఢిల్లీనుంచి వర్తకులు మండు టెండల్లో విజయవాడ వచ్చి మామిడిపళ్ళు కొనుక్కుపోతారు. మనకున్న సహజసంపద మన



'హల్లో మూర్తీ! ఏమిటి సమాచారం? ఎక్కణ్ణుంచి యీ రాక?'

'ఆం! ఏంలేదు. అలా ఒకరితో పనివుంటే నెప్ట్యూన్ స్టూడియో దాకా వెళ్ళొచ్చాను. బి. ఎ. ఎస్. షూటింగ్ జరుగుతుంటే పది నిమిషాలు కూర్చునివచ్చాను.'

'మరే! విన్నాను. షూటింగ్ బలే చకచకా సాగించేస్తున్నాడటగా?'

'చకచకా ఏమిటి! పూర్తి అయిపోతే, యీ నెలాఖరున విడుదలకూడానట!'

'మైరావణే?'

'మరి! యింకేమనుకున్నావు?'

'బలే! అయితే రంగారావు మానుకున్నట్టే అన్న మాట?'

'ఇంకా ఆగ్రోక్తిలో నే మాట్లాడుతున్నావే. ఒక్క మైరావణ విడుదల కాబోతుంటే రెండోది మానుకున్నట్టు కాక తీసేట్టు ఎలా అవుతుందిరా అబ్బీ!'

'బాగుంది! జరిగిందంతా ఒత్తి కాకి గోలమాత్రమేనన్న మాట! అంత పట్టుదలగల రంగారావూ ఎందుకు మానుకున్నట్టో?'

'ఇందులో పెద్ద పట్టుదలకు మాత్రం ఏముందిలే? రంగారావూ తీద్దామనుకున్నాడు. సుబ్బారావు ప్రారంభించేశాడు. ఇదిగో ఒకటి చెబుతాను విను. ఇలాటి రభసలకు అసలువాళ్ళకంటె మధ్యవాళ్ళే ఎక్కువగా పాత్రధారులన్నది మరచిపోకు.'

'అదీ నిజమేలే! కాని రంగారావు లేకుండా మైరావణ ఎలా తీశాడబ్బా సుబ్బారావు?'

'అదేంమాట! రంగారావు లేకపోతే మైరావణ తియ్యకూడదా ఏమిటి? రంగారావును మరచిపోయి నువ్వు ఒక్కసారి అలా సెట్ లోకి పోయిచూడు. ధూళిపాళ ఆ పాత్రలో నిప్పులు చెరుగుతున్నాడనుకో!'

'అహా! అంత బాగున్నాడా ఆ పాత్రలో?'

'బాగా! బ్రహ్మాండంగావున్నాడు. యీ చిత్రం ఆయన్ను ఆకాశంలో నిలబెడుతుందనుకో!'

'అదిసరేలే! ఆయన మంచి కేరక్టర్ యాక్టర్ కాదని ఎవడనగలడు? జక్కన్నలో అందర్నీ మింగేసి కూర్చున్నాడట స్వామి

కున్నది. మన ఆధిక్యతను విస్తరింపజేసుకోవాలి.

మనవారి కనుముక్కు తీరు బావుంటుందనీ ఆ మాత్రపు యింపైన వాళ్ళు తమ వారిలో లేరనీ తమిళులు మనవారిని ఆదరిస్తూ వచ్చారు తమిళ చిత్రాల నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండి ఈ నాటి వరకూ నాయకి పాత్రలు ధరిస్తున్నది మనవారే - ఎ. వి. యమ్ వారు నాగేశ్వరరావును, రంగారావును, ఆఖరికి హరనాథ్‌ను కూడా అరవ చిత్రాలలో నియోగించి చిత్రాలు నిర్మించారు

మన టెక్నీషియన్లు, మన తారలు యితర భాషా చిత్రాలలో పాల్గొంటూ ఆ ధనాన్ని ఆర్జించే అవకాశాన్ని మనం పోగొట్టుకోవడం యుక్తమేమో ఆలోచించండి.

మన ఆధిక్యతకు దెబ్బ తగలకుండా ఎవరేమి చేసినా మనం హరించ వలసిందే!

హైదరాబాద్‌లోనే కాదు, ఆంధ్రదేశంలో ఎక్కడ స్టూడియో నిర్మించినా ప్రభుత్వం సహాయం చేయ వలసిందే - ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కడ చిత్రం నిర్మించినా ప్రభుత్వం సహాయం చేయవలసిందే - ఈ విధంగా ప్రభుత్వం తన నిర్ణయాలను సవరించుకోవాలి—

ప్రజామన్ననలు పొందిన ప్రతి నటుడు - నటి సహకరిస్తే హైదరాబాద్ ఒక సినిమా నిర్మాణ కేంద్రమవుతుంది. సుహృద్భావంతో అందరూ ఒక త్రాటి మీద నడవడానికి నిర్ణయించుకోవాలి!

ఆంధ్ర ప్రభుత్వం ఆంధ్రులందరిదీను. ఒక వర్గం ప్రభుత్వాన్ని కీలుబొమ్మలా ఆడిపిస్తోందన్న అపోహను తొలగించాలి—

నాగేశ్వరరావు మంచి జరిగితే చాలు విమర్శలకు తరువాత సమాధానం చెప్పుకుందాములే అన్న సదుద్దేశంతోనే వ్యవహరించి యుండవచ్చు. అనేక మంది జీవితాలకు సంబంధించిన సమస్యల గురించి నిర్ణయాలు చేసేటప్పుడు మెజారిటీ నిర్ణయాన్ని తలదాల్చడ ప్రజాస్వామ్య ధర్మం—

*

రామానుజులుగా! ఇంకేమిటి విశేషాలు?'

'ఏమీ లేవుగాని పాపం - యిదేమిటిరా - దర్శకుడు రజనీకాంత్ అర్ధాంతరంగా అస్తమించాడు? పాపం ఆ కుటుంబానికేమైనా వుందా యింత తినడానికి?'

''ఫరవాలేదు. ఏదో కొంత వున్నవాడేలే. వున్నదల్లా పాపం - రాకరాక ఏడాదితర్వాత సత్యనారాయణ వ్రతం దర్శకత్వం లభిస్తే అది కాస్తా ప్రారంభించగానే పోయాడు! దురదృష్టవంతుడు!'

'అవును పాపం! ఇంతకీ యిప్పుడా చిత్రానికి దర్శకుడుగా ఎవర్ని పెట్టారు?'

'నందనరావు చేస్తున్నాడట!'

'పోనీలే పాపం! ఒక దురదృష్టవంతుడు పోయినా మరో దురదృష్టవంతుడికి ఆ స్థానం లభించింది'

'ఆ కేంమాట! నందనరావు అదృష్టానికేంలోటు?'

'అబ్బే! నేనన్నమాట అర్థం అదికాదు! ఆ యువకుడు మంచి సమర్ధుడైవుండీకూడా ఒక మంచి చిత్రం అతడికి లభించలేదన్నాను! అందుకన్నాను. అదృష్టవంతుడు!'

'అదిసరేగాని నాగయ్యకు షష్టిపూర్తి వుత్సవమట? ఎప్పుడు?''

'ఏప్రిల్ 22 కు 60 ఏళ్ళు నిండుతాయట. పరిశ్రమలోని అతిరథ మహారథులందరూ ఉత్సవాన్ని మహోత్సవంగా రక్తికట్టించాలని ఆలోచిస్తున్నారట! జర్నలిష్టుల సంఘంవారుకూడా ఒక ఘన సన్మానాన్ని చెయ్యాలనుకుంటున్నారట!'

'అది నేనూ విన్నాను. కాని జర్నలిష్టులు వెళ్ళి ఆ విషయం మనవిచేస్తే ఆయన 'నాయనలారా! మీరు యీ పరిశ్రమలోని ఆర్టిస్టుల అభివృద్ధికి మూల విరాట్టులు. మీరు చేసే సేవా చేసిన సేవా యింతా అంతా కాదు. న్యాయం ఆలోచిస్తే మా ఆర్టిస్టులం మీకు ఎంతో ఋణపడివున్నాం. ముందుగా మీ ఋణం తీర్చుకోకుండా యింకా మీ చేత నేమేము సన్మానాలు చేయించుకుందుకు నేను సిగ్గుపడుతున్నాను. కనుక ముందుగా నేను మీకు ఘనసన్మానం చెయ్యాలి. అది జరిగే వరకూ మీ సన్మానాన్ని నేను అందుకోలేను. అని వాయిదా వేశాడట!'

'బలే బాగుందే! మొత్తంమీద నాగయ్య సజ్జనుడూ నిరాడంబరుడూ కృతజ్ఞుడూ అని మరోసారి నిరూపించుకున్నాడు. నిజంగా యిప్పుడు గదా మరింత సన్మానార్హతను సాధించుకున్నాడు?'

'తప్పకుండా! - సరే - ఏమిటి? శ్రీ వేదాంతం రాఘవయ్యను ఎవరో సన్మానించారట? 'భరతకళా ప్రపూర్ణ' బిరుదు యిచ్చారట!'


'ఎవరో కాదురా బాబూ! ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీ వారే ఆయనకు మొన్న జరిగిన అఖిల భారత నృత్య ప్రదర్శన పోటీసలో సన్మానించి ముగ్ధులై ఆ బిరుదునూ ఒక స్వర్ణ పతకాన్ని సమర్పించి శాలువా కప్పి కూచిపూడి నాట్య సరస్వతికి నీరాజనాలెత్తారు.'

'సెభాష్! యిప్పటికిగదా ప్రభుత్వస్థాయిలో ఒక నిజమైన కళాకారుడికీ కళా పోషకుడికీ మన్నవలభిం



పరిచయం

'కొత్తముఖాలేవీ? వుంటే అంతకంటేనా! కళ్ళకద్దుకుని తీసుకుంటాను నా చిత్రంలోకి' అని ప్రకటనలిచ్చే మొగాళ్ళే తప్పితే మొనగాళ్ళు లేకుండాపోతున్నారు తెలుగు పరిశ్రమలో. పై చిత్రంలోని అమ్మాయి నిర్మలాదేవి. పరిశ్రమను ఎరగనిది. తాను చూస్తున్న చిత్రాలనుగూర్చి లోగడ కాగడాకు విమర్శలు వ్రాసిన సందర్భంగా ఆ రచనలలో ఆమె చిత్రాన్నికూడా ప్రకటించింది కాగడా. అన్నపూర్ణా మధుసూదనరావు తాను తీస్తున్న డా॥ చక్రవర్తిలో నూతనులను ఒకరిద్దర్ని విధిగా పెట్టదల్చాననీ, అభ్యంతరం లేకపోతే యీ అమ్మాయిని ఒకసారి చూడదల్చాననీ అన్న తర్వాత యీ అమ్మాయి అన్నపూర్ణాకు వెళ్ళి ఆ మహానీయుణ్ణి సందర్శించింది. ఆయన ఒక ప్రాముఖ్యతగల పాత్రను యిస్తానని వాగ్దానం చేసి గంటన్నరసేపు అందచందాల్ని ఎలా కాపాడుకోవాలో, ఏ నియమాలను అనుసరించాలోకూడా నూరిపోశాడు. తాను పర్మనెంటు అగ్రిమెంటు చేస్తాననీ యితర నిర్మాతలు అడిగినా ఆమోదించరాదనీ వివరించాడు. అంతే. ఆతర్వాత ఎక్స్ట్రా పాత్రల్లోకూడా పెద్దవారి పేర్లే వినవచ్చాయి. ఇలా వుంటాయి మన నిర్మాతల డంబాలు. ఏమైనా సహృదయంతో నూతనులు కావాలని కోరే నిర్మాతలకు (ప్రకటనలు యిచ్చే వారికికూడా) యీ నిర్మలాదేవి ఒక ఛాలంజీ!



నల్లధనమూ కామరాజూ

'నల్లధనాన్ని యినప్పెట్టిల్లో పెట్టి పళ్ళు బెడుతున్న వివిధ రంగాల పారిశ్రామికులపై ప్రభుత్వమూ ప్రభుత్వ సారధులూ దండయాత్రలు (నోటి మాటలతో) జరపడం- ప్రజలూ పారిశ్రామికులూ వాటిని విని ఆనందించడం స్వరాజ్యం వచ్చిన తర్వాత తరచు జరుగుతున్న విశేషాలే.

రెండేళ్ళకు ముందు భారత డిప్యూటీ ఆర్థిక మంత్రిణి మద్రాసు ఫిలిం ఛాంబర్ వారిచ్చిన సత్కారంలో ఒక దండయాత్ర చేసింది నల్లధనాన్ని ఆర్జించేవారి మీద. ఆ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి ఒకసారి అదే ఛాంబర్‌లో అలాటి దేశద్రోహుల్ని డొక్క వాలికలు చేస్తానన్నాడు. ఆ తర్వాత కారణాంతరాలుగా ఆయనే పదవిలోంచి పోయాడు. ఆయన పోయినా ఏదో మూల ఎవరో మంత్రి యిలాంటి హెచ్చరికలు చేస్తూనే వున్నాడు.

టి. టి. కృష్ణమాచారి కేంద్ర మంత్రిగా వచ్చాక యీ నల్లధనాన్ని అరికట్టడం మీద కొన్ని కొన్ని పథకాలు వేశాడు. కంపల్సరీ యిన్సూరెన్సు స్కీము పెట్టి అలాంటి నల్లధనార్జనా పరులను నిర్బంధించవచ్చు ననుకున్నాడు - ఆ పద్ధతి సరి కాదన్నాయి పత్రికలు. మరేం చెయ్యాలని మథన పడ్డాడు టి. టి. కె. చివరికి ఒక నిర్ణయానికి వచ్చాడు. సినిమా పరిశ్రమలో నల్లధనం ఎక్కువగా మూలిగేది కేవలం తారలవద్దనే గనుక అలాంటి ప్రతి వారూ తమ ఆర్జనలోంచి విధిగా కొంత పెర్సంటు ప్రభుత్వ నిరంభధ డిపాజిట్ స్కీములో కట్టాలనీ, అదీ గాక మరో కొంత పెర్సంటు రాగల సంత్సరాలకు కూడా అడ్వాన్స్ డిపాజిట్ గాలా గాలనీ పథకాలు వేసినట్లు- త్వరలో అమలుకు పెట్టనున్నట్లూ తెలుస్తోంది. ఈ విధంగా తారలు అనేక పట్టుబడని మార్గాలలో ఆర్జిస్తున్న ధనాన్ని లాక్కోవచ్చునని టి. టి. కె. అంచనా కావచ్చు. యీ అంచనా ఏ విధంగానూ అంత గొప్ప ప్రయోజనకారి కాకపోయినా కొంత వరకూ తారల మీద హింస జరపడానికి ఉపయోగపడుతుంది. అక్రమాన్ని అదుపులో పెట్టలేనప్పుడే యిలాంటి పక్కదార్లు అవలంభిస్తారు పాలకులు. సినిమా వారి అక్రమ సంపాదననూ పన్నుల ఎగవేతనూ అదుపులో పెట్టి దేశాన్ని ఉద్ధరించలేని ప్రభుత్వం చీటికీ మాటికీ "సోషలిజం సోషలిజం" అని గావు కేకలు పెట్టడంలో అర్థం లేదు. ఈ నాడు లక్షలాది కోట్లాది ఆస్తిపాస్తుల్ని సంపాదించుకున్న "నల్లమనుషులు" ఆ ధనాన్నంతనీ న్యాయ మార్గాల్లో సంపాదించినదో కాదో తెలుసుకుందుకు వారి దగ్గర గాని ప్రభుత్వం దగ్గరగాని ఎకౌంట్సూ సంపాదనా వివరాలూ లేవా? చిత్రానికి 5 వేలో 10 వేలో "తెలుపు" లో సంవత్సరాలుగా ఎకౌంట్లు చూపిస్తున్న వ్యక్తులకు పది సంవత్సరాలకు యిన్ని లక్షల ఆస్తిపాస్తులు ఎక్కడ నుంచి వచ్చాయో కనుగొనలేదా ప్రభుత్వం? ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్ష రూపాయల ఆర్జన కూడా మిగలని ఒక తార యీ నాడు 10 నుంచి 50 లక్షల వరకూ ఎలా కూడబెట్టుకో గలిగింది? ఆ డబ్బంతా ఎలా సంపాదించింది? అని ప్రశ్నించలేదా ప్రభుత్వం? ఆ విధంగా ప్రశ్నిస్తే ఆ అక్రమార్జన నంతనూ నిమిషాలమీద అరికట్టి స్వాధీనం చేసుకో గలదు ప్రభుత్వం. ఆ పని యిష్టంలేదు దానికి. ప్రజల్ని - పత్రికల్ని మభ్యపెట్టడానికి "సోషలిజం" లాగే "నల్లబజారు" కూడా ఒక సాధన అయినట్లుంది ప్రభుత్వానికి! ఎవరి దగ్గర ఎంత అక్రమార్జనమూ లుగుతోందో కనిపెట్టడం నాలుగో తరగతి కుర్రాడికి కూడా బహు తేలిక. యీ తేలిక పని టి. టి. కె. వంటి మహామహులకూ "సోషలిష్టు

-చింది. అంతేకాదు దర్శకుడుగా కూడా దేవదాసువంటి మహత్తర చిత్రాన్ని అందించిన ఆ మహనీయుడికి యీ నాటికిగదా ఒక సుస్థిర స్థానాన్ని మన్ననమూ అందించింది ప్రభుత్వం! చాలా సంతోష వార్త. వస్తాను. తర్వాత కలుద్దాం కొంచెం పనుంది.'

'ఓ! వెళ్ళిరా. నువ్వెక్కడికి పోతావ్! నేనెక్కడికి పోతాను. మళ్ళీ కలుద్దాం.' *

ప్రభుత్వా'' నికి సాధ్యం కావడం లేదనే అనుకోవాలి కాబోలు మనం!

ఈ మధ్య అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులూ - కామరాజు పథకానికి కర్త అయిన శ్రీ కామరాజ నాడార్ పత్రికల్లో ఒక ప్రకటన విసిరారు. ప్రభుత్వం బ్లాక్ మార్కెటీర్ల మీదా - పన్నుల ఎగవేతదారుల మీదా తీవ్రమైన చర్యలు తీసుకోదల్చిందనీ - అందుకు ప్రజా సహకారం కూడా అత్యవసరమని ఆ ప్రకటన సారాంశం. అల్లాటి దుర్జనులను ప్రభుత్వ శాఖలకు పట్టి యిచ్చిన వారికీ పట్టుకుందుకు మార్గాలు చూపినవారికీ పట్టుబడిన ధనంలోంచి 10o/o ధనాన్ని బహుమానంగా ప్రభుత్వం యివ్వాలన్నారు ఆయన. ప్రభుత్వం అంత త్యాగం చెయ్యనక్కర్లేదు. ప్రజల కుతూహలాన్ని - ఆచర్యపట్ల వారి ఆమోదాన్ని శంకించ నక్కరలేదు నల్లడబ్బు సంపాదించే ప్రతి వ్యక్తి యొక్క ఆస్తిపాస్తుల్ని వాటి పుట్టుపూర్వోత్తరాల్నీ రచ్చకీడ్చి శోధించిన రోజున — ఆశక్తి - దృష్టి ప్రభుత్వానికున్న రోజున అందుకు ప్రత్యేకించి ప్రజా సహకారం అక్కర్లేదు. ఈ విధంగా ప్రభుత్వం బలహీనతను శ్రీకామరాజు మరుగ పర్చ నక్కర్లేదు. ఆడలేక మద్దెల వోటిదన్నట్లుగా వుంటుంది శ్రీకామరాజు సలహా ఆలోచిస్తే!

శ్రీ కామరాజు పథకం ఏ ప్రయోజనాల్ని ప్రత్యేకించి దేశానికి ఒనగూర్చలేకపోయినా - స్వప్రభావ్యతిరేకులైన కొందరు మంత్రుల్ని పదవుల్లోంచి సాగనంపడానికి పనికి వచ్చిందన్నది కొంత స్పష్టపడింది యిప్పటికీ. "సోషలిజం" వినాదంతోనూ తన "పథకం" తోనూ శ్రీ కామరాజు యింతవరకూ ప్రజలకు ఏమీ సాధించలేక పోయినా-కనీసం పన్నుల ఎగవేతదార్లను కూడా పట్టుకోలేక పోయినా మద్రాసులోని మధ్యతరగతి ప్రజల్నీ శ్రామికుల్నీ పీడించేందుకు బస్సు రేట్ల దగ్గర్నుంచీ హెచ్చించడం మాత్రం జరిగింది. అత్తమీదకోపం తీరనికోడలు కూతురి కాళ్లు కుంపట్లో పెట్టినట్టుగా వుంటున్నాయి ప్రభుత్వ చర్యలు.

కనుక చేతనై—ఏదైనా సాధించదల్చి - సాధించ గలిగినప్పుడే ప్రభుత్వాధ నేతలు గొంతులు విప్పడం-ప్రకటన లివ్వడం మంచిదిగాని తీరిగ్గా కూర్చుని 'పాన్ సుపారీ' కబుర్లు చెప్పడం ప్రజల దృష్టిలో అవహేళనలకు గురికావడం మాత్రమే అవుతుంది. దానివల్ల 'నల్లధనం' స్వాధీనంకాదు! పన్నుల ఎగవేత అరికట్టబడదు!

వింతలు విశేషాలు

తమిళ హీరోలమీద విపరీతమైన మోజుతో ఆ హీరోలు తెరమీద కనబడగానే థియేటర్లు దద్దరిల్లేలా హర్షధ్వానాలుచేసే తమిళ ప్రజలు 'కర్ణ' చిత్రంలో శ్రీ రామారావు కృష్ణుడుగా కనుపించగానే హర్షధ్వానాలు సలుపుతూ వాళ్ళ హీరోలను విస్మరించడం యిటీవలి ముఖ్య విశేషం. 'యీ పాత్రతో తెలుగు జాతికి తమిళంలో ప్రతిష్ట పెంచుతాను' అని లోగడ రామారావు చేసిన శపధాన్ని పరిపూర్తిగా నెరవేర్చుకుని తమిళ తెరమీద తెలుగు వారికి కొత్త చరిత్రను సృష్టించారు.

\+ + +

ఆంధ్ర ఫిలిం పరిశ్రమ ఆంధ్రలోనే వుండాలని ఉద్యమించిన శ్రీ నాగేశ్వరరావు చర్యలమీద మద్రాసు రంగంలో ప్రకాశిస్తున్న శ్రీ రామారావు ఘాటైన ప్రకటనలతో ముందుకు వురికేసరికి అటూ యిటూ కూడా సంచలనం ప్రారంభమైంది. మద్రాసు నిర్మాతలలోనూ కళాలోకంలోనూ హైదరాబాద్ ఉద్యమానికి ప్రతికక్షులెవరు? అన్న కోర్టు మార్షల్ దృక్పథం హైద్రాబాద్ వర్గంలో ప్రారంభమైంది. అనేకమంది నిర్మాతలు అటూయిటూ చెందిన కొంతమంది డిస్ట్రిబ్యూటర్ల కోర్టు మార్షల్‌కు గురిఅవుతుండగా షూటింగులూ షెడ్యూల్స్ గంగలో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా రామారావు నటిస్తున్న కొంతమంది నిర్మాతలకు ఆవైపునుంచి అనేక యిరకాటాలు తలెత్తినాయి.

× × ×

ఆంధ్రా ఫిలిమ్ జర్నలిష్ట్స్ అసోసియేషన్ యీ నెల 8 వ తేదీని ఉడ్‌లాండ్స్ హోటలులో సంగీత నాటక ఎకాడమీవారిచే 'భరత కళాప్రపూర్ణ' బిరుదందిన శ్రీ వేదాంతం రాఘవయ్య, నర్తనశాలతో అఖిలభారత ప్రభుత్వ బహుమానాన్నందిన నిర్మాతలు శ్రీధరరావు రాజ్యం, దాని దర్శకుడు శ్రీ కామేశ్వరరావుల గౌరవార్థం ఒక చక్కని విందు జరిపారు. ఇంగ్లీషు తెలుగు రంగాల పాత్రికేయులందరూ పాల్గొని అతిధుల్ని అభినందించారు. కాంగ్రెస్ యింటూరి విజేతల సమర్థతల్ని కొనియాడారు. కార్య

చిత్రసమీక్ష

చివరి ఘట్టాలు బాగున్న విక్రమ్‌వారి 'జక్కన్న'

కన్నడదేశ చారిత్ర్యక యితివృత్తంతో రంగులలో తెర కెక్కించబడిన 'అమరశిల్పి జక్కన్న' చిత్రం వుత్తరార్థంలో కొంత రక్తి కట్టింది. పూర్వార్థం బహు పేలవంగా వుంది.

మల్లన్నకు కొడుకు జక్కన్న. మహాశిల్పి. ఒక నాట్యసుందరిని ప్రేమిస్తాడు. ఆమె ప్రేమను పొందుతాడు. ఆమె తన తల్లిని - తనను వాంఛించిన రాజునూ కూడా కాదని జక్కన్నను పెళ్ళాడుతుంది. రాజుగారి కత్తు - కాటిల్యాలవల్ల దంపతులు విడిపోతారు. జక్కన్న భార్యను అనుమానించి ఒదిలేసి దేశాలమీదకు పోతాడు. ఆమె అప్పటికే గర్భవతి కాగా పల్లెవాళ్ళ పరిరక్షణలో కుమారుణ్ణి కంటుంది. అతని పేరు డంకన్న. అయినా వాళ్ళు ఆకుర్రవాణ్ణి తాతగార్కి అప్పజెబుతారు. డంకన్న కూడా శిల్పశాస్త్ర పారంగతుడౌతాడు. స్వామిరామానుజులవారి హితబోధవలన జక్కన్న విషాదాన్ని దిగమ్రింగి బేలూరు దేవాలయ నిర్మాణాన్ని

దర్శి గోశేటి వందన సమర్పణ చేశారు. మొత్తంమీద విందు ఘనంగా జరిగింది.

× × ×

నాగేశ్వరావు అనుంగు శిష్యురాలు కృష్ణకుమారి యింట్లో ఏప్రిల్ 1 వ తేదీని హైద్రాబాద్ వర్గానికి చెందిన కొంతమంది ముఖ్యులకూ - కొందరుడిస్ట్రిబ్యూటరు మహాశయులకూ ఒకవిందు జరిగిన సందర్భంగా "మద్రాసు ఫీల్డ్‌లో నాగేశ్వరావు ఉద్యమానికి ఎవరెవరు వ్యతిరేకులు - వారిపై యేయే విధమైన చర్యలు తీసుకోవాలి?" అన్న విషయం చర్చనీయాంశమైనదనీ అందులో కృష్ణకుమారి కొంతమంది లిష్టును వెల్లడించి-తద్వారా తన "వ్యతి రేకుల్ని" కూడా సాధించ ప్రయత్నించిదనీ - ఆవిందులో పాల్గొన్న ఒక సన్నిహితుడి వ్యాఖ్య! ఇంతవరకూ పరిశ్రమ తన "తెలివి తేటల్ని" గ్రహించ లేక పోయినట్లుగానే యికముందు కూడా అనుగ్రహించమని ఆమె సకుటుంబ సహితంగా దైవ పూజలు సాగిస్తోందనీ-స్లేట్‌లో వేయబడిన కాళీ విగ్రహాలను కూడా మాతృదేవతతో సహావచ్చి ఆరాధిస్తోందనీ పత్రికలవారి వార్తలు. ❊

ప్రారంభిస్తాడు. ఆసమయంలోనే తన భార్యను తాను వృథాగా అనుమానించానని తెలుసుకుని పశ్చాత్తాప పడతాడు. ఆమె చనిపోయిందని వింటాడు. తన భార్య (మంజరి) పూహా పథంలో ఇన్‌స్పిరేషన్ కావడంవల్ల జక్కన్న బేలూరు ఆలయాన్ని మహత్తర కళాసృష్టిలో ముంచెత్తుతూ వుంటాడు. భార్య (మంజరి) భర్త ఎగుట పడకుండా - అతని కర్తవ్య నిష్ఠను కాపాడుతూ - మరుగున వుండి ఉపచర్యలు చేస్తూవుంటుంది. తండ్రిని వెతకడానికి డంకన్న బయలుదేరి బేలూరు వస్తాడు. తండ్రిని చూస్తాడు. ప్రశ్నిస్తాడు. కాని గుర్తుపట్టలేడు. మహాసుందరంగా తయారైన దేవాలయానికి ప్రారంభోత్సవం జరుగుతున్న తరుణంలో ఢంకన్న వచ్చి దేవతావిగ్రహంలో గర్భదోషముందనీ - ఆవిధంగానే ప్రతిష్ఠించేస్తే సామ్రాజ్యమే నాశనమై పోతుందనీ హెచ్చరిస్తాడు. తండ్రీ కొడుకులమధ్య వాగ్వాదాలూ శపథాలూ రేగుతాయి. ఢంకన్న ప్రాణాన్ని పణమొడ్డి దేవతావిగ్రహం బొడ్డును ఛేదిస్తాడు, అందులో గుల్ల బద్దలై - ఒక కప్ప బయటపడుతుంది. చేసిన శపథం కారణంగా ఓడిపోయిన జక్కన్న చేతిని నరుక్కుంటాడు. ఒంటిచేతితోనే మరో విగ్రహాన్ని నిర్మిస్తాడు. తండ్రీ - కొడుకూ - భార్యా ఒకర్ని ఒకరు తెలుసుకుని కౌగలించుకోవడంతో కథ సుఖాంతం అవుతుంది.

బేలూరు దేవాలయం యిప్పటికీ దక్షిణాదిలో ఒక మహత్తర శిల్పకళాలయంగా - ఆలయంగా కొలుస్తున్నారు ప్రజలు. జక్కనాచార్య పేరు ఆ ఆలయ నిర్మాణకర్తగా సువిదితం. ఢంకన్న పగుల గొట్టిన విగ్రహం యిప్పటికీ కప్పచెన్నకి రాయి పేరుతో అక్కడ వుంది ఈ మహోజ్వల చారిత్ర్యక యితి వృత్తాన్ని తెరకెక్కించడానికి ఉద్యమించి రూపమిచ్చిన బి. ఎస్. రంగా నిజంగా ధన్యుడు. శ్రీ రంగా ఆరితేరిన ఛాయాగ్రాహకుడు. కాని దర్శకత్వ బాధ్యతను మరెవరైనా సర్వ సమర్థుడైన యోగ్యునికి అప్పజెప్పి వుంటే చిత్రం యింతకు పదింతలు రాణించేది. తయారైన చిత్రంలో వుండవలసిన ఘట్టాలేవో లేనట్లుగానూ - అనవసరమైన చెత్త ఘట్టాలెక్కువ వున్నట్టుగానూ తోచి బాధ కలుగుతుంది ప్రేక్షకులకు. కాగా నిర్మాతగా దర్శకుడుగా శ్రీ రంగా యీ మహత్తర యితి వృత్తాన్ని తెరకెక్కించడంలో తనకు తెలివి కలిగినంత వరకూ పాడుచేసి ఆలిండియా స్వర్ణపతకాన్ని కోల్పోయి ప్రాంతీయ యోగ్యతాపత్రాన్ని మాత్రమే సాధించుకున్నాడనక తప్పదు. ఈ సంవత్సరపు దౌర్భాగ్యమేమో గాని బి. యన్. రెడ్డిగార్కి పూజాఫలం కథ, శ్రీ రంగాకు జక్కన్న కథ

యీయేటి 'చెత్త'లో మరొకటి కలవారి కోడలు

'తండ్రులు కొడుకులు' తర్వాత శ్రీ హేమాంబరధర రావు దర్శకత్వంలో తయారైన రఘురామ్ ఫిలిమ్స్ వారి యీ రెండవ చిత్రం కూడా ఏవిధంగానూ రాణించ లేదు. సాంకేతికంగానూ దర్శకత్వంలోనూ శ్రీ హేమాంబరధర రావు యిందులో పూర్వంకంటె కొంత ఉపజ్ఞనూ అనుభవాన్నీ చూపించగలిగాడు తప్పితే కథా కథనంలో ఏవిధమైన టెంపోనూ చూపలేకపోయారు.

ఒక అమ్మాయీ అబ్బాయీ ప్రేమించుకోవడమూ, ఆ అమ్మాయి రైలుప్రమాదంలో చచ్చిపోయిందని విని చచ్చిపోయిందో లేదో ప్రత్యక్షంగా తెలుసుకోకుండానే ఆ అబ్బాయి తల్లిమాట విని మరో అమ్మాయిని పెళ్ళిచేసుకోవడమూ, తర్వాత చచ్చిపోయిందనుకున్న అమ్మాయి తిరిగి రావడమూ, యీ యిద్దరిమధ్యా ఏదో వుందని భార్య అనుమానించడమూ, పరిణామంగా భార్య మరణించడమూ, వెంటనే ప్రేయసీప్రియులిద్దరూ కారెక్కి హేపీ డ్యూయట్ పాడుకుంటూ పోవడమూ యీ చిత్రంలోని ప్రధాన యితివృత్తం!!!

బుర్రా - సెంటిమెంటూగల ప్రేక్షకులకు యీ కథ అర్థం పర్థంలేని కుద తప్పుడు కథ అనిపించడంలోనూ ఏవగించుకోవడంలోనూ తప్పు లేదు. అది చచ్చిందనుకుని దీన్ని పెళ్ళాడి - యిది చావగానే దానితోపోయే యే హీరోనూ ఏ కథనూ ప్రేక్షకులు సహించరు. అందుకు 'కలవారి కోడలే' నిదర్శనం.

ఇలాంటి బాధాకరమైన కథలుగల చిత్రాలలో ఎన్. టి. రామారావు ఒక్కడే కాదుగదా పదిమంది రామారావులు నటించినా ప్రయోజనం వుండదు. నిర్మాత సమర్థత గాని దర్శకుని సమర్థతగాని పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టుగా తొలి చిత్రంలోనే గుబాళిస్తాయి. అలాంటి సమర్థతలు కనుపించని అనేక సంస్థలు తీసే అనేక చిత్రాలలో నటించడానికి ఒప్పుకుని (కేవలం డబ్బుకోసమేగా) రామారావు తననుతను తగ్గించుకోవడమేగాక తన అభిమానుల్ని కూడా బాధపెట్టడం ఎప్పటికి తగ్గించుకుంటారో తెలియదుగాని 'కలవారికోడలు' ఏవిధంగానూ బాగుండలేదని చెప్పకతప్పదు. శ్రీ రామారావు పురాణ చిత్రాల్లో ఘనుడని చెబుతూనే 'ఆయన సాంఘికాలలో రాణించడు - అందుకు నాగేశ్వరరావే సమర్థుడు' అనే పక్షపాతాల్ని ప్రకటిస్తున్న సాటి నటీనటులకు ఆయన యికముందైనా అట్టి అవకాశం యివ్వరాదనీ - కొన్ని సాంఘికాలలో ఆయన మహోన్నతంగా నటించి ఆ చిత్ర విజయాలకు తోడ్పడినట్టుగానే భవిష్యత్తులో కూడా మెలగాలనీ ఆశిస్తారెవరైనా.

కథ అలా వుండడాన్నిబట్టి రామారావులాగే కృష్ణకుమారికూడా 'కలవారి కోడలు'లో ఏమీ చేయలేకపోయింది. చేయలేకపోగా మహా నీరసంగా కనుపించింది. ఇటీవలి కొన్ని చిత్రాలలోలాగే యిందులో కూడా మరింత నీరసంగా వుంది. మద్రాసు చిత్రాల్లో ఆమె బాగుండాలంటే హైద్రాబాద్ బడలికను ఆమె కొనితెచ్చుకోరాదని నిరూపించిన మరోచిత్రమిది.

పద్మనాభం, చలం, గీతాంజలి కొత్త పంథాలో చూపిన హాశ్యం కొంత పసందుగా వుంది ※

దొరికాయి! శ్రీ బి. ఎన్. కు జక్కన్న కథ, రంగాకు పూజాఫలం కథ ఎందుకు దొరుకుతాయి ప్రజలు దురదృష్టవంతులైనప్పుడు!

జక్కన్నలో సంగీతం - రెండు మూడు పాటలూ బాగున్నాయి. కాని పిక్చరైజేషన్‌లో వాటిపస చావకలసినంతగానూ చచ్చింది. ఒకటి రెండు నాట్యాలూ బృందనాట్యాలూ బాగున్నాయి. కలర్ బాగుంది. సముద్రాల మాటలు ఒక సీనులో శాస్త్రోక్తంగానూ మరో సీనులో పామరంగానూ సాగాయి. రక్తిగాలేవు. నాగేశ్వరరావు ప్రారంభంనుంచీ నీరసంగా నటించి - ప్రేమ ఘట్టాలలో మరీ పేలవంగా నటించి - పోను పోను క్లైమాక్సు ఘట్టాలలో ఉత్తమోత్తమంగా రాణించాడు. అక్కడ కేరక్టరు ఆయనకు అంతగా తోడ్పడిందనక తప్పదు. మల్లన్నగా నాగయ్య, రామానుజులుగా ధూళిపాళ నటులుగా చిత్రంలో ఫస్టుమార్కులు సంపాదించుకున్నారు. జక్కన్నగా హరనాథ్ చక్కగా నటించాడు. భవిష్యత్తును నిరూపించుకున్నాడు. సరోజాదేవి తన విలువనూ గ్లామర్నూ నిలుపుకుంది. సూర్యకాంతం రేలంగి కూడా నటించారు. గిరిజ కొన్ని ఘట్టాలలో బాగా కనిపించింది. చక్కగా చేసింది. —

పేకేటికి మాతృ వియోగం

ప్రసిద్ధ హాశ్యనటుడు శ్రీ పేకేటి శివరాంకు గత ఉగాదినాడు మాతృవియోగం సంభవించింది. ఇదివరకు ఎవరితోనైనా ఛలోక్తిగా "తండ్రిలేనివాణ్ణి బాబూ" అనే శివరాంకు యిప్పుడు తల్లిగారు కూడా కరువవడం విచారకరం. మార్చి 25 న జరిగిన కర్మకాండకూ - సమారాధనకూ అనేకమంది హితైషులు వచ్చి పాల్గొని పేకేటిని ఓదార్చారు.

తెలుగు చిత్రసీమ

ముఖచిత్రం :
బి. ఎ. ఎస్. వారి
'మైరావణ' లో శారద.

విడుదలకానున్న విఠలాచార్య మరో వంద రోజుల చిత్రం

వాసంతిని కథానాయకిగా వేసి విఠలాచార్య నిర్మించిన "మరో 100 రోజుల చిత్రం" నవగ్రహ పూజా మహిమ ఏప్రిల్ నెలాఖరున విడుదలౌతోంది. నవగ్రహాల ప్రభావం మానవులమీద ఏ విధంగా ప్రసరిస్తూ వుంటుందో—మానవులకు వాటిని కాదనలేని శక్తి ఎలా లేదో చెప్పటమే యీ చిత్ర కథాకథనంలోని స్వారస్యం. రసం. మనోజ్ఞమైన హాస్యం ప్రధానంగా నవరసాలూ పోదగబడిన యీ చిత్రం విఠలాచార్య గత చిత్రాలకన్న మిన్నగా లాభాలను తేవడం - ప్రజామోదాన్ని పొందడం ఖాయమని అభిజ్ఞుల ప్రశంసలు. ఈయన నిర్మిస్తున్న మరో చిత్రం (అపూర్వ సహోదరులు) శ్రీ రామారావు కథానాయకుడుగా ప్రముఖ తారాగణంతో చకా చకా సాగుతూనే వుంది.

లాభదాయకమైన చిత్రం బంగారు తిమ్మరాజు

శ్రీ విఠలాచార్య బాణీలో - పంథాలో అనూరాధను నాయకిగా వేసి శ్రీ ఎస్. భావనారాయణ నిర్మించిన సాధారణ తారలచిత్రం బంగారు తిమ్మరాజు ఆ సంస్థకొక లక్షరూపాయల పైగా మిగల్చగల విధంగా నడుస్తోంది. ఆంధ్రాలో పలుకేంద్రాలలో 50 వ రోజు చేసుకోబోతోంది. అనేక ప్రముఖ తారాగణం నటించిన చిత్రాలు దెబ్బతింటున్న తరుణంలో విడుదలై విజయాన్ని సాధించిన యీ చిన్న తారల చిత్రం పరిశ్రమకు ఒక శుభ సూచన.

రెండున్నర మాసాలలో పూర్తయిన మైరావణ

ఈసారి జూనియర్స్‌తోనూ కొత్తవారితోనూ ముందుకు లంఘించి శ్రీ బి. ఎ. సుబ్బారావు మైరావణను రెండున్నర మాసాలలో పూర్తిచేశారు ఏప్రిల్ నెలాఖరున విడుదల. ప్రముఖ నటుడు రేలంగి హనుమంతుడుగానూ ధూళిపాళ మైరావణుడుగానూ కాంతారావు రామ - కృష్ణులుగానూ, శోభన్ బాబు లక్ష్మణుడుగానూ, కృష్ణకుమారి చంద్రసేనగానూ నటించారు. గిరిజ, శారద, అన్నపూర్ణ, వాణీ శ్రీ నిర్మలాదేవి లంక సత్యం, పేకేటి, బాలకృష్ణ జగ్గారావు వగైరా తక్కిన తారాగణం. రమణారెడ్డి అహిరావణుడుగా నటిస్తుండడం 'లేటెస్టు' విశేషం. కెమెరా దత్తు, సంగీతం రాజేశ్వర్రావు, కళ వాలి దర్శకులు శ్రీసుబ్బారావు. అసోసియేట్ శ్రీ టి. ఎస్. రామారావు,

యుద్ధఘట్టాలు తరువాయిగా పూర్తి అయిన బొబ్బిలి యుద్ధం

రిపబ్లిక్ వారి బొబ్బిలి యుద్ధఘట్టాలు మినహాగా పూర్తి అయింది. యుద్ధఘట్టాల్ని యింత వరకూ పూర్తి అయిన చిత్రంలాగే మంచిబలంగా తెరకెక్కించడానికి నిర్మాతా దర్శకుడూ - నటుడూ అయిన శ్రీ సీతారాం ప్రయత్నిస్తున్నారు. బొబ్బిలియుద్ధం అత్యంత ప్రాముఖ్యతగల ఆంధ్రదేశ చారిత్ర్యక గాథ కావడంవల్ల దాన్ని తగు జాగ్రత్తలతోనే వీలైనంత వరకూ తెరకెక్కించబడినట్లు తెలుస్తోంది. రంగారాయుడుగా శ్రీ రామారావు, పాపారాయుడుగా శ్రీ రంగారావు, మల్లమ్మగా భానుమతీ, వెంగళరాయుడుగా నిర్మాత సీతారామ్, అతని అరాంగిగా జమున, విజయరామరాజుగా రాజనాల, బుస్సీ హైదర్ జంగులుగా ముక్కామల, ఎమ్. ఆర్. రాధా చిత్రాన్ని కళామయం చేసినట్లు రష్ చూచిన వారి ప్రశంసలు.

ప్రారంభం కానున్న మరో ఆంధ్ర చారిత్ర్యక గాథ పల్నాటియుద్ధం.

ఆంధ్ర చారిత్ర్యక గాథలలో ప్రాముఖ్యతగల 'పల్నాటి యుద్ధా'న్ని కూడా తెరకెక్కించడానికి 'అనురాగం' నిర్మించిన అనురూపావారు ముందుకు దూకారు. బ్రహ్మనాయుడుగా శ్రీరామారావు, నాయకురాలు నాగమ్మగా శ్రీమతి భానుమతి బుక్ కాబడ్డారు. ప్రధాన పాత్ర బాలచంద్రుడుగా నటించే అదృష్టం ఎవరిదో యింకా తేలలేదు. అలాగే మాంచాల పాత్ర పోషణ కూడా నెరపగల దిట్టను కూడా యింకా బయల్పరచలేదు నిర్మాతలు. యీ చారిత్ర్యక గాథను తెరకెక్కించడంలో విమర్శకులు తమ సలహాలను యివ్వాలని కోరారు నిర్మాతలు, ఉత్తమ చిత్రాల దర్శకుడు శ్రీ రామినీడు. ఆయన ఉత్తమ స్థాయిలో యీ గాథను

తెరకెక్కించగలడు. అయితే యిలాటి కథలను తెరకెక్కించడంలో అనేక అవాంతరాలూ యిబ్బందులూ వచ్చి ఎక్కడికక్కడికి ఎలాగో ఎడ్జస్టు అయిపోవలసి పూర్తి చేయవలసి వస్తుంది. అలా కాకుండా అన్నీ ముందే ఆలోచించుకుని దిగి - పట్టుదలతో శ్రమపడగలుగుతే శ్రీ రామినీడు చరిత్రను చెడగొట్టకుండనే పూర్తి చేయగలడు చిత్రాన్ని. పోతే బాక్సాఫీస్ బ్రెయిన్ శ్రీ సదాశివబ్రహ్మంది. విమర్శకుల దృష్టి ఉత్తమ స్థాయిమీదే వుంటుంది గాని బాక్సాఫీస్ మీద వుండదు. కనుక యీ విషయాన్ని నిర్మాతలూ దర్శకుడే గ్రహించుకోవడం అవసరం. టి. హనుమంతరావు, డి. సూర్యనారాయణ, వై. లక్ష్మయ్య చౌదరి నిర్మాతలుగాగల యీ చిత్రానికి సి. నాగేశ్వరరావు ఛాయాగ్రాహకుడు.

ప్రత్యగాత్మ దర్శకత్వంలో సాగుతున్న ''ఛాయాచిత్ర'' చిత్రం

పి. ఎ. పి. వారి బాక్సాఫీస్ హిట్స్ దర్శకుడు ప్రత్యగాత్మ దర్శకత్వం వహిస్తున్న ఛాయా చిత్రవారి తొలి చిత్రం రామారావు జమున జగ్గయ్య వగైరా తారాగణంతో వాహినీలో చురుగ్గా సాగుతోంది. మార్చి 20 న జరిగిన ప్రారంభోత్సవానికి పరిశ్రమలోని చాలామంది నిర్మాతలూ దర్శకులూ పత్రికలవారూ వెళ్ళారు. ఇది సాంఘికం.

''మూగమనసుల తారాజువ్వ'' జమున పురోగమనం

''మూగమనసులు'' చిత్రంతోనూ - చక్కని మనః పరివర్తనతోనూ తారాజువ్వలా పైకెగసిన కుమారి జమున పరిశ్రమకు ఆనందదాయకంగా పురోగమిస్తోంది. మూగమనసుల్ని తమిళులు తమిళంలో తమిళనటులతో నిర్మిస్తున్నారు. అందులో జమున పాత్రకు జమునే ఎన్నుకోబడింది. శ్రీ వాణీ ఫిలిమ్సు బేనర్ మీద శ్రీ ఎస్. వి. రంగారావు నిర్మిస్తున్న ''నాదీ ఆడజన్మే'' లో సంచలనాన్ని సృష్టించగల ఒక పాత్రను నిర్వహిస్తోంది. ఆమె నటించిన రాముడు - భీముడు, బొబ్బిలియుద్ధం పూర్తికావచ్చాయి. పల్నాడులో మాంచాలగా ఆమెనే అనుకుంటున్నట్లు వార్తలు. ఇవిగాక చందమామా వారి ''దొరికితే దొంగలు'' ''ఛాయా చిత్ర'' వారి సాంఘికం వగైరాలలో పట్టుదలతో నటిస్తూ నిర్మాతల మెప్పునూ - ఆదరాభిమానాల్నీ పుంజుకుంటోంది.

ఆదుర్తి దర్శకత్వంలో పూర్తికావచ్చిన 'దాగుడు మూతలు'

శ్రీ ఆదుర్తి దర్శకత్వంలో శ్రీ డి. బి. నారాయణ నిర్మించిన సాంఘికం 'దాగుడు మూతలు' పూర్తికావచ్చింది. రామారావు సరోజాదేవి నాయక నాయకీమణులు. చిత్రం చాలా బాగా వచ్చిందనీ - నూరు రోజుల చిత్రం కావడం ఖాయమనీ ఆదుర్తి సుబ్బారావు! బాపుటా రెపరెపలను రెట్టిస్తుందనీ వినిపిస్తోంది.

డా॥ చక్రవర్తి - కథానాయకుని ఆగమనం తర్వాతనే!


డా॥ చక్రవర్తిని అన్నపూర్ణా వారు కథానాయకుడు అమెరికా నుంచి తిరిగి వచ్చే తరుణంలోనే విడుదల చేయనున్నారనీ యీలోగా కాదనీ తెలుస్తోంది. నాగేశ్వరరావుతో సావిత్రి, జానకి కృష్ణకుమారి (గెస్టు) జగ్గయ్య - గుమ్మడి, సూర్యకాంతం, పద్మనాభం జయంతి, గీతాంజలి నటించారు.

ఇద్దరు కొడుకులూ, ఆరుగురు కూతుళ్లూ 37 గురు మనుమలూ, 4 గురు మునిమనుమలూ!

తెలుగు టాకీకి దాదాపు సృష్టికర్తా, అనేక సంస్థల్ని - తారల్నీ ప్రోత్సహించి పైకితెచ్చిన మూలపురుషుడూ పూర్ణావ్యవస్థ అధినేతా అయిన శ్రీ జె. కె. మంగరాజు యిటీవల విశాఖపట్నంలో అనారోగ్యంతో అస్తమించారు. చనిపోయేనాటికి ఆయనకు యిద్దరు కుమారులు (కామరాజు - బ్రహ్మాజీ) ఆరుగురు కుమార్తెలూ వున్నారు. 37 గురు మనుమలూ 4 గురు మునిమనుమలూ వున్నారు. జీవితాన్ని సినిమారంగపు అభివృద్ధికి, కళల పోషణకూ, సాంఘికోద్యమాలకూ, సంస్కరణోత్సాహాలకూ అంకితం చేసిన యీమహనీయుని మరణవార్త సినిమా పరిశ్రమకు ఒక తీరని లోటు అనిపించక తప్పదు ఎవరికైనా.

పెళ్ళి సందడి ఆధారంగా హిందీలో ప్రమోదవారి ''జిద్ది''

''రిపబ్లిక్ ప్రొడక్షన్స్'' వారు నిర్మించిన పెళ్ళిసందడి ఆధారంగా హిందీలో ప్రమోదా ఫిలిమ్స్ వారు యీస్టమన్ కలర్ లో నిర్మించిన జిద్ది ప్రత్యేకాకర్షణ కలది. సంగీతం బర్మన్. ప్రమోద్ చక్రవర్తి దర్శకత్వం ప్రశంసనీయం... చూస్తున్నంతసేపూ విసుగు అనేమాట కలుగదు. పూర్తి ఎంటర్ టైన్ మెంటు చిత్రం. ఆశాపరేఖ్ ..



(ఎవర్నీ నొప్పించాలని కాదు - రంజనకూ సమాచారానికీ మాత్రమే — ఎడిటర్:)

కె. ఎస్. రావు - రాజోలు

ప్ర: "కోటి విద్యలూ కూటికొరకే" కదా? మరి వ్యభిచారం తప్పంటా రెందుకు? అని ఒక పాఠకుడు ఒక పత్రికలో కృష్ణకుమారిని ప్రశ్నించగా "మానవత్వం చెడకుండా యేవృత్తి చేసినా తప్పులేద"ని జవాబిచ్చింది. ఏమంటారు మీరు?

జ: కూటికోసం వృత్తి చేసేవాళ్ళ మీద నాకొక విధమైన సానుభూతివుంది. కాని కోటికోసం ఆ వృత్తి చేసే వాళ్ళంటేనే అసహ్యం. దాన్ని కూడా మానవత్వమనే అంటుందా ఆమె!!

ప్ర: మీరెంత విమర్శించినా జమున తారాపథంలో నిలద్రొక్కుకుంది. ఏమంటారు?

జ: సెభాష్! అదీమాట! మా విమర్శలు పతనాలకు కాక పురోగమనాలకు మార్గదర్శకాలని యిప్పటికైనా గ్రహించారు మీలాటి వారు!

ప్ర: "ఉపకారికి అపకారం" చేసేవాళ్ళను ఏమనాలి?

జ: ఏమీ అనక్కర్లేదు. పాప పరిహారార్థం వాళ్లే కనిపెంచిన దేవుడి కల్లా మొక్కుకుంటూవుంటారు! పాప భయాలు వాళ్ళని పిశాచాల్లా తరుముతూనే వుంటాయి.

ప్ర: జానక్కీ కృష్ణకుమారికి తేడా యేమిటి?

జ: జానకి "తెలివైనదాన్న"నుకునే వ్యాపారం తెలియని తెలివి తక్కువది. కృష్ణకుమారి సాధకురాలు. ఆమె సహజ స్వభావాన్ని మరుగు పరచుకోగల చక్కని అమాయకమైన ముఖమిచ్చాడు దేవుడు!

జాయ్ ముఖర్జీ, సజ్మ, మెహమూద్, శుభాఖోటే ప్రశంశనీయంగా నటించారు. ప్రతి ఒక్కరు తప్పకుండా చూసి ఆనందించవలసిన చిత్రం..." అని విజయవాడ నుంచి శ్రీనూరెడ్డి వెంకటేశ్వర్రావూ, మరికొందరు పాఠకులూ తెలియజేస్తున్నారు. పెళ్లి సందడి కథను రిపబ్లిక్ వారు హిందీలో ఎవరికీ హక్కులు అమ్మిన జాడ లేదు. గాన సదరు నిర్మాతలు యీ విషయాన్ని పరిశీలించుకోగలరు. *

ఐ. హరనాథ్ - ధవళేశ్వరం

ప్ర: కలవారి కోడలులో 20 మైళ్ల దూరంలో చనిపోయిన ప్రియురాల్ని చూడాలని కూడా భావించక రామారావు యింటికిపోయి వేరే పెళ్ళికి ఒప్పుకుంటాడు! చోద్యంగా లేదూ ఆ ప్రేమ?

జ: బహుశా ఆమె హైద్రాబాదుకు సమీపంలో చనిపోయి వుంటుంది! అటువంటప్పుడు రామారావు వెళ్ళక పోవడం సహజం!

జి. నారాయణ - విజయనగరం

ప్ర: ఏమండోయ్! నాగేశ్వర్రావు వ్యక్తిత్వంమీద రామారావు విరుచుకు పడ్డారు. చూశారా?

జ: నాకేం వింతగా లేదు. కాగడా రాసే సత్యాల్ని యీనాడు కాకపోతే రేపైనా ఒప్పుకుంటూనే వుంది లోకం! సంవత్సరాలుగా కాగడా ఎంతటి నిశిత సత్యాల్ని వెల్లడిస్తోందో యిప్పటికైనా గ్రహించనారంభించింది పరిశ్రమ!

యం. రామచంద్ర అప్పారావు - మద్రాసు

ప్ర: మీ చురుకైన జవాబులకు బహుమతిగా 116 రూ. లు పంపిస్తున్నాను. దాన్ని మీరు ఏం చేస్తారు?

జ: మీ బహుమతి అందింది. యీ జవాబు యిచ్చేలోగానే ఖర్చు పెట్టేశాను సినిమాలకీ - సిగరెట్లకీ - టాక్సీలకీ! థ్యాంక్స్!

మద్దిల సత్యనారాయణ - కాకినాడ

ప్ర: పద్మిని లలిత భర్తలకు డైవర్సు యిచ్చేసి మద్రాసుకు వచ్చేసి మళ్ళా సినిమాల్లో నటిస్తున్నారట! మరి పెళ్ళిళ్ళెందుకు?

జ: పిల్లల కోసం. మొగుడనేవాడు లేకుండా పిల్లల్ని కంటే మీరేగా తిట్టేది మళ్ళా!

ప్ర: కమ్యూనిష్టు దేశాలకూ స్వతంత్ర దేశాలకూ తేడా!

జ: మొదటి క్లైమాక్స్ చోటకేపిట లిజం, రెండో చోట దరిద్రం పెంపొందుతాయి.

కె. రవీంద్ర - కాకినాడ

ప్ర: జానకి సమర్థతగల నటి గదా? మరి పైకి రాకపోవడానికి కారణం? ఆమె అల్పత్వమా? ప్రజల అల్పత్వమా?

జ: ప్రజల్ని అల్పులనగలిగేంత డబ్బు లేని వాళ్ళం మనం! అందు చేత ఆ హక్కు లేదు మనకు!

యలమంచిలి రాఘవేంద్రరావు - విజయవాడ

ప్ర: స్వంత డబ్బాకు నాగేశ్వరరావు పెట్టింది పేరు! ఏమంటారు?

జ: అది కొంత మెరుగే! మరొకళ్ళ డబ్బా వాయించి బ్రతకడం కంటె ఎవరి డబ్బా వాళ్ళు వాయించుకోవడాన్నే నేను హర్షిస్తాను!

తాత విశ్వనాథశర్మ - విశాఖ

ప్ర: నటీ నటుల్లో మీరంటే సింహస్వప్న మెవరికి?

జ: అసలు కొందరికి నిద్రపడితే కదా స్వప్నాలూ సింహ స్వప్నాలూ!

ప్ర: కాగడాలో వార్తలు అట్టే వుండవు, కారణం?

జ: కనీ వినీ ఎరుగని అడ్డమైన కంపెనీల వాళ్ళూ తీసీ తియ్యని ఎప్పటికీ రాని చిత్రాల వార్తలూ ప్రారంభోత్సవాల ఫొటోలూ ప్రచురించడానికి దిన - వార పత్రికలున్నాయి గనుక!

జి. వి. రమణమూర్తి - పార్వతీపురం

ప్ర: మీ జవాబులు చూస్తుంటే మీ మీద అభిమానం మిక్కుటమై పోతోంది. కారణం?

జ: ఉన్నదున్నట్టు చెప్పడంలో నాకున్న చేవ! నే చెప్పింది కాదనలేని మీ కల్చరు!

ప్ర: మీకు ముఖ్య మంత్రి పదవి లభిస్తే ఏం చేస్తారు?

జ: నాగేశ్వరరావు పంచ సూత్ర ప్రణాళికలో కోరినట్టుగా ఆయనకూ ఆయన అనుచర సినిమా వర్గానికీ సిటీ బయట దూరంగా ఒక కాలనీ కట్టించి యిచ్చేస్తాను వెంటనే! వారు మళ్ళా కోరకుండానే వేరే దార్లూ-రోడ్లూ కూడా వేయించి యిచ్చేస్తాను!

జి. కె. ఎం. - పార్వతీపురం

ప్ర: అందాన్ని అనుభవించడం - ఆరాధించడం ఏది మంచిది?

జ: ఓపిక లేకపోతే ఆరాధించక మరేం చేస్తారు పాపం! కానివ్వండి!

పి. గణపతి - కడప

ప్ర: మీ పేరు వింటేనే నాకు అక్కినేని జ్ఞాపకం వస్తాడు. ఎందుకో?

జ: సంవత్సరాలుగా నేను వ్రాస్తున్న 'కథానాయకుని కథ' లో వున్న సత్యాలు అటువంటివి గనుక!

ప్ర: జి. వి. జి. చిత్రాల్లో నటిస్తున్నాడు. మరి మీరు కూడా?

జ: నేను జి. వి. జి. లా నటించలేను! నాగేశ్వరావా - ఎన్ని చిత్రాలు దెబ్బతిన్నా మరో అయిదారేళ్ళపాటు వుండదల్చుకున్నాడు ఫీల్డులో, ఆయనకిప్పట్లో పోటీ వెళ్ళి కృష్ణకుమారి ఆగ్రహానికి మరింత గురికాదల్చుకో లేదు!

ప్ర: డైలాగ్ డెలివరీలో వాసంతికి గాంభీర్యం లేదు. మీ వ్యాఖ్య?

ప్ర: మొన్నటి దాకా కృష్ణకుమారికి 'అది' లేదనీ 'యిది' లేదనీ అన్న వాళ్ళంతా యిప్పుడన్నీ సవ్యంగానే వున్నాయంటున్నారు! కాలం గడిచిన కొద్దీ అన్నీ అవే వస్తాయి తాలకు! ఇప్పుడు గాభరా పడడం అనవసరం!

ఆర్. వి. సాంబశివరావు - గుంటూరు.

ప్ర: సినీమాల్లో చేరాలంటే ఆడవాళ్ళకి అందం ముఖ్యం, మగవాళ్ళకి మనీ ముఖ్యం అంటాడు నా స్నేహితుడు, నిజమేనా?

జ: కాదు - ఆడదానికి హంగైన ఒళ్ళూ - మగవాడికి హంగైన ఆడదీ ముఖ్యం!

ప్ర: కథానాయకుని కథ ముళ్ళపూడి కంటె మీరు రాస్తే యింకా పసందుగా వుండేది. ఏమంటారు?

జ: నేను రాయను సరికదా అట్ట పేపరు సలామ్ స్టోర్సులో చిత్తుకాగితం కింద అమ్మేసి బటాణీలు కొనుక్కు తినేసేవాణ్ణి!

మైనేని పున్నారావు - బందరు

ప్ర: "అందని పళ్ళు పుల్లన" ఏమంటారు?

జ: నేను అందని పళ్ళను కూడా గౌరవిస్తాను. కాని కట్టుడు పళ్ళంటేనే - అసహ్యం వేసింది!

ప్ర: జానకి వచ్చే జన్మకయినా పారిస్‌లో పుట్టాలని నా కోరిక!

జ: వచ్చే జన్మకి పారిస్సే జానక్కి పుట్టవచ్చు! ఎవరు చెప్పగలరు!

ప్ర: మావూరిలో ఒక అమ్మాయి మీలాంటి రసికుని వివాహం చేసుకోవాలనుకుంటోంది. ఆమె కోరిక తీరుస్తారా?

జ: వివాహం తప్ప మరేదైనా అయితే తీర్చగలను. చెప్పండి!

యం. కె. మూర్తి రాజమండ్రి

ప్ర: మూగమనసుల్లో సావిత్రి నాగేశ్వరరావు ఒకరిపై ఒకరు పడి దొర్లిన ప్రణయ ఘట్టాలపై మీ వ్యాఖ్య?

జ: ఒకరిపై ఒకరు పడి దొర్లితే సహజంగానే వుండేది! వున్న అసహజమల్లా ఒకరి వెనుక ఒకరు పడి దొర్లడమే!

ప్ర: ఆత్మబలంలోని ప్రేమ ఘట్టాలలో నాగేశ్వరరావు సరోజాదేవి పెదవుల్ని నలుపుతూ వుంటాడు! ఇది ఓవర్ కాదూ?

జ: కాదు. ఇన్‌స్పిరేషన్ వచ్చేవరకూ కొంతమంది మగవాళ్లకు అలాటి పద్ధతులు అలవాటే!

కె. ఎన్. అవధాని - రాజమండ్రి

ప్ర: "ఆంధ్ర మంత్రివర్గ సభ్యులు కొందరు సినిమా ఎక్‌స్ట్రాల వెనుకపడుతున్నట్లు సినిమా పత్రిక వ్రాసింది! నిజమేనా?

జ: అబద్ధం అని నేనెలా చెప్పగలను! కాని ఒక్కటి మాత్రం నిజం. "ఆడదాని ఆసరా లేనిదే ఎక్కడా ఏపనీ జరుగ" దన్నారు పెద్దలు. ఇంతకీ ఎక్‌స్ట్రాల వెనుక పడవలసిన దుర్గతి వారికేమిటి?" మానవత్వం చెడకుండా కూ (కో) టి కోసం వ్యభిచరించినా తప్పులేద"ని చెప్పే తారలుండగా మనకి!

ప్ర: అనుపమాలో జమున వైదొలగి కృష్ణకుమారి ప్రవేశించిందండోయ్ !?

జ: అనుపమాలో జమున వుండబోదని 4 నెలల క్రిందటే కాగడా వ్రాసింది. ఆ వేషం నీకు తప్పదని ముఖ్యంగా ఆనాడే కృష్ణకుమారికి చెప్పాను! వింతేముంది యిందులో !

జి. వి. రావు-భీమవరం

ప్ర: నా అందాల అభిమాన తార దేవిక యిక తెలుగు సినిమాల్లో కనుపించదా?

జ: అదేంమాట! తమిళంలో గిరాకీ పడిపోక పోయినా ఆమెకు ఆంధ్రాభిమానం మిక్కుటంగానే వుంది. జెమినీవారు తీస్తున్న తెలుగు చిత్రంలో రామారావుకు జంట. దేశద్రోహులొకటి వస్తోందిగా!

ప్ర: మీరు హనీమూన్‌కు వెడితే ఎక్కడకు వెడతారు?

జ: ఘుమ ఘుమలాడే గదిలోకి!

ప్ర: ఎప్పుడు, ఎవర్ని, ఏ లక్షణాలు చూసి పెళ్ళాడా అంటారు?

జ: అవన్నీ చెబితే పెళ్ళయాక కూడా నన్నే పిల్చేలా వున్నారు మీరు!

ప్ర: గౌరవ కుటుంబపు స్త్రీ సినిమాల్లో చేరితే శీలం నిలుస్తుందంటారా?

జ: చెక్కు చెదరదు. అరగింజంత తరగదు. పైనంత వరకూ పెరుగుతుంది!

సి. ధర్మారావు-పాలకొల్లు

ప్ర: కన్య, విడాకులిచ్చిన పడతి - యీ యిద్దరిలో ఎవర్ని వివాహమాడడం మంచిదంటారు?

FORM IV (Rule 8)

STATEMENT ABOUT OWNERSHIP OF 'KAGADA' (Telugu)

(As Prescribed in the Registration of Newspapers (Central) Rules, 1956

1.	Place of Publication	....	3, Sundaram Iyer Street, Madras—17.
2.	Periodicity of its Publication	...	Monthly
3.	Printer's Name	....	V. Kuppuswamy Chetty, Bharathmatha Press.
	Nationality	...	Indian
	Address	....	39. Anderson St. Madras-1
4.	Publisher's Name	....	K. K. Sarma
	Nationality	...	Indian
	Address	....	3, Sundaram Iyer Street, Madras-17
5.	Editor's Name	....	K. K. Sarma
	Nationality	....	Indian
	Address	....	3, Sundaram Iyer Steert, Madras-17
6.	Names & Addresses of Individusıe who own the Newspaper and partners or shareholders holding more than one per cent of the total capital.		K. K. Sarma (Sole Proprietor)

I, K. K: Sarma, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

K. **K. SARMA**
Signature of Publisher

Date 11—4—64.

జ: కొందటిదానితో మీరు శ్రమపడాలి. రెండోది మీకే నేర్పుతుంది. మీకేది సుఖమో మీరే ఆలోచించు కోవాలిగాని నేనెలా చెబుతాను!

ప్ర: పాంకాల సుందరి సూర్యకళ ఏమైనట్టు?

జ: బొంగరంలా సుఖంగా బండి సాగిస్తోంది!

ప్ర: మురళీ కృష్ణలో చక్కని స్త్రీత్వంతో అతి చక్కగా నటించింది శారద. ఆమెకు నా అభినందనలు, ఆమెకు వివాహమైనదా?

జ: అదా సంగతి! అయిందో లేదో ఆలోచించ వలసిన అవసరం నాకెప్పుడూ ఏర్పడలేదు. మీరే వ్రాసి తెలుసుకోండి!

కె. వి. రావు – మద్రాసు

ప్ర: సినిమా కంపెనీలకు వేషాల కోసం తిరిగే యువతులు నిగనిగలాడుతూ చాలా పొంకంగా బింకంగా పిటపిటలాడుతూ కనుపిస్తారు. తీరా నాలుగు వేషాలు వేసేసరికి జవజవలాడుతూ తోటకూర కాడల్లా అయిపోతారెందు చేత?

జ: నాలుగు వేషాలంటే మాటలు కాదు. నాలుగేళ్ళ శ్రమ. నవనాడులూ నీరసిల్లిన తర్వాతనే తారాత్వం సిద్ధిస్తుంది. ఆ స్థితి వచ్చాక జవజవలాడినా బాధలేదు. ధుమధుమలాడినా బాధలేదు!

ప్ర: సరోజాదేవికీ కృష్ణకుమారికీ తేడా ఏమిటి?

జ: పుచ్చుకునే డబ్బులో తప్ప కాల్లలో పెద్ద తేడా ఏదీ వుండదు!

కె. నరసింహం – విజయవాడ

ప్ర: ఎడిటర్ జీ! శృంగారాలు చిప్పిల్లే సంధ్య యే చిత్రాల్లో నటిస్తోందిప్పుడు?

జ: సంపాదన వుంది గనుక తింటూ భవిష్యత్తుకు కూతుర్ని తయారు చేస్తోంది!

ప్ర: జక్కన్నలో సరోజాదేవి సముద్రంలోపడి పోయినట్టు చూపించారు. అది కన్నడదేశ చారిత్రక యితివృత్తం అన్నారు కదా! అక్కడ సముద్రం ఎక్కడుంది?

జ: నిర్మాతా - దర్శకుడూ రంగా బుర్ర సహజంగా ఒక సముద్రం. ఆ సముద్రంలోఅన్నీ కొట్టుకు పోయాయి.

పి. వి. రావు – గుంటూరు

ప్ర సినీతార పెళ్ళిచేసుకొంటే తొలిరాత్రి సుఖాల్లో ఆమె ఫీలింగ్స్ ఎలా వుంటాయి?

జ: గతాన్ని గుర్తుకు తెస్తూవుంటాయి. ఆనాటికి ఒక కొత్తదనం కనిపిస్తుంది!

ప్ర: ఒకయువకుడు ఒక యువతిని తీరికూర్చుని తిట్టడంలోని భావమేమి?

జ: మరొక యువకుడిపై యీర్ష్య కావచ్చు!

ఆర్. వి. యస్. నారాయణ కాకినాడ

ప్ర: ఆకాశంలోని తారలు చీకట్లో వెలుగుతాయి. మరి సినీతారలు?

జ: ఏతారలైనా చీకట్లో వెలగవలసిందే! లైట్లు వెలిగించాక కనిపించేది తెల్లటి తెరే!

ప్ర: మగవాడికి కావలసింది అందమా చదువా?

జ: ఆడదానికి కావలసింది కేవలం బలము!

ఏజంట్లకు - పాఠకులకు

కాగడాను మాసపత్రికగా మార్చిన సందర్భంలో ఛీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటునుంచి డిక్లరేషనులో చేసుకోవలసిన మార్పు కార్యకలాపాలు కొంచెం ఆలస్యమైనందున ప్రకటించినరీతిగా గాక మే సంచికనుంచి మాసపత్రికగా విడుదల చేస్తున్నాము జూన్ సంచికను యించుమించు మే|20వ తేదీకే వెలువర్చాలన్న ధృడసంకల్పంతో వెంటనే పని ప్రారంభించాం. కొత్త చిత్రాలలోని కొత్త స్టిల్సూ, కొన్ని శీర్షికలూకూడా అనివార్యంగా యీ సంచికలో ప్రచురించలేకపోయినందుకు పాఠకులు క్షమించాలి. వచ్చే సంచికలో పరిపూర్ణంగా అన్ని విధాలా పాఠకులను మరింత మరింత మెప్పించగలము.

కనుక కాగడా యేజంట్లు ఎటువంటి ఆలస్యమూ చేయకుండా యీ సంచిక అందిన వెంటనే బాకీలతో కూడా పైకం పంపి సహకరించాలి. అలా వెంట వెంటనే సహకారమివ్వని యేజంట్లను మార్పుచేసి ఆయా ప్రాంతాలలో కొత్తవార్ని నియమించుకోవలసివుంటుంది. ఎట్టి పరిస్థితిలోనూ ఎవరికీ పైకం చేరకుండా కాపీలు పంపలేము. యీవిధంగావచ్చే ఉత్తరాలు గమనింపబడవు. కాగా మే నెల సంచికకు కావలసిన కాపీలకు బాకీలతో సహా వెంటనే ఏజంట్లు సహకరించాలి.

కాగడాచేరని ప్రాంతాలలో వెంటనే అక్కడి యితర యేజంట్లు అప్లై చేయవచ్చును. 25% కమీషను పోను కావలసిన కాపీలకు ముందుగా పైకం పంపడం తప్పితే అనవసర ఉత్తరప్రత్యుత్తరాలను పెంచవలదు. శాంపిల్ కాపీలు పంపలేము. సం॥ చందా రు 7-50 లు. అర్ధ సంవత్సరానికీ రు 4-00 లు. అంతకు తక్కువ కాలానికి చందా అంగీకరించలేము.

మేనేజింగ్ ఎడిటర్

కాగడా – మద్రాసు–17

Edited & Published by K.Kameswara Sarma at 3 Sundaram Iyer St. Madras 17 and
Pinted by Kuppuswamy Chetty at Bharatamata Press, Anderson St., Madras.1.